WWW.SAKSHYAM.COM

సత్యం, సమర్థత, విశ్వసనీయత

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
గురువారం, 05 జూన్ 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 157
పేజీలు: 08 | వెల: రూ.2:00



## టెట్ 2025 పరీక్షల షెడ్యూల్ విడుదల

**18 నుంచి 30 వరకు ఎగ్జామ్స్**

హైదరాబాద్,జూన్4(సాక్ష్యం): ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ 2025 పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. జూన్ 18 నుంచి 30 వరకు ఎగ్జామ్స్ జరగనున్నాయి. కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సిబిటీ)

మిగతా 2 లో..



## ఇంటర్ విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

**జూన్ రెండో వారానికి పంపిణీ పూర్తి ఇంటర్ బోర్డు ప్రకటన**

హైదరాబాద్,జూన్4(సాక్ష్యం): విద్యార్థులకు పుస్తకాల పంపిణీపై ఇంటర్ బోర్డు కీలక ప్రకటన చేసింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో చదువుతున్న విద్యార్థులకు 2025-26 విద్యా సంవత్సరానికి పాఠ్య పుస్తకాల ముద్రణ, పంపిణీ కార్యక్రమం ప్రారంభం అయిందని తెలిపింది. మొదటి సంవత్సర విద్యార్థులకు తెలుగు

మిగతా 2 లో..

# కాళేశ్వరం కమిషన్ కాదు..

## అది కాంగ్రెస్ కమిషన్, రాజకీయ కమిషన్ కాళేశ్వరం

**రాజకీయ దురుద్దేశంతో కేసీఆర్‌కు నోటీసులు**

**కేసీఆర్ ఏం తప్పు చేశారని నోటీసులు ఇచ్చారు**

**ఇందిరాపార్క్ వద్ద ధర్నాలో కవిత**



హైదరాబాద్,జూన్4(సాక్ష్యం): రాజకీయ దురుద్దేశంతో కేసీఆర్‌కు నోటీసులు జారీ చేశారని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. కేసీఆర్ ఏం తప్పు చేశారని నోటీసులు ఇచ్చారని ప్రశ్నించారు. కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారంటే.. మొత్తం తెలంగాణకు నోటీసులు ఇచ్చినట్లేనని..మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేతృత్వంలో తెలంగాణ జాగృతి హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నా నిర్వహించింది. ధర్నాలో కవిత పాల్గొని మాట్లాడారు. తెలంగాణ భూములకు నీళ్లు ఇవ్వడం కేసీఆర్ చేసిన తప్పా ? తెలంగాణను అభివృద్ధిలో నెంబర్ వన్‌గా నిలబెట్టడం తప్పా? అంటూ మండిపడ్డారు. కాళేశ్వరం కమిషన్ కాదు.. అది కాంగ్రెస్ కమిషన్, రాజకీయ కమిషన్ కాళేశ్వరం అంటూ విమర్శించారు. ప్రాజెక్టు అంటే కేవలం మూడు బ్యారేజీలే కాదని.. ఆ ప్రాజెక్టులో 21 పంప్ హౌస్‌లు, 15 రిజర్వాయర్లు, 200 కిలోమీటర్ల మేర టన్నెల్ ఉ ఒదన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టులో 1500 కిలోమీటర్ల మేర కాలువలు ఉన్నాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో ఎత్తిపోసిన మట్టితో దాదాపు 300 పిరమిడ్లు కట్టవచ్చునని.. కాళేశ్వరంలో వాడిన స్టీల్‌తో వంద ఈఫిల్ టవర్లు కట్టవచ్చన్నారు. కాళేశ్వరంలో పోసిన కాంక్రీట్‌తో 50 బూర్జు ఖలీఫాలు కట్టవచ్చునని తెలిపారు. అంత భారీ ప్రాజెక్టు కాళేశ్వరమని.. ప్రాజెక్టు పూర్తయితే 35 శాతం తెలంగాణ భూభాగానికి నీళ్లు అందిస్తుందన్నారు. 40 టీ-ఎంసీలతో హైదరాబాద్‌కు శాశ్వతంగా నీళ్లు ఇచ్చే ప్రాజెక్టు కాళేశ్వరమని.. మన పరిశ్రమలకు 16 టీ-ఎంసీల నీళ్లు అందించే ప్రాజెక్టు కాళేశ్వరమని.. 90 మీటర్ల

మిగతా 2 లో..



## ఇథనాల్ కంపెనీని వ్యతిరేకిస్తూ

# ఆందోళన

**కంపెనీ కార్లు, టెంట్లు దగ్ధం చేసిన రైతులు**

**గద్వాల జిల్లా ధన్వాడలో తీవ్ర ఉద్రిక్తత**


జోగులాంబ గద్వాల,జూన్4(సాక్ష్యం): ఇథనాల్ కంపెనీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ.. ప్రజలు ఆందోళనకు దిగడంతో గద్వాల జిల్లాలో ఉద్రిక్త పరిస్థితి నెలకొన్నది. రాజోలు మండలం పెద్ద ధన్వాడ గ్రామంలో ఇథనాల్ కంపెనీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ పెద్ద సంఖ్యలో రైతులు ఆందోళన చేపట్టారు. గుట్టుచప్పుడు కాకుండా పనులు ప్రారంభించేందుకు కంపెనీ ప్రయత్నించడంతో మళ్లీ రైతులు ఆందోళన బాటపట్టారు. ఈ క్రమంలో పలు గ్రామాలకు చెందిన రైతులు ఫ్యాక్టరీ వ్యతిరేక ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలోనే ఫ్యాక్టరీ పనులను అడ్డుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. గాయత్రి ఇథనాల్ కంపెనీకి చెందిన కార్లు, టెంట్లను రైతులు ధ్వంసం చేశారు. పరిశ్రమకు చెందిన -టె-ంట్లు-, కం-టైనర్ డబ్బాలకు రైతులు నిప్పు పెట్టారు.కంపెనీ నిర్మాణ పనులు చేయిస్తున్న కూలీలను రైతులు తరిమికొట్టారు. ఆందోళన చేస్తున్న రైతులను అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించారు. రైతులు ఆందోళన చేపట్టనున్నారన్న సమాచారం ముందస్తుగా

మిగతా 3 లో..

## విజయోత్సాహంలో

# ఘోర విషాదం

- **ఆర్‌సిబి విజయోత్సవ సభలో అపశృతి**
- **చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట**
- **ఘటనలో పదిమంది మృతి....50మందికి గాయాలు**
- **భారీగా తరలివచ్చిన అభిమానులతో స్టేడియం వద్ద తోపులాట**
- **కంట్రోల్ చేయలేక చేతులెత్తేసిన బెంగళూరు పోలీసులు**
- **బెంగుళూరు చేరుకున్న ఆర్‌సిబి జట్టుకు డిప్యూటి సిఎం స్వాగతం**



బెంగళూరు,జూన్4(సాక్ష్యం): బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం దగ్గర అపశ్రుతి చోటు చేసుకుంది. ఆర్‌సిబి విజయోత్సాహంలో విషాదం చోటుచేసుకుంది. క్రికెటర్ల విజయోత్సవాతన్ని కళ్లారాచూడాలని తరలివచ్చిన అభిమానుల తోపులాట తొక్కిసలాటకు దారితీసింది. ఈ క్రమంలో పదిమంది మృత్యువాతపడ్డారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 18 ఏళ్ల నిరీక్షణ తర్వాత కప్పు సాధించిన ఆనందంలో అభిమానులు భారీగా చిన్నస్వామి స్టేడియం వద్దకు చేరుకున్నారు. దీంతో అక్కడ భారీగా తొక్కిసలాట జరిగింది. చిన్నస్వామి స్టేడియం లోపలికి అభిమానులు తోసుకెళ్లేందుకు ప్రయత్నించారు. బారికేడ్లు దూకి స్టేడియంలోకి వెళ్లేందుకు అభిమానులు ప్రయత్నించారు. భారీ సంఖ్యలో వచ్చిన అభిమానులను పోలీసులు నియంత్రించలేకపోయారు. దీంతో అక్కడ తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో పది మంది మృతి చెందారు. మరో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉ న్నట్టు సమాచారం.

మిగతా 2 లో..

## ఆపరేషన్ సిందూర్ రాత్రి మెలకువతో ప్రధాని

**ప్రతి నిముషం దాడులపై ఆరా తీసారు**

**మీడియాకు వెల్లడించిన మంత్రి జితేంద్రసింగ్**

న్యూఢిల్లీ,జూన్4(సాక్ష్యం): పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సందర్భంలో ఆ రోజు రాత్రి ప్రధాని మోడీ నిముషనిముషానికి వివరాలు తెలుసుకుంటూ గడిపారని కేంద్రమంత్రి జితేంద్రసింగ్ వెల్లడించారు. అర్ధరాత్రి సమయంలో చేపట్టిన ఈ ఆపరేషన్‌ను ప్రధాని మోదీ ఎలా పర్యవేక్షించారనే విషయాన్ని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ తాజాగా వెల్లడించారు. ఇండియన్ ఆర్మీ మే 7వ తేదీ రాత్రి పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసి లష్కరే తోయిబా, జైషే మహమ్మద్ సంస్థలను

మిగతా 2 లో..

## నాలుగు సంవత్సరాల్లో 20లక్షల

# ఇందిరమ్మ ఇళ్లు

**మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇళ్ల నిర్మాణం**

**లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేసిన పొంగులేటి**



ఖమ్మం,జూన్4(సాక్ష్యం): ఇందిరమ్మ ఇళ్లలో అర్హులందరికీ న్యాయం చేస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లను మొదటి విడతలో భాగంగా అందజేస్తున్నామని ప్రకటించారు.

మిగతా 3 లో..

## భారత్‌కు అందని జి-7 సదస్సు ఆహ్వానం

**దౌత్యపరంగా ఇదో పెద్ద దెబ్బే అంటున్న కాంగ్రెస్**

న్యూఢిల్లీ,జూన్4 : అనూహ్యంగా జి-7 సదస్సుకు భారత్‌కు ఆహ్వానం అందలేదు. దీంతో ఈ దఫా ప్రధాని మోడీ సదస్సుకు హాజరు కావడం లేదు. కెనడాలోని పరిస్థితులే ఇ÷-దుకు కారణమన్న వాదనా ఉంది. కెనడాలోని అల్బెర్టాలో ఈ నెల 15 నుంచి 17 వరకు జరగనున్న జీ7 సదస్సుకు భారత్‌కు ఇంకా ఆహ్వానం అందలేదు. దీంతో ఆరేళ్లలో తొలిసారి ఈ సదస్సుకు ప్రధాని మోదీ దూరంగా ఉండనున్నట్లు

మిగతా 2 లో..

## ఎర్రగడ్డ ఆస్పత్రి ఘటనపై

# ప్రభుత్వం సీరియస్

**ఆస్పత్రి క్యాంటీన్ కాంట్రాక్టర్ తొలగింపు**

**ఎర్రగడ్డ ఆస్పత్రి ఘటనపై మంత్రి దామోదర ఆరా**

**ఫుడ్ పాయిజనింగ్‌పై విచారణకు ఆదేశం**



హైదరాబాద్,జూన్4(సాక్ష్యం): హైదరాబాద్ ఎర్రగడ్డలోని మానసిక ఆరోగ్య కేంద్రంలో కలుషితాహారం ఘటనను రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. కల్తీ ఆహార పదార్థాల సరఫరాకు కారణమైన ఆసుపత్రిలో ఆహార పదార్థాల సరఫరా కాంట్రాక్టర్ జైపాల్‌రెడ్డిని తొలగిస్తూ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆదేశాలు జారీ చేశారు. ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రభుత్వం ఆర్‌ఎంవో డాక్టర్ పద్మజను సస్పెండ్ చేసింది. కలుషిత ఆహారం ఘటనలో ఒక రోగి మృతి చెందగా, 92 మంది అస్వస్థతకు గురయ్యారు. వారిలో 18 మందిని మెరుగైన వైద్యం కోసం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. డిశ్చార్జి కమిటీ వార్డులో ఉంటున్న భూపాలపల్లికి చెందిన కరణ్ (30) అనే వ్యక్తి తీవ్ర అస్వస్థతతో మంగళవారం ఉదయం చనిపోవడంతో ఈ సంఘటన వెలుగులోకి వచ్చింది. ఉస్మానియా నుంచి ప్రత్యేక బృందాన్ని రప్పించి పర్యవేక్షిస్తున్నారు. మిగిలిన బాధితుల పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై వైద్యారోగ్య శాఖ మంత్రి స్పందించి ఆరా తీసారు. ఆస్పత్రిని సందర్శించారు. ఘటనపై విచారణకు ఆదేశించారు.

మిగతా 3 లో..

## 2027 మార్చి 1 నుంచి

# జనాభా లెక్కల సేకరణ

**అప్పుడే కులగణన కూడా జరిగే అవకాశం**

**కేంద్ర అధికార వర్గాల వెల్లడి**

న్యూఢిల్లీ,జూన్4(సాక్ష్యం): దేశవ్యాప్త జనగణన ఎప్పుడు నిర్వహిస్తారోనన్న ఎదురుచూపులకు తెరపడనుంది. జనగణనపై కేంద్రం స్పష్టత ఇచ్చింది. ఈ మేరకు కేంద్రం సన్నద్ధమవుతోంది. 2027 మార్చి 1 నుంచి జనాభా లెక్కింపు జరగనుందని కేంద్ర అధికార వర్గాలు వెల్లడించాయి.

మిగతా 2 లో..



# సంపాదకీయం

## మరోమారు కోరలు చాస్తోన్న కరోనా

ఐదేళ్ల క్రితం ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా వైరస్... మళ్లీ మెల్లగా విజృంభిస్తోంది. దేశవ్యాప్తంగా కరోనా కేసులు వెలుగు చూస్తున్నాయి. ఇప్పటికే దేశంలో నాలుగువేల కేసులు నమోదైనట్లు సమచారం. అలాగే మరణాలుకూడా నమోదవుతున్నాయి. ఇది అంత డేంజర్ కాదంటున్నా తీవ్రతను తక్కువ చేయడా నికి లేదు. అలాగే తెలుగు రాష్ట్రాల్లోనూ కరోనా కలకలం మొదలైంది. కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించిన వివరాల ప్రకారం.. దేశవ్యాప్తంగా యాక్టివ్ కేసుల సంఖ్య వెయ్యి దాటింది. ప్రస్తుతం నమోదవుతున్న కేసుల్లో అత్యధికంగా ఎన్‌బి.1.8.1, ఎల్ఎఫ్.7 వేరియంట్లు వున్నట్లు నిపుణులు గుర్తించారు. అయితే, గతంలో మాదిరిగా ఆక్సిజన్ లెవల్స్ పడిపోవడం, ఆయాసం, నీరసించిపోవడం వంటి లక్షణాలు ఇప్పుడు లేవు. ఈ వేరియంట్లు- అంత ప్రమాదకరమైనవి కావని, అయినప్పటికీ... అప్రమత్తంగా వుండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే, కొత్తగా వచ్చే ఈ కరోనా తీవ్రమైనదో, సాధారణమైనదో... ఇప్పుడే చెప్పలేము. ముమ్ముందు దీని తీవ్రత తెలియనుంది. పేదరికం, వాతావరణ కాలుష్యం వంటి అనేక రుగ్మతలు మానవాళిని చుట్టుముట్టి, ఊపిరి సలపనివ్వని విపత్కర పరిస్థితిలో 'మళ్లీ కరోనా' మహమ్మారి కోరలు చాస్తోంది. సాంకేతికంగా ఎంతో పురోగతి సాధించినా కరోనా మానవాళిని వణికించింది. ఇది మన సామాజిక, ఆర్థిక వ్యవస్థలను, వైద్య రంగాన్ని సవాల్ చేసిందంటే అతిశయోక్తి కాదు. కరోనా మళ్లీ వచ్చిందని ఆందోళన పడేకంటే, గత అనుభవాల నుంచి నేర్చుకున్న పాఠాలతో పాటు, అప్రమత్తత, జాగ్రత్త, పరిశుభ్రత అనే ఆయుధాలతో దీన్ని ఎదుర్కోవాలి. పరిశుభ్రత, పరిసరలాల శుభ్రత వంటివి ప్రధాన ఆయుధంగా గుర్తించాలి. గత కోవిడ్ సమయంలో వ్యాక్సిన్‌ల వల్ల సైడ్ ఎఫెక్ట్స్ వున్నాయని ఆస్ట్రాజెనెకాయే ఒప్పుకోవడంతో, కోవిషీల్డ్ వ్యాక్సిన్ వేయించుకున్న వారు కేసులు వేసిన సంగతి తెలిసిందే. ఫార్మా కంపెనీలు, ప్రభుత్వాలు కుమ్మక్కై ప్రజాధనం దోచేశారనే వార్తలూ వచ్చాయి. ఈ క్రమంలో మళ్లీ కరోనా విజృంభిస్తోందన్న వార్తలు ప్రజల్ని ఆందోళనకు గురిచేస్తున్నాయి. గత రెండు వేవ్‌లలో సాగిన మహోత్పాతం పీడకలగా వెంటాడు తున్న తరుణంలో... రోగ విస్తృతి, ప్రభావం, నివారణ వంటి విషయంలో ప్రభుత్వాలు ఎలాంటి దాపరికం లేకుండా ప్రజలకు భరోసా యివ్వాల్సి ఉంది. అలాగే ప్రజలను అప్రమత్తం చేయల్సిన అవసరం ఉంది. రెండు వేవ్‌ల నుంచి పొందిన గుణపాఠం.. ఒక అనుభవంగా తీసుకుని ప్రజలు మసులకుంటే మంచిది. మళ్లీ కరోనా వచ్చిందని భయపడేకంటే... అప్రమత్తంగా ఉండి ముందుకు సాగాలి. ఎందుకంటే వైరస్‌లు వస్తూ పోతుంటాయి. మనం జాగ్రత్తలు తీసుకుంటూ జీవత గమ్యాన్ని సాగించాల్సి ఉంది. ఒకానొక కాలంలో ప్రాణాంతకమైన వ్యాధిగా పరిగణింపబడి, ఎన్నో ప్రాణాలను బలితీసుకున్న కలరా నిర్మూలన జ్ఞాపకాలను తన మూలాల్లో నిలుపుకొని, సజీవ చిత్రంగా మన ముందు నిలిచిన చార్మినార్ లాగే, రెండు వేవ్‌లలోనూ ప్రాణాలను బలిగొన్న కరోనా జ్ఞాపకాలు ఇంకా మెదలుతూనే వున్నాయి. జీవితంలో ఎదురయ్యే ప్రతి విపత్తూ... మనం ఎలా స్పందించామనే దానిపైనే ఆధారపడి వుంటుంది. ప్రగతికి నూతన వారధి నిర్మిస్తూ, అన్ని రంగాల్లోనూ దూసుకుపోతున్న మనిషి... కరోనాకు చరమగీతం పాడటంలోనూ అప్రమత్తుడేనని నిరూపించాల్సిన సమయం ఇది. కరోనా ప్రభావం ఎంతకాలం ఉంటుందన్న దానికి సమాధానం లేకుండా పోయింది. ప్రపంచవ్యాప్తంగా వైరస్ వ్యాప్తి మళ్లీ పెరగడం ఆందోళన కలిగింస్తోంది. కొత్త వేరియంట్ విజృంభణతో మళ్లీ ఆంక్షల దిశగా పయనిస్తామా అన్న ఆందోళన కలుగుతోంది. కరోనా తీవ్ర రూపం దాల్చి, మరోమారు ప్రపంచం స్తంభిస్తే ఉత్పత్తి పడిపోవడం, వస్తు వినియోగం పెరిగే ప్రమాదం ఉంది. ముఖ్యంగా భారత్ లాంటి దేశాలు అతలా కుతలం అవుతాయ. ఇది కూడా మన ఆర్థిక వ్యవస్థకు భారంగానే చూడాలి. గత రెండు వేవ్‌లలో వ్యాపార, వాణిజ్యాలు మొత్తం దెబ్బతిన్నాయి. చిరు వ్యాపారులు ఆదాయం లేక చితికి పోయారు. ప్రజలు ఇళ్లకే పరిమితం కావడం ఇష్టం లేక ..గత్యంతరం లేక యధావిధిగా తమ జీవనాధారం కోసం పనుల్లో దిగక తప్పని పరిస్థితిని చూశాం. ఇప్పటికే నిత్యావసర సరుకుల ధరలు స్వారీ చేస్తున్నాయి. కరోనా ప్రభావం ఉపాధి, ఉద్యోగుల పనిగంటలు, వేతనాల కోతలకు దారితీయవచ్చని ఇప్పటికే అనుభవంలోకి వచ్చింది. కరోనా నేపథ్యంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మందగమనంలోకి ప్రవేశించిన సందర్భాన్ని చూశాం. సెకండ్ వేవ్ సృష్టించిన విపత్తును తలచుకుంటేనే జనం వణికి పోతున్నారు. ఆక్సిజన్ లేమి, వైద్య సదుపాయాల కొరత, అరకొర టీకాలు ప్రజల ప్రాణాలకు భద్రత లేకుండా చేశాయి. ప్రతిరోజూ లక్షల్లో పాజిటివ్ కేసులు, వేలల్లో మరణాలు జనాన్ని వణికించాయి. తాజా వేరియంట్ అంత ప్రమాదకారి కాదని ఒకవైపు..జాగ్రత్తగా ఉండాలని మరోవైపు వస్తున్న హెచ్చరికల మధ్య ప్రజల జీవితాలను భయాందోళనలోకి నెడుతోంది. కోవిడ్‌తో కుటుంబాలకు కుటుంబాలనే పోగొట్టుకున్న అభాగ్యులు ఎందరో ఉన్నారు. మూడవ ముప్పు పొంచి ఉందంటూ వెలువడుతున్న సంకేతాల నేపథ్యంలో తాజా కరోనా వ్యాప్తి ఆందోలన కలిగించేదే. పోషకాహారం విషయంలోనూ, ఆకలి సమస్యలోనూ మన దేశం ఎక్కడో అట్టడుగున ఉందని ప్రపంచ స్థాయి ర్యాంకింగ్ సంస్థలు కుండబద్దలు కొట్టాయి. కోట్లాది మంది ఆకలితో అలమటిస్తున్న వేళ వారిలో ఇమ్యూనిటీని ఆశించడం వంచనే అవుతుంది. వ్యాక్సిన్ రెండు డోసులూ తీసుకున్న వారిలో సైతం ఈ కొత్త రకం వైరస్‌ను నిరోధించే శక్తి ఎంత ఉంటుందనేది ప్రశ్నార్థకమని నిపుణులు అంటున్నారు. అయితే గతంలో తీసుకున్న ముందు జాగ్రత్తలే ఇప్పుడు కూడా తీసుకుంటే మంచిది. మాస్కులు ధరించడం, దూరం పాటించడం, పరిశుభ్రతకు పెద్దపీట వేయడం వంటివి ఎల్లవేళలలా అవసరమని గుర్తించాలి.

# కాళేశ్వరం కమిషన్ కాదు..

మొదటిపేజీ తరువాయి..

అడుగున ఉండే నీళ్లను 600 మీటర్లపైకి.. ఎత్తిపోసే ప్రాజెక్టు కేసీఆర్‌దేనన్నారు. గట్టి గుండె కాబట్టి అంత పెద్ద ప్రాజెక్టును నిర్మించారని.. కాంగ్రెస్ పార్టీ నాయకులకు కలలో కూడా అంతపెద్ద ప్రాజెక్టును కట్టాలన్న ఆలోచన రాదన్నారు. తెలంగాణ సస్యశ్యామలం కావాలని కట్టిన ప్రాజెక్టు కాళేశ్వరమని.. దాదాపు 40 లక్షల ఎకరాలకు నీళ్లు అందించే ప్రాజెక్టుపై కుట్ర చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. కేసీఆర్‌ని బద్నాం చేయడానికి మాత్రమే కాళేశ్వరం కమిషన్ వేసిందని విమర్శించారు. గతంలో కాంగ్రెస్ హయాంలో




జలయజ్ఞం పేరుతో ధనయజ్ఞం చేస్తూ 90 శాతం పనులను మెఘా కృష్ణారెడ్డి కంపెనీకి ఇచ్చారని.. మేడిగడ్డకు చిన్న చిన్న మరమ్మతులు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పొలాలను ఎండబెడుతోందని.. కాళేశ్వరం ప్రాజెక్టులో 15 పంప్ హౌస్ పనులు చేసిన మెఘా కృష్ణారెడ్డిని కమిషన్ ముందుకు పిలిచే ధైర్యం రేవంత్ రెడ్డికి లేకపోవడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్ల కోసం, కాంట్రాక్టర్ల కోసం మాత్రమే పనిచేస్తోందని మండిపడ్డారు. 90 శాతం పంప్‌హౌస్‌ల పనులు చేసిన కాంట్రాక్టర్‌ను ఎందుకు వదిలేశారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ పౌరుషాన్ని చూపించాల్సిన సమయం వచ్చిందని.. ఏపీ ప్రభుత్వం చేపడుతున్న బనకచర్ల ప్రాజెక్టును సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు వ్యతిరేకించడం లేదంటూ నిలదీశారు. తెలంగాణ నీళ్లను ఏపీకి తరలించుకుపోతుంటే రేవంత్ రెడ్డి ఎందుకు కేంద్రానికి ఫిర్యాదు చేయడం లేదని.. గోదావరి - పెన్నా అనుసంధానం పేరిట నీళ్ల తరలింపును తక్షణమే అడ్డుకోవాలన్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాయాలని డిమాండ్ చేస్తున్నానన్నారు. చంద్రబాబు ఎన్డీఏలో ఉన్నందున జల దోపిడి చేసినా రాష్ట్ర బీజేపీ నాయకులు ప్రశ్నించడం లేదన్నారు. ఎనిమిది ఎంపీలు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఉన్నా రాష్ట్రానికి కేంద్రం నుంచి ఏమీ తేవడం లేదన్నారు. బీజేపీలో ఉన్న ఒకే ఒక తెలంగాణ బిడ్డ ఈటల రాజేందర్ కూడా మాట్లడకపోవడం శోచనీయమన్నారు. బకనచర్ల ప్రాజెక్టును ఆపే ప్రయత్నం చేసే బాధ్యతను ఈటల రాజేందర్ తీసుకోవాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసుకొచ్చే బాధ్యతను కూడా ఈటల రాజేందర్ తీసుకోవాలన్నారు. గోదావరి నీటిలో వెయ్యి టీ-ఎంసీల హక్కును సాధించే వరకు తెలంగాణ జాగృతి పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. మంచిర్యాల, రామగుండం ప్రాంతంలో ధర్నాకు వస్తున్న జాగృతి కార్యకర్తలను అరెస్టు చేశారని మండిపడ్డారు. ప్రభుత్వం ఎందుకు ఇంత భయపడుతున్నది? ధర్నాను అడ్డుకునే ప్రయత్నం చేస్తే ఊరుకోబోమన్నారు. హైదరాబాద్‌లో ధర్నా చేయనివ్వకపోతే జిల్లాల్లో, గల్లీల్లో ధర్నా చేస్తామని హెచ్చరించారు. హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ప్రాంగణం మంగళవారం ఉదయం ఉద్రిక్త వాతావరణాన్ని చూసింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు జారీ చేసిన నోటీ-సులకు వ్యతిరేకంగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరిగిన ఈ ధర్నాకు భారీ సంఖ్యలో జాగృతి కార్యకర్తలు తరలివచ్చారు. కవిత తన వ్యాఖ్యలతో ఈ వ్యవహారాన్ని పూర్తిగా రాజకీయ కుట్రగా అభివర్ణించారు. కేసీఆర్ తన గట్టి గుండెతోనే కాళేశ్వరం లాంటి మహత్తర ప్రాజెక్టును నిర్మించారని చెప్పారు. 'ఈ ప్రాజెక్టు ద్వారా దాదాపు 40 లక్షల ఎకరాలకు నీళ్లు అందించబడ్డాయి. ఇలాంటి ప్రాజెక్టుపై ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తోంది. కాళేశ్వరం కమిషన్ కాదు, ఇది కాంగ్రెస్ కమిషన్. ప్రాజెక్టును బద్నాం చేయడమే వారికి గోల్,' అని విమర్శించారు. బీజేపీపై కూడా కవిత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'తెలంగాణ బీజేపీ నేతలు కేంద్రాన్ని ప్రశ్నించడం లేదు. ఎన్డీఏలో చంద్రబాబు ఉన్నాడన్న కారణంతో రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని పట్టించుకోవడం లేదు. ఒకే ఒక తెలంగాణ బిడ్డ ఈటల రాజేందర్ కూడా నోరు విపించకపోవడం శోచనీయం. ఆయన కనీసం బకనచర్ల ప్రాజెక్టు విషయాని-కై-నా స్పందించాలి. కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసుకురావాల్సిన బాధ్యతను కూడా ఈటల తీసుకోవాలి,' అన్నారు. ఈ ధర్నా సందర్భంగా పోలీసులు జాగృతి కార్యకర్తలను అరెస్ట్ చేసిన అంశాన్ని కూడా కవిత తీవ్రంగా ఖండించారు. 'మంచిర్యాల, రామగుండం ప్రాంతాల నుంచి ధర్నాకు వస్తున్న కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేయడం ఎంత దుర్మార్గం. ధర్నాను అడ్డుకునే ప్రయత్నం చేస్తే ఊరుకోబోము. హైదరాబాద్‌లో అవకాశం ఇవ్వకపోతే, జిల్లాల్లో, గల్లీల్లో ధర్నాలు చేస్తాం. ఇది ఉద్యమం,' అని స్పష్టం చేశారు. తుదిగా, గోదావరి నీటిపై తెలంగాణకు వున్న హక్కును సాధించే వరకు తమ పోరాటం ఆగదని, తెలంగాణ జాగృతి ఉద్యమం మరోసారి సజీవంగా మారిందని కవిత జోష్ చూపించారు. ఈ ధర్నా ద్వారా కవిత తిరిగి బలమైన రాజకీయ చైతన్యాన్ని ప్రదర్శించినట్టు- రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## ఇంటర్ విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

మొదటిపేజీ తరువాయి..

అకాడమీ ద్వారా పాఠ్య పుస్తకాల ముద్రణ పూర్తయిందని వెల్లడించింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు పుస్తకాల పంపిణీ ఇప్పటికే ప్రారంభం కాగా, జూన్ మొదటి వారంలో పంపిణీ పూర్తి అవుతుందని స్పష్టం చేసింది. ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పుస్తకాల ముద్రణ తుది దశలో ఉందని పేర్కొంది. జూన్ మొదటి వారంలోపుగా ముద్రణ పూర్తవుతుందని.. 2024-25 సంవత్సరానికి వినియోగించగా మిగిలిన పుస్తకాలను అవసరమైన చోట్ల పంపిణీ చేస్తున్నామని తెలిపింది. జూన్ మధ్య నాటికి 100 శాతం పుస్తకాల పంపిణీ పూర్తి చేస్తామని.. విద్యార్థులకు సకాలంలో పుస్తకాలు అందుబాటులోకి వస్తాయని స్పష్టం చేసింది. కాగా.. రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ కాలేజీలు సోమవారం తెరుచుకోనున్నాయి. ఈ ఏడాది నుంచి విద్యా సంవత్సరం సమయాల్లో ఇంటర్ బోర్డు మార్పులు తీసుకొచ్చింది. ప్రతి సంవత్సరం జూన్ 1 నుంచి విద్యా సంవత్సరం ప్రారంభమవుతుండగా ఈ ఏడాది ఏప్రిల్ 1నే ప్రారంభించారు. ఏప్రిల్ 1 నుంచి 23 వరకు తరగతులు నిర్వహించి, ఆపై వేసవి సెలవులు ఇచ్చారు. తిరిగి 2025-26 విద్యా సంవత్సరం పునఃప్రారంభం కానుంది. ఈ సంవత్సరం నుంచే కొత్తగా ఎంబైపీసీ చదివే అవకాశం విద్యార్థులకు కల్పించారు.

## టెట్ 2025 పరీక్షల షెడ్యూల్ విడుదల

మొదటిపేజీ తరువాయి..

పద్ధతిలో ఈ పరీక్షలను నిర్వహిస్తారు. రోజూ రెండు సెషన్లలో ఉ.9 గంటల నుంచి 11:30 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి 4:30 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు. జూన్ 9 నుంచి హాల్ టికెట్లు- డౌన్‌లోడ్ చేసుకోవచ్చని విద్యాశాఖ తెలిపింది. ఈసారి -టె-ట్‌కు 1,83,653 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. పూర్తి ఎగ్జామ్ షెడ్యూల్ కోసం టెట్ వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.

## భారత్‌కు అందని జి-7 సదస్సు ఆహ్వానం

మొదటిపేజీ తరువాయి..

తెలుస్తోంది. ఈ పరిణామంపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. భారత్-పాక్‌ల మధ్య మధ్యవర్తిత్వం చేయడానికి అమెరికాను అనుమతించిన తర్వాత ఇది మరో దౌత్యపరమైన భంగపాటేనని పేర్కొంది. కెనడాలో జరగనున్న జీ7 సదస్సులో పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులు, రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య దీర్ఘకాలంగా కొనసాగుతున్న యుద్ధంతో పాటు- ప్రపంచం ఎదుర్కొంటు-న్న సవాళ్లపైనా చర్చించే అవకాశం ఉంది. అయితే, ఈ సదస్సుకు ప్రధాని మోదీ హాజరయ్యే అవకాశం లేదని సన్నిహిత వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ శిఖరాగ్ర సమావేశానికి ప్రధాని మోదీకి ఇంకా ఆహ్వానం పంపలేదని తెలిసింది. ఒకవేళ ఆహ్వానం వచ్చినా.. ప్రస్తుతం ఇరుదేశాల మధ్య నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో ప్రధాని మోదీ అక్కడికి వెళ్లకపోవచ్చనే వాదన ఉంది. దీంతో జీ7లో ప్రధాని మోదీ పాల్గొనకపోవడం ఆరేళ్లలో తొలిసారి అవుతుంది. ఇదే అంశంపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్, జపాన్, ఇటలీ, కెనడాతోపాటు- జర్మనీ అధినేతలు జీ7 సదస్సులో పాల్గొననున్నారని, వీరితోపాటు- బ్రెజిల్, మెక్సికో, దక్షిణాఫ్రికా, ఉక్రెయిన్, ఆస్ట్రేలియా దేశాధినేతలకు ఆహ్వానం అందిందని కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జైరాం రమేశ్ వెల్లడించారు. 2014కు ముందుకు జీ8గా ఉండేదని, నాటి ప్రధాని మన్మోహన్‌కు అప్పట్లో ఆహ్వానం వచ్చేదన్నారు. 2014 తర్వాత ఈ సంప్రదాయం కొనసాగినప్పటికీ.. ఆరేళ్లలో తొలిసారి మన ప్రధానికి ఆహ్వానం అందలేదన్నారు. ఎలా చూసినా.. దౌత్యపరంగా ఇదో భంగపాటేనన్నారు. ఇదిలాఉంటే, జీ7 దేశాల్లో భారత్ లేకున్నప్పటికీ.. నిర్వహణ దేశాల ఆహ్వానం మేరకు మన ప్రధాని ఆ శిఖరాగ్ర సదస్సుల్లో పాల్గొంటు-న్నారు. గతేడాది ఇటలీ వేదికగా జరిగిన సదస్సుకు భారత్‌తోపాటు- ఆఫ్రికా, దక్షిణఅమెరికా, పలు అభివృద్ధి చెందుతున్న దేశాలు పాల్గొన్నాయి. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కూడా పాల్గొని తన గళాన్ని వినిపించారు.




# విజయోత్సాహంలో ఘోర విషాదం

మొదటిపేజీ తరువాయి..


దాదాపు 50 మంది గాయాలపాలయ్యారు. వారిని వివిధ అస్పత్రులకు తరలించారు. అభిమానులను నియంత్రించేందుకు చిన్నస్వామి స్టేడియం దగ్గర పోలీసులు లాఠీఛార్జ్ ప్రారంభించారు. స్టేడియం ఖాళీ చేయాలని అభిమానులకు పోలీసులు విజ్ఞప్తి చేశారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజయోత్సవ కార్యక్రమం సందర్భంగా పెను విషాదం చోటు చేసుకుంది. 18 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ ఆర్సీబీ.. ఐపీఎల్ లో తొలి టైటిల్ సాధించిన సంగతి తెలిసిందే.



ఈ నేపథ్యంలో బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీ జట్టుకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో స్టేడియం వద్దకు వేలాదిగా అభిమానులు తరలివచ్చారు. స్టేడియం గేట్లు, సమీపంలోని గోడలు, చెట్లు ఎక్కారు. గేట్-2 నుంచి స్టేడియంలోకి వెళ్లేందుకు ఒక్కసారిగా దూసుకెళ్లారు. అభిమానులను అదుపు చేసేందుకు పోలీసులు లాఠీఛార్జి చేయాల్సి వచ్చింది. దీంతో ఒక్కసారిగా తోపులాట జరిగింది. ఈ ఘటనలో 10 మంది మృతి చెందగా, 50 మందికి పైగా గాయపడ్డారు. క్షతగాత్రులను సమీపంలోని వివిధ ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతుల్లో ఆరుగురు పురుషులు, నలుగురు మహిళలు ఉన్నారు. ఎన్నో పరాభవాల తర్వాత ఆర్సీబీ కల నెరవెరడంతో దేశవ్యాప్తంగా బెంగళూరు టీమ్ అభిమానులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకుంటు-న్నారు. ఆర్సీబీ టీమ్ ట్రోఫీతో తొలిసారి బెంగళూరుకు రాగా.. ఫ్యాన్స్ ఘన స్వాగతం పలికారు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ విమానాశ్రయానికి వెళ్లి ఆర్సీబీ జట్టుకు స్వాగతం పలికారు. విరాట్ కోహ్లీ, కృనాల్ పాండ్య, టిమ్ డేవిడ్, దినేశ్ కార్తిక్‌లకు ఆయన పుష్పగుచ్ఛం అందించి స్వాగతం చెప్పారు. అనంతరం బెంగళూరు జట్టు ప్రత్యేక బస్సులో విధాన సౌధకు చేరుకుంది. ఈ క్రమంలో వేలాది అభిమానులు ఆర్సీబీ జెండాలు చేతబూని విధాన సౌధ వద్దకు చేరుకున్నారు. దీంతో ఆ ప్రాంతమంతా 'ఎర్రసముద్రాన్ని' తలపించింది. ఆర్సీబీ ఆటగాళ్లు బస్సులో వస్తున్న మార్గంలోనూ అభిమానులు సందడి చేశారు.

## ఆపరేషన్ సిందూర్ రాత్రి మెలకువతో ప్రధాని

మొదటిపేజీ తరువాయి..



ధ్వంసం చేసిందని తెలిపారు. ఆ సమయంలో ప్రధాని మోదీ ప్రతి నిమిషం.. ఎక్కడ ఏం జరిగింది. ఎలా జరిగిందనే విషయాలను పర్యవేక్షించారని చెప్పారు. ఈ ఆపరేషన్ సమయంలో ప్రధాని ఎటువంటి ఒత్తిడికి లోను కాలేదని మంత్రి స్పష్టం చేశారు. సాధారణంగానే ప్రధాని మోదీ.. ఎక్కువగా రాత్రి సమయాల్లోనే పని చేస్తుంటారని చెప్పుకొచ్చారు. అలాగే ఈ ఆపరేషన్ సిందూర్‌ను సైతం ఆయన రాత్రి సమయంలో పర్యవేక్షించారని తెలిపారు. బుధవారం న్యూఢిల్లీలో మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రధాన మంత్రి కార్యాలయం సహాయ మంత్రి జితేంద్ర సింగ్ మాట్లాడుతూ.. రక్షణ బలగాలకు ప్రధాని మోదీ పూర్తి స్వేచ్ఛను ఇచ్చారని గుర్తు చేశారు. దీంతో ఆయా బలగాలకు ఎలాంటి నిర్ణయం తీసుకోవాలనే దానిపై ఒక స్పష్టత ఏర్పడిందన్నారు. అయితే ఈ తరహా నిర్ణయం గతంలో ఎన్నడూ తీసుకోలేదని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ గుర్తు చేశారు. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాదులు, ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేయడంలో.. ప్రధాని మోదీ పక్కా స్పష్టతతో ఉన్నారన్నారు. అంతేకాకుండా.. ఈ దాడుల సమయంలో పౌరులకు ఎటు-వంటి హానీ జరగకూడదన్నది ఆయన ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఇక పాకిస్థాన్ అణుబాంబుల పేరుతో భయపెట్టే ప్రయత్నం చేసినా.. ప్రధాని భయపడలేదన్నారు మంత్రి జితేంద్ర సింగ్. ప్రధాని మోదీ వ్యక్తిగతంగా కానీ.. దేశ భద్రత పరంగా కానీ.. ఎలాంటి భయాందోళనకు గురికాలేదన్నారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ఖచ్చితమైన టార్గెట్‌తో.. సంయమనంతో చేసిందని స్పష్టం చేశారు. ఈ దాడులు కేవలం ఉగ్రవాద స్థావరాలు, వాటి మౌలిక సదుపాయాలే లక్ష్యంగా చేసుకుందే కానీ.. పౌరులు, ఆ దేశ సైనికులను టార్గెట్‌గా చేసుకోలేదని గుర్తు చేశారు. భారత దేశ పశ్చిమ సరిహద్దు ప్రాంతంలో పాకిస్థాన్ డ్రోనులు, క్షిపణులతో దాడి చేసి.. పౌరులతోపాటు- సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుందని వివరించారు. దీంతో భారత్ ప్రతీకార చర్యలకు దిగిందని.. పాకిస్థాన్‌లోని కీలకమైన సైనిక స్థావరాలపై దాడి చేసి ధ్వంసం చేసిందని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ చెప్పారు.

## 2027 మార్చి 1 నుంచి జనాభా లెక్కల సేకరణ

మొదటిపేజీ తరువాయి..

దీంతో పాటు కులగణన కూడా నిర్వహించనున్నట్లు తెలిపాయి. హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కశ్మీర్, ఉత్తరఖండ్, లద్దాఖ్‌లతో పాటు- కేంద్ర పాలిత ప్రాంతాల్లో మాత్రం 2026 అక్టోబర్ ప్రారంభంలోనే లెక్కింపు మొదలుపెట్టే అవకాశం ఉందని పేర్కొన్నాయి. ఈ జనాభా గణన రెండు దశల్లో నిర్వహించనున్నారు. మహిళలు, పురుషుల లెక్కింపుతో పాటు కులం, ఉపకులాలను లెక్కించి జాబితా రూపొందించనున్నారు. కేంద్ర హోంశాఖ ఆధ్వర్యంలోని 'రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సస్ కమిషనర్ ఆఫ్ ఇండియా' పర్యవేక్షణలో జనాభా లెక్కలు నిర్వహిస్తారు. సాధారణంగా పదేళ్లకోసారి జనాభా లెక్కలు నిర్వహిస్తారు. చివరి సారి 2011లో దీన్ని నిర్వహించారు. 2021 జనాభా లెక్కలకు సంబంధించి 2020లోనే ఈ ప్రక్రియ చేపట్టాల్సింది. కానీ.. కొవిడ్ కారణంగా వాయిదా పడింది. ఎప్పుడు నిర్వహిస్తారనేదాని పైనా స్పష్టత లేకుండా పోయింది. సరైన సమయంలో నిర్వహిస్తామని 2024లో ఓ సందర్భంలో కేంద్ర మంత్రి అమిత్ షా తెలిపారు. 16 ఏళ్ల తర్వాత తొలిసారి జనాభా గణన నిర్వహించనున్నారు. ఇప్పటికే జనాభా లెక్కల వివరాల నమోదుకు సంబంధించి 30కిపైగా ప్రశ్నలను సిద్ధం చేసినట్లు- తెలుస్తోంది.



## ఎర్రగడ్డ ఆస్పత్రి ఘటనపై
# ప్రభుత్వం సీరియస్

మొదటిపేజీ తరువాయి..

సోమవారం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆసుపత్రిలో ప్రత్యేకంగా చక్కెర పరమాన్నం చేశారు. దీంతోపాటు- అన్నం, కూర, అరటి పండ్లు, గుడ్లను



రోగులకు వడ్డించారు. సాయంత్రం డీసీ వార్డు, కోర్టు వార్డుల్లో మొత్తం 71 మంది రోగులకు వాంతులు, విరేచనాలు కావడంతో వైద్యాధికారులు వారికి చికిత్స అందించారు. డీసీ వార్డులో ఉన్న కరణ్ జ్వరం, ఇతర సమస్యలతో తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందాడు. ఎర్రగడ్డ ఆసుపత్రిలో నల్లా నీటిని ఆర్వో ప్లాంట్లకు పంపి.. వాటి ద్వారా రోగులకు సరఫరా చేస్తున్నారు. స్టీలు బిందెల్లో పట్టిన ఆ నీటిని రోగులు గ్లాసులతో ముంచుకుని తాగుతుంటారని అధికారులు తెలిపారు. ఇలా తాగునీరు కలుషితమైందా అనే కోణంలోనూ పరిశీలిస్తున్నారు. ఈ సంఘటనకు కారణాలు తెలుసుకునేందుకు నమూనాలను పరీక్షలకు పంపామని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అనిత చెప్పారు. ఘటనపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహ స్పందించారు. మొత్తం 92 మంది రోగులు అస్వస్థతకు గురవగా, వారిలో 18 మందిని తీవ్రంగా ఉండటంతో ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. మిగిలిన వారిని గాంధీ ఆసుపత్రి, ఉస్మానియా సహా ఇతర ఆసుపత్రుల్లో ఏర్పాటు- చేసిన ఆరు వైద్య బృందాలు పర్యవేక్షిస్తున్నాయి. ఈ ఘటనపై మంత్రి దామోదర రాజ నరసింహ మాట్లాడుతూ, ఫుడ్ పాయిజన్ కు కారణంగా ఆసుపత్రిలో అందించిన ఆహారమే అని ప్రాథమికంగా నిర్ధారణ అయినట్లు- వెల్లడించారు. అదనంగా అందించిన స్వీట్ కూడా అనారోగ్యానికి కారణమైనట్లు- అనుమానం వ్యక్తం చేశారు. ప్రస్తుతం బాధితుల ఆరోగ్యం మెరుగవుతోందనీ, ప్రాణాలకు ఎటువంటి ప్రమాదం లేదని వైద్యులు తెలిపారు. వారు రెండు రోజుల్లో పూర్తిగా కోలుకుంటారని చెప్పారు. ఈ ఘటనకు కారణమైన డైయట్‌ను పర్యవేక్షించే కాంట్రాక్టర్ పనితీరు సంతృప్తికరంగా లేనందున అతని కాంట్రాక్టును రద్దు చేసినట్టు- మంత్రి తెలిపారు. ఇదే సమయంలో ఘటనపై సమగ్ర విచారణ కోసం ఒక ప్రత్యేక కమిటీని నియమిం చామని, కమిటీ నివేదిక వచ్చిన వెంటనే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ ఘటనపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు అయింది. ఇక ఫుడ్ పాయిజన్ కారణంగా మరణించిన వ్యక్తి కరణ్‌కు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉన్నట్లు- మంత్రి పేర్కొన్నారు. కరోనా వ్యాప్తి కోణంలో ఈ ఘటనపై ఆందోళన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఎర్రగడ్డ మానసిక ఆసుపత్రిలో కలుషితాహారం ఘటనలో మంగళవారం ఒక రోగి మృతి చెందడంతో పాటు- 70 మంది అస్వస్థతకు గురయ్యారు. బుధవారం కూడా పలువురు రోగులు డయేరియా లక్షణాలతో బాధపడుతున్నారు. వీరిలో 18 మందిని ఉస్మానియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కలుషితాహార ఘటనపై ఎర్రగడ్డ ఆసుపత్రిలో డీఎంఈ, డీఎంహెచ్‌వో, వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులు విచారణ చేస్తున్నారు. తాగునీరు కలుషితమైందా? అనే కోణంలోనూ పరిశీలిస్తున్నారు. ఈ సంఘటనకు కారణాలు తెలుసుకునేందుకు నమూనాలను పరీక్షలకు పంపారు.

## PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/s. Eagle Events,** a partnership Firm having its PAN: AAJFE0362L and Firm No. 1256 of 2021, registered office at HIG 74, 9th phase, Kondapur, Serilingampally, Rangareddy, Telangana, India. Represented by its partners usha Anantha Padmavathi Nuney, Kurella Sasi Divya Naga Koteswari and Gadhiraju Abhilasha have decided to dissolve the said firm. Any person having any claim or objection may inform to the undersigned in writing within a week from today failing which the firm will proceed with the dissolution process.

**Garg & Associates**
**(Law Firm)**
**Shop No. 10, Soni Complex, Prashanthi Nagar, Kukatpally, Hyderabad - 500072**
**Mobile : 7993366186**

## ప్రుడెన్షియల్ షుగర్ కార్పోరేషన్ లిమిటెడ్

**CIN: L15432TG1990PLC032731**
**నమోదిత కార్యాలయం చిరునామా: "ఆకాష్ గంగ", ప్లాట్ నెం.#144, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్ - 500 073, తెలంగాణ రాష్ట్రం, ఇండియా**

### ఎక్స్‌ట్రాఆర్డినరి జనరల్ మీటింగ్ నోటీసు

ప్రుడెన్షియల్ షుగర్ కార్పొరేషన్ లిమిటెడ్ ('ది కంపెనీ') సభ్యుల అసాధారణ సాధారణ సమావేశం ("EGM") వీడియో కాన్ఫరెన్సింగ్ ("VC")/ఇతర ఆడియో విజువల్ మీన్స్ ("OAVM") ద్వారా శనివారం, జూన్ 28, 2025 మధ్యాహ్నం 12:30 (IST) గంటలకు నిర్వహించబడుతుందని దీని ద్వారా నోటీసు ఇవ్వబడింది. కంపెనీల చట్టం, 2013 యొక్క వర్తించే అన్ని నిబంధనలకు అనుగుణంగా మరియు దాని కింద రూపొందించిన నియమాలు మరియు SEBI (లిస్టింగ్ బాధ్యతలు మరియు బహిర్గతం అవసరాలు) నిబంధనలు, 2015 కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ("MCA") 13 ఏప్రిల్ 2020, 15 జూన్, 2020, 28 సెప్టెంబర్, 2020, 31 డిసెంబర్, 2020, 23 జూన్, 2021, 08 డిసెంబర్, 2021, 05 మే, 2022, 28 డిసెంబర్, 2022 మరియు 25 సెప్టెంబర్, 2023 నాటి సర్క్యులర్‌తో చదవబడింది మరియు ఇతర సంబంధిత సర్క్యులర్‌ల నుండి జారీ చేయబడింది ఎప్పటికప్పుడు, ఏదైనా ఉంటే, (సమిష్టిగా 'సంబంధిత సర్క్యులర్‌లు'గా సూచిస్తారు) సాధారణ వేదిక వద్ద సభ్యుల భౌతిక హాజరు లేనప్పటికీ EGM కాలింగ్ నోటీసులో పేర్కొన్న వ్యాపారాలను లావాదేవీలు చేయడానికి.

సంబంధిత సర్క్యులర్‌లకు అనుగుణంగా, కంపెనీ/డిపాజిటరీ పార్టిసిపెంట్‌లతో ఇమెయిల్ చిరునామాలు నమోదు చేసుకున్న కంపెనీ సభ్యులందరికీ 04.06.2025న EGM యొక్క నోటీసు ఎలక్ట్రానిక్‌గా పంపబడిందని సభ్యులకు దీని ద్వారా తెలియజేయబడింది. కంపెనీ వెబ్‌సైట్ www.prudentialsugar.comలో మరియు కంపెనీ యొక్క ఈక్విటీ షేర్లు జాబితా చేయబడిన స్టాక్ ఎక్స్ఛేంజీల వెబ్‌సైట్‌లో నోటీసు అందుబాటులో ఉంది. NSDL యొక్క ఇ-ఓటింగ్ వెబ్‌సైట్, అంటే www.evoting.nsdl.comలో కూడా నోటీసు అందుబాటులో ఉంది.

EGM నోటీసులో పొందుపరచబడిన రిజల్యూషన్‌లు రిమోట్ ఇ-ఓటింగ్ (EGM జరిగే స్థలం కాకుండా వేరే స్థలం నుండి ఓటు వేసే సౌకర్యం) ద్వారా కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 108 ప్రకారం కంపెనీల రూల్ 20తో చదవబడతాయి. (నిర్వహణ మరియు పరిపాలన) రూల్స్, 2014, సెక్రటేరియల్ స్టాండర్డ్స్- 2 సాధారణ సమావేశాలు మరియు రెగ్యులేషన్ 44 SEBI (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క కంపెనీ ఇ-ఓటింగ్ ఏజెన్సీగా NSDL సేవలను అందించింది. ఇ-ఓటింగ్ వేదిక, ఇ-ఓటింగ్ సదుపాయం EGMలో కూడా అందుబాటులో ఉంటుంది మరియు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటు వేయని మరియు అలా చేయకుండా డిబార్ చేయబడని సభ్యులు EGM వద్ద ఓటు వేయగలరు. కంపెనీ సభ్యుల రిజిస్టర్‌లో లేదా డిపాజిటరీల ద్వారా నిర్వహించబడుతున్న ప్రయోజనకరమైన యజమానుల రిజిస్టర్‌లో **కటాఫ్ తేదీ అంటే శుక్రవారం, జూన్ 20, 2025** నాటికి పేర్లు నమోదు చేయబడిన సభ్యులు రిమోట్ ద్వారా తమ ఓటు వేయడానికి అర్హులు. EGM వద్ద ఇ-ఓటింగ్ లేదా ఇ-ఓటింగ్ ద్వారా. కట్-ఆఫ్ తేదీ నాటికి సభ్యుడు కాని వ్యక్తి సమాచార ప్రయోజనాల కోసం మాత్రమే EGM నోటీసును పరిగణించాలి. EGM నోటీసు పంపిన తర్వాత కానీ కటాఫ్ తేదీకి ముందు కానీ కంపెనీలో సభ్యులుగా మారిన వ్యక్తులు రిమోట్ ఇ-ఓటింగ్ కోసం వినియోగదారు ID మరియు పాస్‌వర్డ్ కోసం అభ్యర్థిస్తూ evoting@nsdl.co.in లేదా investors@rdinfotech.in వద్ద NSDLకి వ్రాయవచ్చు. రిమోట్ ఇ-ఓటింగ్ కోసం ఎన్ఎస్‌డిఎల్‌తో ఇప్పటికే నమోదు చేసుకున్న సభ్యులు అయితే ఈ ప్రయోజనం కోసం తమ ప్రస్తుత యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉపయోగించవచ్చు.

**రిమోట్ ఇ-ఓటింగ్ వ్యవధి బుధవారం, 25 జూన్, 2025 ఉదయం 09:00 గంటలకు ప్రారంభమై శుక్రవారం, 27 జూన్, 2025 సాయంత్రం 05:00 గంటలకు ముగుస్తుంది.** ఆ తర్వాత రిమోట్ ఇ-ఓటింగ్ NSDL ద్వారా బ్లాక్ చేయబడుతుంది. ఇంకా, తీర్మానంపై సభ్యుడు ఒకసారి ఓటు వేసిన తర్వాత, దానిని మార్చడానికి అనుమతించబడదు. రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటు వేసిన సభ్యులు సమావేశానికి హాజరు కావచ్చు కానీ మరోసారి సమావేశంలో ఓటు వేసేందుకు అర్హులు కారు.

EGM నోటీసులో సెట్ చేయబడిన అన్ని గమనికలను మరియు ప్రత్యేకించి, EGMలో చేరడానికి సూచనలు, AGM సమయంలో రిమోట్ ఇ-ఓటింగ్/ఇ-ఓటింగ్ ద్వారా ఓటు వేసే పద్ధతిని సభ్యులు జాగ్రత్తగా చదవవలసిందిగా అభ్యర్థించారు.

రిమోట్ ఇ-ఓటింగ్‌కు సంబంధించి ఏదైనా ప్రశ్న / ఫిర్యాదుల విషయంలో, సభ్యులు షేర్‌హోల్డర్‌ల కోసం తరచుగా అడిగే ప్రశ్నలు (FAQలు) మరియు NSDL యొక్క ఇ-ఓటింగ్ వెబ్‌సైట్‌లోని డౌన్‌లోడ్‌ల విభాగం క్రింద అందుబాటులో ఉన్న షేర్‌హోల్డర్‌ల కోసం రిమోట్ ఇ-ఓటింగ్ యూజర్ మాన్యువల్‌ని చూడవచ్చు లేదా శ్రీమతి పల్లవి మ్హాత్రే, మేనేజర్, NSDL at evoting@nsdl.co.inకి వెళ్లండి లేదా 022-4886 7000

EGM సమయంలో రిమోట్ ఇ-ఓటింగ్ మరియు ఓటింగ్‌ను నిష్పక్షపాతంగా మరియు పారదర్శకంగా పరిశీలించడానికి M/s. ఏక్తా గోస్వామి & అసోసియేట్స్, ప్రాక్టీసింగ్ కంపెనీ సెక్రటరీలు, కోల్‌కతా స్క్రూటినైజర్‌గా నియమించబడ్డారు. ఓటింగ్ ఫలితాలు జూన్, 30, 2025న లేదా అంతకు ముందు ప్రకటించబడతాయి. స్క్రూటినైజర్ రిపోర్ట్‌తో పాటుగా ప్రకటించిన ఫలితాలు కంపెనీ కార్పొరేట్ వెబ్‌సైట్ www.prudentialsugar.comలో మరియు NSDL యొక్క ఇ-ఓటింగ్ వెబ్‌సైట్‌లో వెంటనే అందుబాటులో ఉంటాయి. అటువంటి ఫలితాలను కంపెనీ BSE లిమిటెడ్ (BSE), నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (NSE) మరియు కలకత్తా స్టాక్ ఎక్స్ఛేంజ్ (CSE) లకు కూడా ఫార్వార్డ్ చేస్తుంది.

**బోర్డు ఆర్డర్ ప్రకారం**
ప్రదేశం: హైదరాబాద్ — **ప్రుడెన్షియల్ షుగర్ కార్పొరేషన్ లిమిటెడ్ కోసం**
**తేది: 04.06.2025** — సం/- **కంపెనీ సెక్రటరీ**

## నాలుగు సంవత్సరాల్లో 20లక్షల
# ఇందిరమ్మ ఇళ్లు

మొదటిపేజీ తరువాయి..

ఇందిరమ్మ ఇళ్లను ఇస్తున్న తమ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వానికి చిత్తశుద్ధి, పేదవారి పట్ల ప్రేమ అభిమానాలు ఉన్నాయని తెలిపారు. బుధవారం ఖమ్మం జిల్లాలోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గల సత్యనారాయణపురంలో ఇందిరమ్మ లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. వచ్చే నాలుగు సంవత్సరాల్లో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని ఉద్ఘాటించారు. పాలేరు నియోజకవర్గంలో ప్రతి ఇంటికి పెద్ద కొడుకుగా ఉండి అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తానని హామీ ఇచ్చారు. ప్రతి ఆడబిడ్డ, తమ్ముడి కళ్లల్లో ఆనందాన్ని చూస్తుంటే భావోద్వేగానికి లోనవుతున్నామని చెప్పారు. ప్రజలకు ఉపయోగపడే మంచి పనిచేస్తే వారి నుంచి వచ్చే స్పందన గొప్పగా ఉంటు-ందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేక పోయినా సన్నబియ్యం ఇస్తున్నామని వెల్లడించారు. పది సంవత్సరాల్లో మాజీ సీఎం కేసీఆర్‌కి రేషన్ కార్డులు కూడా ఇవ్వాలనే ఇంగిత జ్ఞానం లేదని ధ్వజమెత్తారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో 19 లక్షల మంది పేర్లను కొత్తగా రేషన్ కార్డులో జమచేశామని ప్రకటించారు. ధనిక తెలంగాణ రాష్ట్రాన్నిగత కేసీఆర్ ప్రభుత్వంలో అప్పుల్లోకి నెట్టారని పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. ధనిక రాష్ట్రంలో రూ.8 లక్షల 19 వేల కోట్ల అప్పు చేసి పోతే.. ప్రతి నెల రూ.6,500 కోట్ల వడ్డీని తమ ప్రభుత్వం కడుతూ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నాయకుల మాదిరిగా పేదోళ్ల గురించి మొసలి కన్నీరుని ఇందిరమ్మ ప్రభుత్వం కార్చబోదని చెప్పారు. ఇందిరమ్మ ప్రభుత్వం గురించి మాట్లాడే హక్కు బీఆర్ఎస్ నాయకులకు లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. ఊకదంపుడు ఉపన్యాసాలు, కాలయాపన చేసే కబుర్లు చెపితే ప్రజలు నమ్మరని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. గత పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో ఆయన కుటు-ంబ సభ్యులు కట్టు-కున్న ప్యాలెస్‌లు, అధికారులు, ప్రజాప్రతినిధులు నివసించే బంగ్లాల మీద పెట్టిన ఖర్చు, శ్రద్ధ పేదవారి ఇంటి మీద ఎందుకు పెట్టలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో రూపాయి ఖర్చు పెడితే రాజకీయంగా ఏం లాభం వస్తోందనే ఆలోచించారని అన్నారు. పేదవారికి ఖర్చు పే-÷-టటె- ప్రతి రూపాయి వారికి అందుతుందా లేదా అని కూడా కేసీఆర్ కనీసం ఆలోచించలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు.



## కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality

సంగారెడ్డి బ్రాంచ్ హెచ్.నం.58, ఎంఐజి మొదటి అంతస్తు, ఫేజ్ 2, సైట్ పోతిరెడ్డిపల్లె, బైపాస్ రోడ్, సంగారెడ్డి, తెలంగాణ-502295
Telephone 08455-277550 / 7625079234 Email ID : sangareddy@canfinhomes.com CIN No. L85110KA1987PLC008699

### డిమాండ్ నోటీస్

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(2) క్రింద (సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 (రూల్స్) రూల్ 3తో చదవబడిన సర్ఫేసీ యాక్ట్ ప్రకారం)**

కింద సంతకందారు, SARFAESI చట్టం కింద, Can Fin Homes Ltd యొక్క అధీకృత అధికారిగా, సెక్షన్ 13(12) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుని, సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు జారీ చేశారు, ఇక్కడ జాబితా చేయబడిన రుణగ్రహీతలు/హామీదారులు (ఇక్కడ తర్వాత చెప్పబడిన రుణగ్రహీతలుగా సూచిస్తారు) నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించాలని కోరడం జరుగుతుంది. పైన పేర్కొన్న నోటీసు పోస్టల్ అధికారులచే డెలివరీ చేయబడకుండా తిరిగి ఇవ్వబడింది / రుణగ్రహీతలకు చేరలేదు. అందువల్ల కంపెనీ చాలా జాగ్రత్తగా డిమాండ్ నోటీసు యొక్క ఈ ప్రచురణను అమలు చేస్తోంది (నియమం 3(1) నిబంధనల ప్రకారం). కాబట్టి, కింద సంతకందారు, ఈ నోటీసులను ఆ చట్టం ప్రకారం, చెప్పిన రుణగ్రహీతల చివరిగా తెలిసిన చిరునామాల ప్రాంగణంలో అతికించారు. రుణం యొక్క చెల్లింపుకు భద్రతగా, క్రింద వివరించిన విధంగా సంబంధిత వ్యక్తులు కింది ఆస్తులను కంపెనీకి తనఖా పెట్టారు.

| క్ర. సం. | రుణగ్రహీతలు/గ్యారంటర్ల పేర్లు చిరునామాతో | డిమాండ్ నోటీస్ ప్రకారం క్లెయిమ్ చేసిన అమౌంట్ | సెక్యూర్డ్ అసెట్స్ వివరణ | NPA తేదీ |
|---|---|---|---|---|
| 1 | **శ్రీమతి ఎస్ జయ భర్త రాము గౌడ్ (రుణగ్రహీత)** **శ్రీ ఎస్ రాము గౌడ్ తండ్రి వెంకటేశం గౌడ్ (సహ-రుణగ్రహీత):** చిరునామా: ఇంటి నం 1-33/7/ఏ బొంతపల్లి గ్రామం జిన్నారం మండలం సంగారెడ్డి-502313 తెలంగాణ రాష్ట్రం | రూ. **35,75,378/-** (ముప్పై ఐదు లక్షల డెబ్బై ఐదు వేల మూడు వందల డెబ్బై ఎనిమిది రూపాయలు మాత్రమే) 04-06-2025 నాటికి | ఇంటి నం. 1-33/7/ఏ బొంతపల్లి గ్రామం జిన్నారం మండలం సంగారెడ్డి,-502313 తెలంగాణ రాష్ట్రం | **29-05-2025** |
| 2 | **శ్రీ కుమ్మరి మహేష్ (రుణగ్రహీత)** **శ్రీమతి కుమ్మరి నవనీత (సహ-రుణగ్రహీత):** చిరునామా: ఇం.నం. 1-61 మున్‌పల్లె గ్రామం బూసరెడ్డిపల్లె మెదక్ బబుల్‌గావ్-502291 తెలంగాణ రాష్ట్రం | రూ.**26,02,381/-** (ఇరవై ఆరు లక్షల రెండు వేల మూడు వందల ఎనభై ఒక రూపాయలు మాత్రమే) 02-06-2025 నాటికి | ఇం.నం. 6-103, ప్లాట్ నం. 6, సర్వే నం. 70/ఎఎ మల్కాపూర్ గ్రామం కాండాపూర్ మండలం సంగారెడ్డి జిల్లా తెలంగాణ రాష్ట్రం | **29-05-2025** |
| 3 | **శ్రీసున్నపు అశోక్ (రుణగ్రహీత)** **శ్రీమతి సున్నపు లక్ష్మి (సహ-రుణగ్రహీత):** చిరునామా: ఇంటి నం. 2-3-184/20/1 మంగళ్‌పేట్ భవాని కాలనీ బైపాస్ రోడ్ వాటర్ ట్యాంక్ దగ్గర నారాయణ్‌ఖేడ్ మెదక్-502286 తెలంగాణ రాష్ట్రం | రూ. **21,78,443/-** ( ఇరవై ఒక లక్షల డెబ్బై ఎనిమిది వేల నాలుగు వందల నలభై మూడు రూపాయలు మాత్రమే) 02-06-2025 నాటికి | తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లా, పటాన్‌చెరు మండలం, ఇంద్రేశం గ్రామంలోని తులజా భవాని రెసిడెన్సీ ఫేజ్ I ప్లాట్ నంబర్ 17 మరియు ప్లాట్ నంబర్ 22లోని సర్వే నం.179 గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నంబర్ G3. | **29-05-2025** |
| 4 | **ఆర్. టి. రామ్ స్వామి తండ్రి టి. పాపయ్య (రుణగ్రహీత)** **శ్రీమతి టి. లక్ష్మి భర్త టి. రామ్ స్వామి (సహ-రుణగ్రహీత)** చిరునామా: ఇం. నంబర్ 1-6-81 దానకర్ నగర్ హరిజన బస్తీ పాత అల్వాల్ మేడ్చల్ మల్కాజిగిరి 500010 తెలంగాణ రాష్ట్రం | రూ.**37,65,910/-** (ముప్పై ఏడు లక్షల అరవై ఐదు వేల తొమ్మిది వందల పది రూపాయలు మాత్రమే) **04-06-2025 నాటికి** | ఇం.నం. 1-6-81 దానకర్ నగర్ హరిజన బస్తీ పాత అల్వాల్ మేడ్చల్ మల్కాజిగిరి 500010 తెలంగాణ రాష్ట్రం | **29-05-2025** |
| 5 | **మిస్టర్ బైండ్ల పకీర సియో బి.జంగయ్య (రుణగ్రహీత)** **శ్రీమతి బైండ్ల సుజాత వోలో బైండ్ల పకీర (సహ-రుణగ్రహీత)** చిరునామా: ఇం. నం :8-2-613/75/e/117, ఉదయ్ నగర్, బంజారా హిల్స్, హైదరాబాద్, పిన్ కోడ్:500034 | రూ.**34,85,485/-** (ముప్పై నాలుగు లక్షల ఎనభై ఐదు వేలు నాలుగు ఎనిమిది ఐదు మాత్రమే) **04-06-2025 నాటికి** | మునిసిపల్ నెం.8-2-6131751E1117 (PTIN నెం.1100843590) కలిగిన ఇల్లు, 88 చదరపు గజాలు లేదా 73.56 చదరపు మీటర్లకు సమానం, ఉదయ్ నగర్, రోడ్ నెం.11, బంజారా హిల్స్, హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రం. | **29-05-2025** |
| 6 | **శ్రీ బెంగుళూరి ఆనంద్ కుమార్ తండ్రి బెంగుళూరి కృప రావు (రుణగ్రహీత) & శ్రీమతి బెంగుళూరి వసంత కుమారి బెంగుళూరి ఆనంద్ కుమార్ (సహ-రుణగ్రహీత)** చిరునామా: ప్లాట్ నెం.82 & 83, శ్రీ సాయి రామ్ హైట్స్, రోడ్ నెం.09, బండారి లేఅవుట్, నిజాంపేట్, రంగారెడ్డి, తెలంగాణ పిన్ కోడ్: 500090 | రూ.**32,99,439/-** (ముప్పై రెండు లక్షల తొంభై తొమ్మిది వేల నాలుగు ముప్పై తొమ్మిది మాత్రమే) 02-06-2025 నాటికి | తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, కుత్బుల్లాపూర్ మండలం, నిజాంపేట గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద ఉన్న "శ్రీ సాయి రామ్ హైట్స్" యొక్క 75పార్ట్, 77పార్ట్ & 78 పార్ట్ లో, ప్లాట్ నెం. 83 & 84లో ఫ్లాట్ నెం.జి-2, (గ్రౌండ్ ఫ్లోర్‌లో), 1100 చదరపు అడుగుల (సాధారణ ప్రాంతంతో సహా) బిల్ట్ అప్ ఏరియా మరియు కార్ పార్కింగ్ నెం.1 ఏరియా 80 చదరపు అడుగులతో పాటు విభజించబడని భూమి వాటా 24.0 చదరపు గజాలు (400.0 చదరపు గజాలలో). | **29-05-2025** |
| 7 | **శ్రీ బిట్ల శివ శంకర్ తండ్రి దివంగత బిట్ల కృష్ణ (రుణగ్రహీత) & శ్రీమతి బిట్ల లత భర్త బిట్ల శివ శంకర్ (సహ-రుణగ్రహీత)** చిరునామా: ఇం. నం: 23-6-852/3, శాలిబండ, శాలిబండ, బహదూర్ పురా, హైదరాబాద్, పిన్ కోడ్: 500053 | రూ.**30,05,186/-** (ముప్పై లక్షల ఐదు వేల ఒక వంద ఎనభై ఆరు మాత్రమే) 02-06-2025 నాటికి | తెలంగాణ రాష్ట్రం సంగారెడ్డి జిల్లా, పటాన్‌చెరు మండలం, ఇంద్రేశం గ్రామం & జిపి "ఉమా మహేశ్వరి హోమ్స్" యొక్క మొదటి అంతస్తులో, 932 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న సెమీ-ఫినిష్డ్ ఫ్లాట్ బేరింగ్ నెం.104, (సాధారణ ప్రాంతాలు & కార్ పార్కింగ్‌తో సహా), మరియు విభజించబడని భూమి 25 చదరపు గజాలు, (400 చదరపు గజాలలో) సర్వే నంబర్లు 203లో ప్లాట్ నంబర్లు 406 & 407లో, 356/A/1,2, AA, పైకప్పు RCC తో కప్పబడి ఉంది, | **29-05-2025** |
| 8 | **శ్రీ ఈదర సురేష్ రెడ్డి తండ్రి ఈదర నర్సి రెడ్డి (రుణగ్రహీత) & శ్రీమతి ఈదర అనురాధ భర్త ఈదర సురేష్ రెడ్డి (సహ-రుణగ్రహీత)** చిరునామా: ఇం. నం: 7-1-282/b/20, తంగిరాల కాంప్లెక్స్, S R నగర్, హైదరాబాద్, పిన్ కోడ్: 500038 | రూ.**24,78,430/-** (ఇరవై నాలుగు లక్షల డెబ్బై ఎనిమిది వేల నాలుగు ముప్పై మాత్రమే) 02-06-2025 నాటికి | తెలంగాణ రాష్ట్రం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కుత్బుల్లాపూర్ మండలం, GHMC సర్కిల్ కింద, గాజులరామారం గ్రామంలోని శ్రీరామ్‌నగర్ కాలనీలో బ్లాక్ నెం.25 కింద, ప్లాట్ నెం.361లో, సర్వే నెం.21, 22, 29 నుండి 31 & 34 నుండి 40 వరకు "లేక్షణ విహార్" మూడవ అంతస్తులో సెమీ ఫినిష్డ్ ఫ్లాట్ నెం. 303, ప్లింత్ ఏరియా 603.0 చదరపు అడుగులు, (సాధారణ ప్రాంతంతో సహా), 24.49 చదరపు గజాల విస్తీర్ణంలో విభజించబడని భూమి వాటాతో (802.0 చదరపు గజాలలో). | **29-05-2025** |
| 9 | **శ్రీమతి గౌడి వీణ భర్త గౌడి రాజేష్ (రుణగ్రహీత)** చిరునామా: ఇంటి నం: 1-58/136/p/2, రాజీవ్ నగర్ కాలనీ, రాంకీ టవర్స్ పక్కన, గచ్చిబౌలి, హైదరాబాద్, పిన్‌కోడ్: 500086 & గుడిదేవుని రాఘవేంద్ర స్వామి గౌడ్ తండ్రి వెంకటేష్ గౌడ్ (గ్యారంటర్) చిరునామా: 8-193, దర్గా ఖిలింగ్ ఖాన్, కిస్మత్‌పురా, కె వి రంగారెడ్డి, తెలంగాణ, పిన్‌కోడ్: 500030 | రూ.**37,56,414/-** (ముప్పై ఏడు లక్షల యాభై ఆరు వేల నాలుగు వందల పద్నాలుగు మాత్రమే) 02-06-2025 నాటికి | తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లా, పటాన్‌చెరు మండలం, ఇంద్రేశం గ్రామం & G.P లోని "మైత్రి నగర్ కాలనీ" ప్లాట్ నెం.189లో, Sy.No. 200/A, AA, E, EEలో మూడవ అంతస్తులోని సెమీ ఫినిష్డ్ ఫ్లాట్ బేరింగ్ నెం.302, 1100 చదరపు అడుగుల విస్తీర్ణంలో (సాధారణ ప్రాంతాలతో సహా) మరియు ఒక కార్ పార్కింగ్ స్థలంతో పాటు 31.0 చదరపు గజాలు విభజించని వాటా భూమి. (268 చదరపు గజాలలో). | **29-05-2025** |
| 10 | **శ్రీమతి గున్నాల శాంతి D/o గున్నాల రాములు(రుణగ్రహీత) & శ్రీమతి గున్నాల యశోద** W/o గున్నాల రాములు చిరునామా: Hno: 8- 1-87/4/14, షేక్‌పేట్, గోల్కొండ, హైదరాబాద్, తెలంగాణ, పిన్‌కోడ్: 500008 | రూ.**27,04,742/-** (ఇరవై ఏడు లక్షల నాలుగు వేల ఏడు వందల నలభై రెండు మాత్రమే) 02-06-2025 నాటికి | తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లా, హత్నూర్ మండలం, చింతల్‌చేరు గ్రామం & గ్రామ పంచాయితీ హౌస్ నెం.2-1712, అసెస్‌మెంట్ నెం.875, 158 చదరపు గజాలలో ప్లింత్ ఏరియా 800 చ.అ.తోపాటు ఉన్న ఓపెన్ ల్యాండ్ అంతా. | **29-05-2025** |
| 11 | **శ్రీ కిచోళ్ల నిఖిల్ తండ్రి కిచోళ్ల రాఘవులు** (రుణగ్రహీత) & శ్రీ కిచోళ్ల రాఘవులు **తండ్రి** కిచోళ్ల బిక్షపతి (సహ-రుణగ్రహీత) చిరునామా: ఇంటి నం: 1-24/పార్ట్, శ్రీనివాస నగర్, రామచంద్రాపురం, సంగారెడ్డి, పిన్ కోడ్: 502032. | రూ.**18,20,910/-** (పద్దెనిమిది లక్షల ఇరవై వేల తొమ్మిది వందల పది మాత్రమే) 04-06-2024 నాటికి | తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లా, రామచంద్రాపురం పట్టణం మరియు మండలం, శ్రీనివాస్ నగర్ కాలనీలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ క్రింద పటాన్‌చెరు & రామచంద్రాపురం సర్కిల్-22 కింద, రెవెన్యూ మండలం రామచంద్రపురం, జెడ్.పి.పి. సంగారెడ్డి రిజిస్ట్రేషన్ ఉప జిల్లా సంగారెడ్డి, రిజిస్ట్రేషన్ జిల్లా సంగారెడ్డి, తెలంగాణ రాష్ట్రం వద్ద 1-24/పార్ట్ నంబర్ కలిగిన డిస్మాంటిల్ హౌస్, 54 చదరపు గజాల విస్తీర్ణం 45.16 చదరపు మీటర్లకు సమానం. | **29-05-2025** |

*** పైన పేర్కొన్న తేదీ నుండి చెల్లింపు తేదీ వరకు అంగీకరించిన విధంగా ఒప్పంద రేట్ల ప్రకారం మరింత వడ్డీతో చెల్లించాలి.**
ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 60 రోజులలోపు పైన పేర్కొన్న మొత్తాన్ని దానిపై ఒప్పంద వడ్డీ రేటుతో చెల్లించాలని ఇందుమూలంగా మిమ్మల్ని కోరుతున్నాము, లేకుంటే దిగువ సంతకందారు పైన పేర్కొన్న సెక్యూరిటీని అమలు చేయడానికి SARFAESI చట్టం కింద చర్య తీసుకోవలసి ఉంటుంది. ఇంకా, సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేసుకోవడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8) నిబంధనలపై దృష్టి సారించాల్సిందిగా రుణగ్రహీతలు/హామీదారులను కోరడం జరుగుతుంది.

**తేది: 04-06-2025, ప్రదేశం: సంగారెడ్డి (హైదరాబాద్)** — **సం/- అధీకృత అధికారి, కెన్ ఫిన్ హోమ్స్ లి.**

## ఇథనాల్ కంపెనీని వ్యతిరేకిస్తూ
# ఆందోళన

మొదటిపేజీ తరువాయి..

పోలీసులు సంఘటనా స్థలం పోలీసులు మోహరించినా.. రైతులు భారీ సంఖ్యలో ఉండడంతో వారిని పోలీసులు నిలువరించలేకపోయారు. కంపెనీకి చెందిన స్థలంలో ఉన్న వాహనాలను సైతం రైతులు ధ్వంసం చేశారు. మూడు నెలల కిందట కంపెనీ ఉండదని చెప్పిన యాజమాన్యం.. మళ్లీ పనులు మొదలుపెట్టేందుకు ఉపక్రమించడంతో పది గ్రామాల రైతుల ఆందోళన చేపట్టారు. పెద్దధన్వాడలో ఇథనాల్ ఫ్యాక్టరీ పనులను గుట్టు చప్పుడు కాకుండా కంపెనీ మళ్లీ ప్రారంభించింది. దాంతో మరోసారి రైతులు ఆందోళన చేపట్టారు. ఫ్యాక్టరీ వ్యతిరేక పోరుబాట పట్టడంతో మళ్లీ పెద్ద ధన్వాడ రణరంగంగా మారింది. కంపెనీ పనుల నేపథ్యంలో గ్రామ ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని పోరాట కమిటీ- సైతం సూచించింది. ఈ క్రమంలో మంగళవారం కీలక ప్రకటన సైతం విడుదల చేసింది. అర్ధరాత్రి ప్రజలంతా నిద్రలో ఉండగా.. దొంగల్లాగా ఇథనాల్ ఫ్యాక్టరీ యాజమాన్యం కం-టె-నర్లు, టిప్పర్లు, హిటాచీలను ప్రైవేటు సైన్యంతో పెద్దధన్వాడలోని నిర్మాణ స్థలంలోకి తీసుకువచ్చినట్లు కమిటీ- పేర్కొంది. గత ఆరునెలలుగా 12 గ్రామాల ప్రజెనై క్యాన్సర్ కారకాలు, విషాన్ని చిమ్మే పెట్టే ఫ్యాక్టరీని నిర్మించొద్దంటూ నిరసన నిరహార దీక్షలు కొనసాగించినట్లు- పేర్కొంది. మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ అలంపూర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి సంపత్ కుమార్ హామీతో దీక్షలు విరమించామని గుర్తు చేసింది. అర్ధరాత్రి దొంగ దెబ్బ తీస్తారని ఊహించలేదని పేర్కొంది.

## కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality

బ్రాంచి కార్యాలయం: #5-122, అనుటెక్స్ ఎదురుగా, కెనరా నగర్, బోడుప్పల్ మెయిన్ రోడ్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా-500092
మొబైల్ :7625079230, E-Mail: ghatkesar@canfinhomes.com

**అనుబంధం- IV-A**
[నియమం 8 (6) నిబంధన చూడండి]
**స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకపు నోటీసు**

**సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 (6) నిబంధనతో చదవబడిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 కింద స్థిరాస్తుల అమ్మకానికి ఈ-వేలం అమ్మకపు నోటీసు**

సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టబడిన/ఛార్జ్ చేయబడిన క్రింద వివరించిన స్థిరాస్తిని, ఘట్‌కేసర్ బ్రాంచ్‌లోని కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి తీసుకున్న నిర్మాణాత్మక స్వాధీనాన్ని, 15.07.2025న "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా' మరియు "ఏదయితే ఉందో అది" అనే అంశాలపై ఇ-వేలం నిర్వహించడం ద్వారా విక్రయించబడుతుందని ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత (లు) మరియు హామీదారు (లు)కి ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. **ఎస్ విద్యా సాగర్** (రుణగ్రహీత) మరియు **శ్రీగుమల రాజు మున్నా స్వామి** (సహ-రుణగ్రహీత), **గుండు శిరిల** (సహ-రుణగ్రహీత), **ఎస్ సుజాత** (సహ-రుణగ్రహీత), **సిర్గుమల్ల విజయ్ భరద్వాజ్** (సహ-రుణగ్రహీత)లకు నుండి కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్‌కు చెల్లించాల్సిన రూ.46,41,535 (రూపాయలు నలభై ఆరు లక్షల నలభై ఒక వేల ఐదు వందల ముప్పై ఐదు రూపాయలు మాత్రమే) రికవరీ కోసం. 04.06.2025 నాటికి మరిన్ని వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో సహా.

రిజర్వ్ ధర **రూ. 60,10,000/- (రూపాయలు అరవై లక్షల పది వేలు మాత్రమే)** మరియు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ రూ.6,10,000/- (రూపాయలు ఆరు లక్షల పది వేలు మాత్రమే)

**స్థిరాస్తి వివరణ (SCH-I)**
తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, మూసారంబాగ్ వద్ద ఇంటి నంబర్ 16-11-150 (PTIN No.1061602247), 62.2 చదరపు గజాలు లేదా 51.83 చదరపు మీటర్ల విస్తీర్ణంలో 550 చదరపు అడుగుల ACC కలిగి ఉన్న మొత్తం, మరియు సరిహద్దు : ఉత్తరం: ఇంటి నంబర్ 16-11-149, దక్షిణం: ఇంటి నంబర్ 16-11-152 తూర్పు: లేన్ వెస్ట్: 15'-0" వెడల్పు గల రోడ్డు
**తెలిసినంతవరకు ఎన్‌కంబ్రెన్స్‌లు, ఏదైనా ఉంటే: నిల్**

**స్థిరాస్తి వివరణ (SCH-II)**
తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, మూసారంబాగ్ వద్ద ఇంటి నం.16-11-152, 66 చదరపు గజాలు లేదా 55.18 చదరపు మీటర్ల విస్తీర్ణంలో, ఉంది మరియు సరిహద్దుగా ఉత్తరం: రామయ్య ఇల్లు, దక్షిణం: రోడ్డు, తూర్పు: రోడ్డు, పశ్చిమం: పబ్లిక్ రోడ్డు
**తెలిసినంతవరకు ఎన్‌కంబ్రెన్స్‌లు, ఏదైనా ఉంటే: నిల్**

అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతులు కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ అధికారిక వెబ్‌సైట్ **https://www.canfinhomes.com/SearchAuction.aspx**లో అందించబడ్డాయి. ఇ-వేలంలో పాల్గొనడానికి లింక్: **www.bankeauctionwizard.com**

**తేది: 05.06.2025** — **సం/- అధీకృత అధికారి,**
ప్రదేశం: హైదరాబాద్-ఘట్‌కేసర్ — **కెన్ ఫిన్ హోమ్స్ లి.**

## అత్తాపూర్ లో స్వాన్‌క్రెస్ట్ ప్రీ స్కూల్ ఘనంగా ప్రారంభం

హైదరాబాద్, జూన్ 4, 2025(సాక్ష్యం):
అత్తాపూర్ లోని నలందా నగర్ లో స్వాన్‌క్రెస్ట్ ప్రీ స్కూల్ బుధవారం నాడు ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్





నియోజకవర్గ శాసనసభ్యులు మాన్య శ్రీ ప్రకాష్ గౌడ్ గారు ముఖ్య అతిథిగా హాజరై స్కూల్‌ను అధికారికంగా ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్నారుల భవిష్యత్తు దృష్ట్యా నాణ్యత గల ప్రాథమిక విద్యను అందించడానికి ఈ తరహా విద్యాసంస్థలు అవసరమని అన్నారు. స్కూల్ డైరెక్టర్లు శ్రీమతి శ్వేతా మరియు శ్రీ రవి గారిని అభినందించిన ఆయన, విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. తాను అన్ని విధాలుగా పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమానికి గెస్ట్ ఆఫ్ హానర్‌గా గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ టి. మల్లేష్ ముదిరాజ్ గారు హాజరై స్కూల్ నిర్వహణను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే టీపీసీసీ కి చెందిన శ్రీ ఎం. భాస్కర్ గౌడ్ గారు మరియు శ్రీ ఎం. రవీందర్ గౌడ్ గారు, నలందా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజ్ గోపాల్ గారు మరియు కమిటీ మెంబర్స్ ప్రత్యేక అతిథులుగా పాల్గొని, స్కూల్ విజన్ మరియు మిషన్‌ను మెచ్చుకుని తమ మద్దతును ప్రకటించారు. ఈ ప్రారంభోత్సవం సందర్భముగా , స్వాన్‌క్రెస్ట్ ప్రీ స్కూల్ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు బలమైన పునాదుల్ని వేస్తుందన్న నమ్మకాన్ని నిర్వాహకులు వ్యక్తం చేశారు.

## యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 403వ రోజు అన్నదాన కార్యక్రమం

వరంగల్ జూన్ 4( సాక్ష్యం న్యూస్ ) :
యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కు చెందిన " హనుమంతరావు " పుట్టినరోజు సందర్భంగా హనుమంతరావు – రజిని దంపతుల సహకారంతో ములుగు రోడ్డు, హనుమకొండ లోని



స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమంలోనీ వృద్ధులకు 403వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమంతరావు – రజిని, లక్ష్మి, బసవ శంకరం, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, ఊరటి రవికుమార్, సృజన, జ్యోతి, భావన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు, ఎస్.కె ముస్తఫా, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), యాద రవి కుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మండల భూపాల్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెల్లి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి నిర్మాణానికి సహాయం అందించిన జనత ట్రస్ట్ బృందం

ఖానాపురం జూన్ 4 ( సాక్ష్యం న్యూస్ ) :
ఖానాపురం మండలం అశోక్ నగర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం సార సరిత – సాంబయ్య గుడిసె కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు షాట్ సర్క్యూట్ తో పూర్తిగా దగ్ధమైంది. దీంతో కట్టు బట్టలతో ఆకుటుంబం రోడ్డున పడింది. బాధితుడు మళ్ళీ నిర్మించుటకు వారి దగ్గర ఆర్థిక స్థోమతలేక దాతల సహాయం కోసం



ఎదురు చూస్తున్న విషయం ఆ గ్రామ యువకులు డాక్టర్ గోగుల రాణాప్రతాప్ రెడ్డి తెలియజేయగా వెంటనే స్పందించి వారి జనతా ట్రస్ట్ మిత్ర బృందంతో కలిసి ఆ ఇంటి నిర్మాణానికి సరిపడు రేకులు, నిత్యావసర సరుకులు రూ5వేల నగదును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. దాతలు డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ,దొడ్డ రవీందర్ ,లోకసాని రజనీకాంత్ , ఇరుకుల మాధవ్ ,వజనపల్లి విజయ్ , కొంకిసా యశ్వంత్ ,మాలే రాజేష్ ,కొంకిసా రాజేష్ ,శ్రీరామ్ కిరణ్ , బాదం రంజిత్ ,దేశ గాని సతీష్ ,నక్కి రెడ్డి మహేందర్ తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో రాధారపు అశోక్ ,గోలి అరవింద్ ,గూడూరు సందీప్ ,ఈసం లక్ష్మీనారాయణ , అచ్చ దయాకర్ ,కొంకిస విఘ్నేష్ ,జూలూరి మనీష్ గారు,బానోత్ రమేష్ ,సామల ప్రవీణ్ ,అన్వేష్ ,కలీల్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో జాప్యం తగదు

-దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి
-టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షు మామిడి సోమయ్య డిమాండ్

జనగామ, జూన్ 04(సాక్ష్యం):
జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం మరింత జాప్యం చేయడం తగదని, దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా.. జర్నలిస్టుల సమస్యలను ఇంత వరకు పరిష్కరించలేదని ధ్వజమెత్తారు.ప్రభుత్వ జాప్యాన్ని నిరసిస్తూ,సమస్యల పై సమిష్టి పోరాటానికి జర్నలిస్టులు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. బుధవారం జనగామలోని పూసల భవన్ లో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభ సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ...రాష్ట్రంలో మెజారిటీ జర్నలిస్టుల జీవన పరిస్థితులు దయనీయంగా మారుతున్నాయని, ముఖ్యంగా గ్రామీణ విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పదేళ్లు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా ద్రోహం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో రెండు జర్నలిస్టు సంఘాలు పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలను విస్మరించాయని ఆయన విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత జర్నలిస్టులకు ఏం ఒరిగిందని, ఏం మేలు చేశారని సంబరాలు జరుపుకుంటున్నారని ప్రశ్నించారు. చెట్టుపేరు చెప్పి కాయలమ్ముకున్నట్టు జర్నలిస్టుల పేరు చెప్పి అధికార పదవులు పొంది పాలకులకు ఊడిగం చేస్తూ జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారని దుయ్యబట్టారు.అలాంటి జర్నలిస్టు సంఘాల పట్ల యావత్ జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఇత ప్రభుత్వం నుంచి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వలేదని, చాలా ఏళ్ళుగా నడుస్తున్న అనేక చిన్న పత్రికలను ప్రభుత్వం గుర్తించకుండా అణచివేస్తున్నదని మామిడి సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. అర్హత ఉన్న అన్ని చిన్న పత్రికలను ఎంపానల్మెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఇతర సంఘాల నుంచి పెద్దఎత్తున టీడబ్ల్యూజేఎఫ్ లో చేరుతున్నారని చెప్పారు. రాబోయే రెండు మాసాల్లో అన్ని జిల్లా మహాసభలు పూర్తి చేసి పెద్ద ఎత్తున రాష్ట్ర మహాసభ నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్, వల్లాల జగన్ మాట్లాడుతూ, ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఫెడరేషన్ ను బలోపేతం చేయాలని కోరారు. టీడబ్ల్యూజేఎఫ్ సంఘం జర్నలిస్టుల సమస్యలపై నిరంతం పోరాడుతూ, జర్నలిస్టులకు అండగా ఉంటుందని వారన్నారు.విలేకరులు పాలకుల ముందు తలవంచకుండా స్వతంత్రంగా వ్యవహరించాలని అన్నారు. జనగాం జిల్లా మహాసభలు త్వరలో విజయవంతంగా జరపాలని కోరారు. సీనియర్ జర్నలిస్టు నీల నరేష్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీనియర్ జర్నలిస్టులు నవీన్ చారి, కృష్ణమూర్తి, కరుణాకర్, పరశురాములు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు నూతనంగా ఫెడరేషన్ సభ్యత్వం తీసుకున్నారు.





### సన్నాహక కమిటీ ఏర్పాటు:

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) జనగామ జిల్లా సన్నాహక కమిటీ ఏర్పడింది. ఈ కమిటీలో తొమ్మిది మంది సభ్యులున్నారు.నీల నరేష్ బాబు(మెట్రో),గూడూరు లెనిన్(ప్రజాజ్యోతి),చింతకింద కృష్ణమూర్తి (వరంగల్ వాయిస్),బొడ్డు రంజిత్ (జనంసాక్షి),గూడూరు కరుణాకర్ (తెలంగాణ ముచ్చట్లు),కందుల నర్సింగరావు (జనం), వేముల నర్సింగం(జ్యోతి),కుచన సుప్రీం(టీ ఛానెల్), గోవర్ధన్ (దిశ) తదితరులు సన్నాహక కమిటీలో ఉన్నారు. ఈ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా సభ్యత్వ నమోదు పూర్తి చేసి జిల్లా మహాసభ జరపాలని సమావేశం తీర్మానించింది.

## వేద పండితుల మధ్య అంగరంగ వైభవంగా శ్రీ గురు పీఠం ప్రతిష్ట మహోత్సవ వేడుకలు

ముఖ్య అతిథులుగా వేద పండితులుమాజీ మంత్రిఎమ్మెల్యే హాజరు

సాక్ష్యం న్యూస్ ,శివ్వంపేట:
శివంపేట మండల కేంద్రంలోని





గూడూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ గురు పీఠంలో దేవత మూర్తుల విగ్రహాల ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం మూడు రోజుల లోభాగంగా రెండవ రోజు శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పెద్ద గోనిజిన్నారం శివకుమార్ గౌడ్ రమాదేవి దంపతులు ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో వేద పండితుల మధ్య , గవ్వత పూజలు, మర్దనలు, వాస్తు పూజ, వాస్తు హెూమము, వాస్తు బలి పర్యాగ్నికరణ, గ్రామ ప్రదక్షణ, లక్ష గోదారణ, జలాధివాసము, క్షీరాది వాసము, దాన్యాధివాసము, శాంతి కుంభ స్థాపనలు, మంట పరచిన, మూర్తి హెూమం, శాంతి హెూమ , దిశ హెూమా , అంగపత్యంగా హెూమములు పుష్పదివాసము , వస్త్రాధివాసము , పాలాదివాసము, హారతి మంత్రపుష్పము వంటి కార్యక్రమాలు వేద పండితుల మధ్య రెండవ రోజు పూజకార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ సభ్యుల సహకారంతో శ్రీ దత్తాత్రేయ స్వామి, మరియు శ్రీ సాయి బాబ దేవాలయమునకు వచ్చిన భక్తులకు శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ రమాదేవి పుణ్య దంపతులు గురు పీఠం ట్రస్ట్ సభ్యుల సహకారంతో దర్శనమునకు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.
కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ చంద్ర గౌడ్,నర్సాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ అశోక్ గౌడ్, మాజీ ఎంపీపీకల్లూరి హరికృష్ణ, మాజీ జెడ్పిటిసి పబ్బ మహేశ్ గుప్తా, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రమణ గౌడ్, జడ్పికో ఆప్షన్ మాజీ సభ్యులు మన్సూర్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి, స్థానిక మాజీ సర్పంచ్ స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు యాదవ్ గౌడ్, మర్రి మహేందర్ రెడ్డి, కృష్ణారావు,సంతోష్ రెడ్డి, పవన్ గుప్తా, బిక్షపతి రెడ్డి, నరసింహారెడ్డి, రాజ్యంబిక్షపతి యాదవ్, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ లు పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కార్యకర్తల ముఖాముఖితో ఎన్నో సమస్యలు పరిష్కారం: మంత్రి పొన్నం ప్రభాకర్

సికింద్రాబాద్, సాక్ష్యం జూన్ 4 :
జీహెచ్ఎంసీ పరిధిలోని ఆయా డివిజన్లలో నెలకొన్న స్థానిక సమస్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ బుధవారం వినతి పత్రాలను తీసుకున్నారు.
గాంధీ భవన్ లో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆర్టీఏ మెంబర్ నేతికార్ సురేష్ లాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సురేష్ లాల్ మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న ముఖాముఖి కార్యక్రమంతో ఎన్నో సమస్యలు పరిష్కారం అవుతున్నాయని తెలిపారు. ఆయా ప్రాంతాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు తమ ఏరియాల్లో ఉన్న స్థానిక సమస్యలను వివరించి పరిష్కరించుకోవచ్చని తెలిపారు.



## గురు నానక్ యూనివర్సిటీ మరియు ఇంటెలిపాట్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ మధ్య ఒప్పందం

హైదరాబాద్ క్యాంపస్‌లో పరిశ్రమ-అనుసంధానిత టెక్నాలజీ ప్రోగ్రామ్లను ప్రవేశపెట్టేందుకు ప్రత్యేక ఒప్పందం

హైదరాబాద్, జూన్ 4, 2025(సాక్ష్యం):
హైదరాబాద్‌లోని ప్రముఖ యూజీసీ గుర్తింపు పొందిన విద్యాసంస్థ గురు నానక్ యూనివర్సిటీ (GNU), ఇంటెలిపాట్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ (IST)తో ప్రత్యేక ఒప్పందంగా ఒక మెమొరాండం ఆఫ్ అండర్‌స్టాండింగ్ (MoU)పై సంతకం చేసింది. ఈ ఒప్పందం ద్వారా విద్యా విశిష్టతను మరియు వాస్తవ పరిశ్రమ అనుభవాన్ని సమపాళ్లలో మిళితం చేసే అత్యాధునిక B.TECH ప్రోగ్రామ్‌లను ప్రవేశపెడుతున్నారు.
ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం ద్వారా, GNU కంప్యూటర్ సైన్స్ లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) మరియు మిషన్ లెర్నింగ్ (ML) లను కలిగి ఉన్న ఇండస్ట్రీ లింకేజ్‌తో కూడిన B.Tech ప్రోగ్రామ్ ను అందించనుంది. ఈ కోర్సులు విద్య మరియు ఉపాధ్యాయ అవకాశాల మధ్య ఉన్న ఖాళీని పూరించేందుకు రూపొందించబడ్డాయి. విద్యార్థులకు ఆధునిక పాఠ్యపదకాలు, లైవ్ ప్రాజెక్టులు, మరియు ప్రత్యక్ష పరిశ్రమ అనుభవం లభిస్తుంది.
ఈ కార్యక్రమంలో ఇంటెలిపాట్ సీఈఓ మరియు వ్యవస్థాపకుడు శ్రీ దివాకర్ చిట్టోరా మాట్లాడుతూ:"ఈ భాగస్వామ్యం ద్వారా విద్యార్థులు విద్యా రంగం మరియు టెక్నాలజీ పరిశ్రమల యొక్క ఉత్తమ అంశాలను అనుభవించగలుగుతారు. పరిశ్రమ ఆధారిత మాడ్యూల్స్, నిరంతర ప్రాజెక్ట్–ఆధారిత అభ్యాసం మరియు వాస్తవ ప్రపంచ అనుభవం, విద్యార్థులను మొదటి రోజు నుండే ఉద్యోగాలకు సిద్ధంగా మారుస్తుంది. ముఖ్యంగా, చివరి సంవత్సరంలో ఇంటర్న్‌షిప్ ఉండడం ఉపాధి అవకాశాలను మరింత పెంచుతుంది. ఇప్పటికే వేలాది మంది ఇంటెలిపాట్ విద్యార్థులు అగ్రశ్రేణి గ్లోబల్ కంపెనీల్లో ఆకర్షణీయమైన జీతాలతో ఉద్యోగాలు పొందారు. GNU లో విద్యార్థులు పరిశ్రమ నిపుణులు, IIT ఫ్యాకల్టీ మరియు ఇండస్ట్రీ లీడర్ల నుంచి శిక్షణ పొందుతారు. వారు టాప్ ఐటీ MNCలూ, స్టార్టప్‌లకు అవసరమైన నైపుణ్యాలను నిర్మించుకుంటారు. విద్యార్థులు IHUB IIT Roorkee మరియు Microsoft సర్టిఫికేషన్లు పొందటమే కాకుండా, IIT Roorkee లో 2 రోజుల క్యాంపస్ ఇమర్షన్ లో కూడా పాల్గొనవచ్చు."
డా. హెచ్.ఎస్. సైనీ, గురు నానక్ యూనివర్శిటీ వైస్ చాన్స్‌లర్ మాట్లాడుతూ:"ఇది GNU కు ఒక గొప్ప మైలురాయి. ఇంటెలిపాట్‌తో మా భాగస్వామ్యం ద్వారా, విద్యార్థులు అత్యంత ప్రస్తుత పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన కోర్సులను నేర్చుకోగలుగుతారు. పరిశ్రమ నిపుణులు మా విద్యార్థులకు తరచూ గెస్ట్ లెక్చర్లు ఇస్తారు, తద్వారా వారు తాజా టెక్నాలజీలు మరియు పరిశ్రమ పద్ధతులపై అవగాహన పెంచుకోగలుగుతారు. ఇంటెలిపాట్ రూపొందించిన మాడ్యూల్స్, ఇంటర్న్‌షిప్‌లు మరియు ప్లేస్‌మెంట్ మద్దతు ద్వారా మా విద్యార్థులకు గణనీయమైన లాభాలు ఉంటాయి. వారు పరిశ్రమకు సిద్ధంగా తయారవుతారు."
ఈ ఒప్పందాన్ని శ్రీ దివాకర్ చిట్టోరా (ఇంటెలిపాట్ సీఈఓ) మరియు డా. హెచ్.ఎస్. సైనీ (GNU వైస్ చాన్స్‌లర్) లు బోధనా సిబ్బంది, విద్యార్థులు మరియు పరిశ్రమ ప్రతినిధుల సమక్షంలో అధికారికంగా సంతకం చేశారు.
ఈ భాగస్వామ్యం, ఆధునికతను కలిగి ఉన్న, భవిష్యత్‌కు సిద్ధమైన విద్యను అందించాలనే GNU నిబద్ధతను, అలాగే విద్యా రంగం మరియు పరిశ్రమ మధ్య ఉన్న ఖాళీని పూరించాలనే ఇంటెలిపాట్ లక్ష్యాన్ని బలపరుస్తుంది

## భూసమస్యలపై దరఖాస్తు చేసుకోండి

కలెక్టర్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి విశ్వప్రసాద్

ఖానాపురం జూన్ 4( సాక్ష్యం న్యూస్ ) :
భూభారతి రెవిన్యూ సదస్సులలో రైతులు తమ భూసమస్యలపై దరఖాస్తు చేసుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి విశ్వప్రసాద్ అన్నారు. ఖానాపురం మండలంలోని రాగంపేట , కొత్తూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ రెవిన్యూ సదస్సులు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా భూసమస్యలు పెండింగ్ లో ఉన్నాయని,రాష్ట్ర ప్రభుత్వం రైతు





భూసమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం తీసుకువచ్చిందన్నారు. రైతులు భూభారతి చట్టంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. భూభారతి రెవిన్యూ సదస్సులు రైతులు సద్వినియోగపర్చుకోవాలని తెలిపారు. భూసమస్యలపై దరఖాస్తు చేసుకున్న రైతుల దగ్గరకు అధికారులు వచ్చి పూర్తిస్థాయిలో విచారణ జరిపి భూసమస్యల ను పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి వరంగల్ జిల్లా కలెక్టర్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి విశ్వప్రసాద్ , వరంగల్ ఆర్డిఓ ఆఫీస్ ఏవో రమేష్ వచ్చి ఈ రెండు గ్రామాలను సందర్శించారు. రాగంపేటలో నర్సంపేట డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రెవిన్యూ సదస్సు , కొత్తూరులో డిప్యూటీ తహశీల్దార్ రాజా రేణుక నేతృత్వంలో రెవెన్యూ సదస్సు జరిగింది. రాగంపేట గ్రామ రెవెన్యూ పరిధిలో గల రైతులు 96 మంది దరఖాస్తులు చేసుకున్నారు. కొత్తూరు గ్రామ రెవిన్యూ పరిధిలో గల రైతులు 141మంది దరఖాస్తులు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ సుగుణ ,సీనియర్ అసిస్టెంట్ వంశీ చౌహన్ , ఆర్డిఓ ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ సంపత్ ,ఎంఆర్ ఐ గాయత్రి , ఏ ఆర్ ఐ సి.హెచ్. స్వామి , సీనియర్ అసిస్టెంట్ గోవర్ధన్ ,మాధవి , సుధాకర్ , శివకోటి , రమేష్ , ఆర్డిఓ ఆఫీస్ జూనియర్ అసిస్టెంట్ సతీష్ , రికార్డ్ అసిస్టెంట్ ఐలేష్ , రవి , స్వామి , ఆఫీస్ సబార్డినేట్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతిలో ప్రతి ఒక్క భూ సమస్య పరిష్కరించాలి..

మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 4 జూన్ :
బుధవారం భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో భాగంగా అదనపు కలెక్టర్ నగేష్ మాసాయిపేట మండలంలో లింగారెడ్డిపల్లి గ్రామాన్ని సందర్శించి భూ భారతి సదస్సు నిర్వహణ తీరును పరిశీలించారు.



సదస్సు లో ప్రతి ఒక్కరూ అందించిన దరఖాస్తును పరిశీలించి పరిష్కార దిశగా కృషిచేయాలన్నారు. రైతుల సమస్యలను ముందుగా అర్థం చేసుకోవాలన్నారు. హెల్ప్ డెస్క్ సహకారంతో దరఖాస్తులను ఎటువంటి తప్పులు దొర్లకుండా పూర్తి చేసి వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీగా సంవత్సరం కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ఎంపీ పోరిక బలరాం నాయక్ ఘనంగా సత్కరించి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 4 (సాక్ష్యం న్యూస్)

మహబూబాబాద్ ఎంపీ క్యాంపు కార్యాలయంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులుగా ప్రజల ఆశీర్వాదంతో, అఖండ మెజార్టీతో గెలిచి సంవత్సరం కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు





పోరిక బలరాం నాయక్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి పూల బొకేలు ,ఇచ్చి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి,డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,మహబూబాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల యాదవ్ రెడ్డి,ఓబీసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల వీరన్న యాదవ్,కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,మాజీ జెడ్పిటిసిలు హెచ్ వెంకటేశ్వర్లు,బండారు వెంకన్న, రావుల మురళి, సీనియర్ నాయకులు బండారు దయాకర్,గూగులోత్ దసరు నాయక్,మాధవ పెద్ది అమరేందర్ రెడ్డి,జూలకంటి సీతారాం రెడ్డి,నూనావత్ రమేష్ నాయక్,రాము గౌడ్,బానోత్ వెంకన్న,చిదురాల వసంత్ రావు,వేముల శ్రీనివాస్ రెడ్డి, గుజ్జునూరి బాబురావు,నెల్లికుదురు మండలాధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు గూగులోత్ వంశీ నాయక్,షేక్ రియాజ్ అన్సారి,మాలోత్ అరుణ్ నాయక్,భాస్కర్, తుల ప్రణయ్, ఫరూక్, హస్సేన్,భరత్,రషీద్ ఖాన్,సతీష్, అరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న శాంతినికేతన్ స్కూల్ పూర్వ విద్యార్థులు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 4 (సాక్ష్యం న్యూస్)

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో శాంతినికేతన్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన 2004-05 సంవత్సర పదవ తరగతి పూర్వవిద్యార్థులవారి బ్యాచ్ లో వీరాచారి చంద్రు తండా గుండెపోటుతో ఇటీవల మరణించారు బి రెడ్డి ఉమా ఎల్లంపేట భర్తను కోల్పోవడం జరిగినది వారి కుటుంబాలకు ఇద్దరూ ఆడపిల్లలు కలరు వారి కుటుంబ పరిస్థితులను గమనించి తోటి విద్యార్థులు చెల్లించిపోయి వారికి తక్షణ సహాయం కింద ఒక్కొక్కరికి 20500 రూపాయలను ఆనాటి గురువులు పాఠశాల యాజమాన్యం వారు రేపాలయాదయ్య, రాచకొండ రామచంద్రయ్యల చేతులమీదుగా అందింపచేశారు పిల్లలకు భవిష్యత్తులో విద్యను అభ్యసించడానికి అయ్యే ఖర్చులను కూడా మా క్లాస్మేట్స్ అందరూ కలిసి తప్పకుండా సహాయం చేస్తామని మీ కుటుంబాలను ఆదుకుంటామని తెలియజేశారు అంతేకాకుండా భవిష్యత్తులో కూడా మీ కుటుంబాలకు ఎల్లవేళలా



అండగా ఉంటామని చెప్పారు మీకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడిన మాకు వెంటనే తెలియచేయాలని కోరారు గురువులు ఆ కుటుంబాలకు మనో ధైర్యాన్ని నింపారు భవిష్యత్తులో పిల్లల ఉన్నతికి పాటుపడాలని కోరారు శాంతినికేతన్ పాఠశాలలో చదివిన ప్రతి పదవ తరగతి ప్రతి సంవత్సర విద్యార్థులు ఈ విద్యార్థులను ఆదర్శంగా తీసుకొని మిగతావారు కూడా ఆర్థికంగావెనుకబడి ఇబ్బంది పడుతున్నతోటి విద్యార్థుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు కార్యక్రమంలో ఆనాటి విద్యార్థులు ఎనగందుల దిలీప్ కుమార్ శ్రావణ్ శేఖర్ విజయ్ రమేష్ రామోజీ విజయభాస్కర్ ప్రవీణ్ లు పాల్గొన్నారు ఇంతటి మానవత్వాన్ని ప్రదర్శించిన ఈ బ్యాచ్ 10వ తరగతి విద్యార్థులు అందరిని గురువులు అభినందించారు

# భూ సమస్యలు పరిష్కరించేందుకే భూ భారతి ఆర్వో ఆర్ చట్టం..

### ౚజిల్లా వ్యాప్తంగా 31 రెవెన్యూ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులున నిర్వహించగా 1480 దాఖస్తులు స్వీకరణ

మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 4 జూన్:
అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలు పరిష్కరించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకొచ్చిందని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం శంకరంపేట ఆర్ మండలం కొర్విపల్లి గ్రామంలోని భూ భారతిరెవెన్యూ సదస్సు సందర్శించి భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహణ తీరును పరిశాలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈరోజు జిల్లా వ్యాప్తంగా 31 రెవెన్యూ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులున నిర్వహించగా 1480 దాఖస్తులు స్వీకరించడం జరిగిందని జూన్ 3, 04 తేదీలలో ఈ రెండు రోజులు 62 గ్రామాలలో నిర్వహించిన రెవిన్యూ సదస్సులకు మొత్తం 2,630



దరఖాస్తులు వచ్చాయన్నారు. కొత్త భూభారతి చట్టం ప్రకారం నోటీసులు ద్వారా భూ సమస్యలను పరిష్కరిస్తామని, ఫీల్డ్ వెరిఫికేషన్ డెస్క్ వెరిఫికేషన్, కొన్నింటికి నోటీసులు ఇచ్చి కూడా చేయాలని చెప్పారు ప్రజలందరూ కలెక్టర్ ఎమ్మార్వో కార్యాలయాలకు తిరగాల్సిన అవసరం లేదని మీ మండలంలో మీ రెవెన్యూ గ్రామాలలోనే షెడ్యూల్ ప్రకారం తాసిల్దార్ , డిప్యూటీ తాసిల్దార్ స్థాయిలో బృందాలు మీ గ్రామంలో సదస్సు నిర్వహించి భూ సమస్యలకు పరిష్కారం చూపుతారన్నారు. 15 ఆగస్టు లోపు అన్ని సమస్యలకు పరిష్కారం చూపాలని ప్రభుత్వ మార్గదర్శకాలు ఉన్నాయి అన్నారు. రెవిన్యూ పరంగా పరిష్కారం కానీ వాటికి సంబంధించి రైతులకు భూ సమస్యను వివరిస్తూ సివిల్ కోర్టు ద్వారా పరిష్కారం అవుతాయని చెప్పడం జరుగుతుందన్నారు. భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంలో భాగంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూసమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ దరఖాస్తులను రికార్డులతో సరి చూసి, క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఎడ్యుకేషన్,హెల్త్, న్యూట్రిషన్, లపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలి

### బడిబాట కార్యక్రమం నిర్వహణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలి
### విద్యా సంస్థలలో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను ప్రజలకు తెలియపరచాలి
### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 4 (సాక్ష్యం న్యూస్):
ఎడ్యుకేషన్,హెల్త్, న్యూట్రిషన్, లపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని, నిర్వహించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా విద్య ఆరోగ్యం న్యూట్రిషన్లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి అన్ని సమన్వయంతో పని చేయాలని సూచించారు, ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న నూతన సాంకేతిక టెక్నాలజీ విద్య క్రీడా సాంస్కృతిక తదితర అధికారులు పనిచేయాలని సూచించారు, సబ్జెక్టుల వారీగా అత్యుత్తమ బోధనలు అందించడం జరుగుతుందని ఇప్పటికే ప్రిన్సిపల్ లకు సబ్జెక్టు టీచర్లకు పెంచాలని ఆయన కోరారు, అనంతరం ప్రత్యేక అధికారుల యొక్క సలహాలు సూచనలు తీసుకొని ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని విద్యాశాఖ





బడిబాట కార్యక్రమం నిర్వహణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలనీ,విద్యా సంస్థలలో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను ప్రజలకు తెలియపరచాలనీ, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు, కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా విద్యాశాఖ,మండల ప్రత్యేక అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో కలిసి జిల్లాలో ప్రారంభం కాబోయే బడిబాట కార్యక్రమం, ఎడ్యుకేషన్, హెల్త్, న్యూట్రిషన్, తదితర అంశాలపై ఆయన సమీక్ష సమావేశం ప్రభుత్వ వసతి గృహాలు పాఠశాలలు విద్యాసంస్థలలో అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని వాటి యొక్క ప్రాముఖ్యత క్షేత్రస్థాయిలో మండల ప్రత్యేక అధికారులు, యుద్ధ ప్రాతిపదికన ఈ అంశాలపై శ్రద్ధ పెట్టి ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందిస్తున్న ఫలాలను అందించాలని సూచించారు, ఈనెల లో ప్రభుత్వ పాఠశాలలో పునర్ ప్రారంభం నేపథ్యంలో ఆరవ తేదీ నుండి 19వ తేదీ వరకు బడిబాట కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా మండల స్థాయి గ్రామస్థాయిలో జరుగుతుందని అందుకు సంబంధిత అధికారులు అందరూ అంశాలను అత్యున్నత ప్రమాణాలతో ఏర్పాటు చేసిందని తెలిపారు, ఈ విషయాన్ని తల్లిదండ్రులకు క్షేత్రస్థాయిలో ఉన్న ప్రతి ఒక్కరికి అర్థమయ్యే రీతిలో ప్రచారం నిర్వహించాలని ప్రచారంతోపాటు బాధ్యతాయుతంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు, అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్న పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు, న్యూట్రీషియన్ ఫుడ్ ను అందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు, జిల్లాలో ఎడ్యుకేషన్ హెల్త్ న్యూట్రిషన్ పై యుద్ధ ప్రాతిపదికన క్షేత్రస్థాయిలో శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందని అన్నారు, ప్రతి ఒక్కరూ స్వయం సహాయక బృందాలు,మెప్మా తదితర మహిళా సంఘాలు వారి యొక్క పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పాలని కోరారు, ప్రభుత్వ సూచించిన ప్రకారం జిల్లాలో కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వ బడుల్లో చేరే పిల్లల హాజరు శాతం అధికారులను ఆయన ఆదేశించారు, ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి, ప్రత్యేక అధికారులు పురుషోత్తం, భీమ్లా నాయక్, వెంకటేశ్వర్లు, విజయనిర్మల, హరిప్రసాద్, నరసింహస్వామి, కిరణ్ కుమార్, నరసింహమూర్తి, జిల్లాలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**నివారణ చర్యలు, ముందస్తు ప్రణాళిక రూపొందించాలి**

**టీవీ నివారణకు క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహించి,పకడ్బందీ చర్యలు తీసుకోవాలి**

**ప్రస్తుత వాతావరణ నేపథ్యంలో వైద్య ఆరోగ్యశాఖపై సమీక్ష నిర్వహించిన :: జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 4 (సాక్ష్యం న్యూస్):
ప్రస్తుత వాతావరణం పరిస్థితుల నేపథ్యంలో జిల్లాలోని ప్రజలకు, ప్రతి ఒక్కరికి ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ముందస్తు ప్రణాళిక ప్రకారం ప్రచారం నిర్వహించి, వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సూపరిటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ వెంకట్ రాములు, డాక్టర్ జగదీష్, డాక్టర్ వెంకట్, లతో కలిసి సీజనల్ వ్యాధులు, టీబి నివారణ తీసుకోవాల్సిన చర్యలపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితులు దృష్ట్యా జిల్లాలోనీ ప్రజలకు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ముందస్తు సమావేశాలు నిర్వహించాలని, మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజలకు డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్య, విషజ్వరాల పై పూర్తి అవగాహన తీసుకోవలసిన జాగ్రత్తలపై క్షేత్రస్థాయిలో గ్రామపంచాయతీలు, పట్టణస్థాయిలో మున్సిపల్ వార్డులలో విద్యాసంస్థలలో ప్రతి ఒక్కరికి అర్థమయ్యే రీతిలో ప్రచారం నిర్వహించాలని, అందుకు స్త్రీ శిశు సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్ శాఖ, విద్యాశాఖ, మెప్మా, స్వయం సహాయక బృందాలు, తదితర సాధనాల ద్వారా పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు, జిల్లాలో టిబి నివారణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కాలేజీలు






ప్రకటించిందని, జిల్లాలోనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, గ్రామాల వారీగా సర్వే నిర్వహించి, ప్రస్తుతం ఉన్న నివేదికల ప్రకారం ప్రత్యేక మెడికల్ క్యాంపులో ఏర్పాటు చేయాలని సూచించారు, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని హాస్పిటల్లో అన్ని వసతులు కల్పించాలని, ముందస్తు ప్రణాళిక రూపొందించాలని, వైద్య సేవలలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు, ఈ సమీక్ష సమావేశంలో మండల ప్రత్యేక అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.



## ఫార్మసీ ఆఫీసర్లు అందరూ మందులను పోర్టల్ లో ఎంట్రీ చేయాలి

### డాక్టర్ బి రవి రాథోడ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జూన్.04 (సాక్ష్యం న్యూస్):
జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో ఫార్మసీ ఆఫీసర్లకు "ఫ్యామిలీ ప్లానింగ్ లాజిస్టిక్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం" పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ జిల్లాలో ఫార్మసీ ఆఫీసర్లు అందరూ ఫ్యామిలీ ప్లానింగ్ సంబంధించిన, తాత్కాలిక పద్ధతులైన అంతరా ఇంజక్షన్స్, ఓరల్ పిల్స్, ఐ యు సి డి, జిల్లాకు వచ్చిన మందులు, అన్నీ కూడా పోర్టల్ లో, అప్లోడ్ చేయాలని అన్నారు. అదేవిధంగా వర్షాకాలంలో మందులన్నీ మూడు నెలల స్టాక్ ఉంచుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ లక్ష్మీనారాయణ డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ సారంగం, డిప్యూటీ డెమో కొప్పు ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ కెవి రాజు, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, లో కియా, ఫార్మసీ ఆఫీసర్ రామారావు, డిపిఓ నీలోహన, డిడిఎం సౌమిత్, సూపర్వైజర్ రవి, రాజ్యలక్ష్మి విసిసిఎం, ఫార్మసీ ఆఫీసర్లు పాల్గొన్నారు.



## ఎపిలో రెడ్‌బుక్ రాజ్యాంగం

### ఏడాదిలో ఒక్క హామీ అమలు ఏదీ
### సపర్ సిక్స్‌లు కాదు..సూపర్ స్కామ్‌లు
### మాజీ మంత్రి ఆర్కే రోజా మండిపాటు

తిరుపతి,జూన్4(సాక్ష్యం): కూటమి ప్రభుత్వం అధికర్మలోకి వచ్చి సంవత్సరం అవుతున్నా.. ఇచ్చిన హామీలను అమలు చేయాకుండా రెడ్ బుక్ రాజ్యాన్ని నడుపుతున్నారని మాజీ మంత్రి ఆర్కే రోజా మండిపడ్డారు. రాష్ట్రంలో ఒక్క రోడ్డు అయినా కూటమి ప్రభుత్వం వేసిందా? అని ప్రశ్నించారు. కూటమి నేతలు సూపర్ సిక్స్ పక్కనపెట్టి.. సూపర్ స్కామ్‌లు చేస్తున్నారని విమర్శించారు. కూటమి నేతలు రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి, ఇసుక మాఫియాతో రెచ్చిపోతున్నారన్నారు. చంద్రబాబు వచ్చాక టీ-డీపీ నేతలకు పదవులు వచ్చాయని, ప్రజల చేతికి మాత్రం చిప్ప ఇచ్చారని రోజా ఎద్దేవా చేశారు.

మాజీ సీఎం వైఎస్ జగన్ పిలుపు మేరకు ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ పార్టీ నేతలు 'వెన్నుపోటు- దినం' కార్యక్రమాన్నిపెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో నగరిలో నిర్వహించిన వెన్నుపోటు- దినంలో ఆర్కే రోజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... 'సంవత్సరం అవుతున్నా ఇచ్చిన హామీలను అమలు చేయాకుండా రెడ్ బుక్ రాజ్యాన్ని నడుపుతున్నారు. రాష్ట్రంలో ఒక్క రోడ్డు అయినా కూటమి ప్రభుత్వం వేసిందా?. సూపర్ సిక్స్ పక్కనపెట్టి సూపర్ స్కామ్‌లు చేస్తున్నారు. రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి, ఇసుక మాఫియాతో కూటమి నేతలు రెచ్చిపోతున్నారు. వైసీపీ నేతలపై అక్రమ కేసులు పెట్టి వేదిస్తున్నారు. మా నేతలపై కేసులు పెట్టిన వారిని వదిలిపెట్టము. ఫ్యాకేజ్ ఇస్తే పిఠాపురంలో యువతిపై రేప్ జరిగినా పవన్ కల్యాణ్ గారికి అవసరం లేదు. ప్రజలను ఎదురుగా నిలుచుని చంద్రబాబు వెన్నుపోటు- పొడిస్తే.. సైడ్ నుండి వెన్నుపోటు- పొడిచిన కన్నింగ్ కట్టప్పలు లోకేష్, పవన్. ప్రజలను కూటమి ప్రభుత్వం వెన్నుపోటు- పొడిచింది' అని మండిపడ్డారు. ఎన్నికల ముందు టీ-డీపీ నేతలు వచ్చేది బాబే, జాబు ఇచ్చేది బాబే అన్నారు. చంద్రబాబు వచ్చాక టీడీపీ నేతలకు పదవులు వచ్చాయి, ప్రజల చేతికి మాత్రం చిప్ప ఇచ్చారు. సూపర్ సిక్స్ ఒక్క హామీ అమలు చేయలేదు. కూటమి నేతలు ఈవీఎంలను మ్యానేజ్ చేసి యాభై, అరవై వేల మెజారిటీ- తెచ్చుకున్నారు. అందరూ గాల్లో గెలిచిపోయిన గాలి గాళ్లే రాష్ట్రం మొత్తం ఉన్నారు. చంద్రబాబు అంటే వెన్నుపోటు-, వెన్నుపోటు- అంటే చంద్రబాబు. రాష్ట్రంలో ఉన్న అప్పులు మొత్తం తీర్చి ఇచ్చిన హామీలు నెరవేర్చిన ఘనత వైఎస్ జగన్ గారిది. విద్యా వ్యవస్థను నాశనం చేశారు. రైతుల ఏ పంటకు గిట్టుబాటు ధర లేదని ఆర్కే రోజా చెప్పుకొచ్చారు.

## టెన్త్ వాల్యువేషన్‌లో భారీగా అవకతవకలు

### మంత్రి లోకేశ్ రాజీనామాకు పెద్దిరెడ్డి డిమాండ్
### కొడుకుతో రాజీరామా చేయించాలని సవాల్
### పుంగనూరులో వెన్నుపోటు దినం ర్యాలీలో పాల్గొన్న పెద్దిరెడ్డి

చిత్తూరు,జూన్4(సాక్ష్యం): టెన్త్ వాల్యువేషన్, రీవాల్యువేషన్ అవకతవకలు బాధ్యత వహించి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి డిమాండ్ చేశారు. పదవ తరగతి పరీక్ష ఫలితాలను వారం రోజుల్లోనే విడుదల చేయాలని అధికారులపై ఒత్తిడి చేశారని, రీ వాల్యుయేషన్‌లో అవకతవకలు జరిగాయని మండిపడ్డారు. గతంలో పరీక్షల విధానంలో చిన్న పొరపాట్లు జరిగాయని రామారావు పైన చంద్రబాబు నాయుడు ఒత్తిడి తెచ్చి గాలి ముద్దుకృష్ణమ నాయడును రాజీనామా చేయించారని, ఇప్పుడు నీ కొడుకు నారా లోకేష్‌ను



రాజీనామా చేయమని చెబుతారా? అని పెద్దిరెడ్డి సవాల్ విసిరారు. మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, వారి కుటుంబసభ్యులపై అక్రమ కేసులు పెట్టారని అయన ఆగ్రహం వ్యక్తం చేశారు. చిత్తూరు జిల్లా పుంగనూరులో వెన్నుపోటు- దినం ర్యాలీలో పెద్దిరెడ్డి పాల్గొన్నారు. బస్టాండ్ నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. 'విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలి. పదవ తరగతి పరీక్ష ఫలితాలను వారం రోజుల్లోనే విడుదల చేయాలని అధికారులపై ఒత్తిడి చేశారు. పదవ తరగతి రీ వాల్యుయేషన్‌లో అవకతవకలు జరిగాయి. గతంలో పరీక్షల విధానంలో చిన్న పొర్పాట్లు- జరిగాయని రామారావు పైన చంద్రబాబు ఒత్తిడి తెచ్చి.. గాలి ముద్దుకృష్ణమ నాయడును రాజీనామా చేయించారు. ఇప్పుడు నీ కొడుకును రాజీనామా చేయమని చెబుతారా?. ముఖ్యమంత్రికి, ఉప ముఖ్యమంత్రికి, విద్యాశాఖ మంత్రికి తలా ఒక హెలికాప్టర్, విమానం ఏర్పాటు- చేసుకుని.. ప్రతిరోజు హైదరాబాదు-విజయవాడకు చక్కర్లు కొడుతూ ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తూ విలాసవంతమైన జీవితం గడుపుతున్నారు. ప్రజలకు ఏమాత్రం మంచి చేయాలని ఆలోచన వీరికి లేదు. ప్రజలను వంచించి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నేటికి ఏడాది అయ్యింది. మోసపు హామీలతో ప్రజలను కూటమి నాయకులు వెన్నుపోటు- పొడిచి నేటికి ఏడాది. ఈ ఏడాది కాలంలో లా అండ్ ఆర్డర్ దిగజారింది. 390 మంది హత్యకు గురయ్యారు. వైసీపీ నాయకులపై 2466 అక్రమ కేసులు బనాయించి 500 మందిని జైలుకు పంపారు. మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, వారి కుటు-ంబసభ్యులపై అక్రమ కేసులు పెట్టారు. ఎన్నడు లేని విధంగా ఐపీఎస్ అధికారులపై కూడా కేసులు పెడుతున్న పరిస్థితి నెలకొంది. ఇదంతా రెడ్ బుక్ రాజ్యాంగం ఆధారంగా నడుస్తుంది' అని పెద్దిరెడ్డి ఫైర్ అయ్యారు. అవినీతి విషయంలో ఇసుక, మద్యం, మైనింగ్ అంటూ అన్ని విధాలా దోచుకుంటున్నారు. జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన ఒక్క పథకాన్ని కూడా ఈ ప్రభుత్వం కొనసాగించలేని పరిస్థితి ఉంది. ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు ఏమయ్యాయో కూటమి నాయకులకు తెలియాలి. రాష్ట్రంలో వేల కోట్లు- అప్పులు చేస్తూ ఆ డబ్బులు ఎక్కడ ఖర్చు చేశారు అనేది కూడా చెప్పలేకపోతున్నారు. దావోస్ పర్యటనకి వెళ్ళి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ ఒక్క పైసా పెట్టుబడి అయినా తెచ్చారా?. కొత్త పరిశ్రమలు, కొత్త ఉద్యోగాలు లేకపోగా.. దాదాపు మూడు లక్షల ఉద్యోగాలు తొలగించారు. 2.60 లక్షల మంది వాలంటీ-ర్లకు 10 వేలు రూపాయలు జీతం పెంచుతాం అన్నారు. అధికారంలో వచ్చిన వారానికే వారి ఉద్యోగాలు తొలగించారు. ఇక ఉద్యోగులకు ఇచ్చిన హామీలకు అదే దుస్థితి. పీఆర్సీ, ఐఆర్, సీపీఎస్, మొదటి తారీకున జీతాలు ఏమయ్యాయని పెద్దిరెడ్డి ప్రశ్నించారు.

## కల్తీ లడ్డూ కేసులో వైవి సుబ్బారెడ్డికి సిట్ నోటీసులు

తిరుమల,జూన్4(సాక్ష్యం): తిరుమల శ్రీవారికి ప్రీయమైన లడ్డు ప్రసాదంలో కల్తీ జరిగిన విషయం కలకలం సృష్టించింది. తాజాగా ఈ కేసులో కీలక పరిణామం చోటు- చేకుంద. టిటిడి మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పిఎ అప్పన్నకు సిట్ నోటీసులు ఇచ్చింది. రెండు రోజులుగా ఆయన్ను అధికారులు విచారిస్తున్నారు. అప్పనతో పాటు- మరో అరుగురు టిటిడి అధికారులను సిట్ విచారిస్తోంది. లడ్డూ తమారీ కల్తీ కేసులో ఇప్పటికే 15 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో టిటిడికి నెయ్యి సరఫరా చేసిన డెయిరీ యజమానులు, ఉద్యోగులు ఉన్నారు.

# ఏడాది పాలనలో అంతా బాగానే పనిచేశారు

**ప్రజా సమస్యలపరిష్కారమే ఎజెండగా ముందుకు సాగాలి**

**పోలవరం -బనకచర్లపై కేంద్రం నుంచి సానుకూల స్పందన**

**ప్రాజెక్టులకు నిధుల సమీకరణకు కేంద్రం సానుకూలం**

**15న తిరుపతిలో సినిమా సెలబ్రిటీలతో యోగా**

**సత్ప్రవర్తన కలిగిన ఖైదీల విడుదలకే ఆమోదం.**

**248మంది కానిస్టేబళ్ల ప్రమోషన్లకు ఓకే**

**పోలీసు అకాడమికి అదనంగా 94.45 ఎకరాలు**

**వైఎస్సార్ కడప జిల్లాగా మార్పునకు ఆమోదం**

**కేబినేట్ నిర్ణయాలను వెల్లడించిన మంత్రి పార్థసారథి**

అమరావతి,జూన్4(సాక్ష్యం): ఏడాది పరిపాలన అంతా బాగుందని, మంత్రులు మరింత సమర్థంగా పనిచేయాలని సిఎం చంద్రబాబు నాయుడు సూచించారు. ప్రజాసమస్యల పరిష్కారమే అజెండా కావాలని పిలుపునిచ్చారు. మరింత దూకుడు పెంచి ప్రజల్లో మమేకం కావాలని మంత్రులకు దిశానిర్దేశం చేశారు. పోలవరం - బనకచర్లపై కేంద్రం నుంచి సానుకూల స్పందన వస్తోందని, ప్రాజెక్టుకు నిధుల సమీకరణ జరుగుతోందని సీఎం తెలిపారు. ఈ ఏడాది మంత్రులు బాగా పనిచేశారని.. ఇంకా కష్టపడాలని.. ఈ ఏడాది ఏం చేశారనేది ఒకసారి సమీక్ష చేసుకోవాలని సూచించారు. రాబోయే ఏడాదికి ప్లాన్ చేసుకోవాలన్నారు. ఏపీ కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.. ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా జరిగిన కేబినెట్ సమావేశంలో.. సీఎం చంద్రబాబు,



డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌కు మంత్రులందరం అభినందనలు తెలిపామని మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు.. కేబినెట్ సమావేశం ముగిసిన తర్వాత.. ఆ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మీడియాకు పార్థసారథి వివరించారు.. సంక్షేమ కార్యక్రమాలు బాగా చేశామని, కానీ ఏం చేసినా జనాన్ని ఎంపవర్ చేయాలని మంత్రులకు సిఎం తెలిపారు. పోలవరం, బనకచర్ల ప్రాజెక్టలకు కేంద్రం సాయం చేస్తుందన్నారు. కేంద్రం సానుకూలంగా స్పందిస్తోందని.. ఆలస్యం అయితే ప్రతీ ఏడాది వ్యయం పెరుగుతుందని అన్నారు. నిధుల సమీకరణ కూడా జరుగు తోందన్నారు. పోలవరం, బనకచర్లకు కేంద్రం, రాష్ట్రం, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు, హైబ్రిడ్ అన్యూటీ మోడల్లో కూడా నిధులు వస్తాయని అన్నారు. నదుల అనుసంధానంపై కేంద్రం సానుకూలంగా ఉందంటూ సీఎం సంతోషం వ్యక్తం చేశారు. పోలవరం, బనకచర్లను చేపట్టి ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలన్నారు. క్వాంటం వ్యాలీని చేయాలని.. 2026 జనవరికి కార్యరూపం తీసుకురావాలని వెల్లడించారు. క్వాంటం వ్యాలీ బిల్డింగ్ డిజైన్స్‌ను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు పంపించాలని అధికారులకు సీఎం ఆదేశించారు. కేబినెట్‌లో యువగళం గురించి మంత్రి లోకేష్ ప్రస్తావిస్తూ.. యువగళం ప్రభుత్వానికి బ్రేక్ త్రూ అని వ్యాఖ్యానించారు. అధికారంలోకి రావడానికి, అధికారాన్ని అనుభవించడానికి యువగళం పాత్ర కూడా ఉందని సీఎం అన్నారు. గత ఏడాది ఇదే రోజు మనం ఊహించని విజయం లభించిందన్నారు. ప్రజలు ఆశయాలకు, అంచనాలకు అనుగుణంగా పని చేయాలని ఈ సందర్భంగా మంత్రులకు సీఎం చంద్రబాబు సూచించారు. ఈ నెల 15న తిరుపతిలో సినిమా సెలబ్రిటీలతో యోగా నిర్వహించాలని తెలిపారు. టూరిజం మంత్రి వెళ్లి సెలబ్రెటీలను ఆహ్వానించాలని.. తాను కూడా కొంత మందికి ఫోన్లు చేసి చెబుతానని సీఎం అన్నారు. 1983లో మహానాడుకు షర్ట్‌లు పసుపునీళ్లలో ముంచుకుని అటెండ్ అయ్యారని.. అప్పటి నుంచి మహానాడు నిర్వహిస్తున్నారన్నారు. వాతావరణం బాగా సహకరించిందని.. ఇది వరకు సమ్మర్‌లో అల్లాడి పోయామన్నారు. కానీ ఇప్పుడు వాతావరణం మంచిగా సహకరించిందని అన్నారు. ఈ సారి మహానాడు బాగా జరిగింది... కార్యకర్తలు కూడా బాగా వచ్చారని కేబినెట్ సమావేశంలో తెలిపారు. ఇకపోతే సీఆర్డీఏ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు క్యాబినెట్ ఆమోదం ఇచ్చింది. వివిధ సంస్థలకు చేసిన భూ కేటాయింపులు, రాయతీల కల్పనకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రక్షితనీటి సరఫరాకు శ్రీకాకుళంలో రూ.5.75 కోట్ల వయబిలిటీ గ్యాప్ ఫండ్‌కు ఆమోదం ఇచ్చింది. కుప్పంలో రూ.8.22 కోట్లు- వయబిలిటి గ్యాప్‌ఫండ్ విడుదలకు ఆమోదం అభించింది. సత్ప్రవర్తన కలిగిన ఖైదీల విడుదలకే కేబినెట్ ఆమోదం. 1 ఫిబ్రవరి 2025 నాటికి అర్హులైన 17 మంది యావజ్జీవ ఖైదీలకు క్షమాభిక్ష మంజూరు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. 248 మంది కానిస్టేబుళ్లకు పదోన్నతి కల్పించే ప్రతిపాదనకు ఆమోదం ఇచ్చారు. వైఎస్సార్ జిల్లా పేరును వైఎస్సార్ కడప జిల్లాగా మారుస్తూ తెచ్చిన జీవోకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పోలీసు అకాడమికి అదనంగా 94.45 ఎకరాలు ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం ఇచ్చింది. మహిళలు రాత్రిపూట కూడా పనిచేసే చట్టసవరణకు ఆమోదం. రాత్రిపూట పనిచేసే మహిళలకు భద్రత, రవాణా సౌకర్యం కల్పించాలని నిర్ణయించారు. పలు సంస్థలకు భూకేటాయింపులు, హోమ్ శాఖ కు భూ కేటాయింపులు రాయితీల కల్పన పై మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. పరిశ్రమలకు సంబంధించి 2025 చట్టంలో పలు నింబధనల సవరణలకు ఆమోదం లభించింది.. ఏపీ షాప్స్ అండ్ ఎస్టాబిలిష్ మెంట్ బిల్లు 2025 చట్టంలో నింబధనల సవరణలకు ఆమోదముద్ర పడిందన్నారు..

విశాఖపట్నంలో యాత్రి నివాస్ అభివృద్ధి కోసం గత ప్రభుత్వం ఇచ్చిన నిధులకు సంబంధించి ర్యాటి ఫై చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది.. క్వామ్ టమ్ వ్యాలీకి సంబంధించి స్కూళ్ళు దగ్గర నుంచి యూనివర్సిటీల వరకు ఇన్వాల్వ్ అయ్యేలా చూడడంతో పాటు- 50 ఎకరాల కేటాయిస్తు నిర్మయం తీసుకున్నామని పార్థసారథి వెల్లడించారు. యోగాంధ్ర కార్యక్రమం కోసం మాస్ ర్యాలీలు చేయాలి.. అందరూ పాల్గొనేలా చర్యలకు సంబంధించి కేబినెట్‌లో చర్చించామని అన్నారు. తెలుగు సినిమా సెలెబ్రిటీలు కూడా యోగలో పాల్గొనేందుకు పర్యాటక శాఖా మంత్రి చర్యలు తీసుకుంటారని మంత్రి పార్థసారథి తెలిపారు.. మరోవైపు, ఈ రోజు జరిగిన కేబినెట్ సమావేశానికి ముగ్గురుమంత్రులు హాజరు కాలేక పోయారు. దేవాదాయశాఖా మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి.. రవాణా శాఖా మంత్రి రాం ప్రసాద్ రెడ్డి.. పెట్టు-బడులు మౌలిక సదుపాయాల శాఖా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఈ రోజు జరిగిన కేబినెట్ సమావేశానికి హాజరుకాలేదు.. దీనిపై ముందుగానే సీఎం చంద్రబాబుకు సమాచారం ఇచ్చినట్టుగా తెలుస్తోంది..

# నేరస్థుల్ని అడ్డం పెట్టుకొని రాజకీయాలు

**నేరం చేసి మళ్ళీ ప్రభుత్వంపైనే నిందలు**

**జగన్‌లా కక్షసాధింపు రాజకీయాలు సరికాదు**

**జగన్ తప్పులు రుజువైతే చట్టప్రకరం చర్యలు**

**కేబినేట్ భేటీలో మంత్రులతో సిఎం చంద్రబాబు**

అమరావతి,జూన్4(సాక్ష్యం): ఒకప్పుడు నేరస్థుల్ని రాజకీయ నాయకులు కలవాలంటేనే భయపడేవారన్న చంద్రబాబు.. ఇప్పుడు నేరస్థుల్ని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. నేరస్థులకు తాము అండగా ఉన్నామని ప్రజలకు సందేశమిస్తూ రాజకీయాల్ని ఎటు తీసుకుపోతున్నారో అర్థం కావట్లేదని దుయ్యబట్టారు. తప్పు చేసిన వారు శిక్ష నుంచి తప్పించుకోలేరని హెచ్చరించారు. ఈ మేరకు కేబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. తనను జైల్లో పెట్టారని.. జగన్‌ను కూడా జైలులో పెడతామంటే ఎలా కుదురుతుంది.. అది కరెక్ట్ కాదు కదా' అని మంత్రులతో సీఎం అన్నారు. బుధవారం సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా.. 'జగన్ తప్పు చేశాడు కదా? మనం ఎందుకు చర్యలు తీసుకోకూడదని మంత్రి గుమ్మడి సంధ్యారాణి ప్రశ్నించగా.. 'అతను తప్పులు చేసినట్లు



రుజువులు ఉంటే చట్టానికి దొరికితే మనం చర్యలు తీసుకోవాలి. మంత్రులు చాలా జాగ్రత్తగా ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇది వరకు నేరస్థులు ప్రభుత్వానికి బయపడి వెళ్ళిపోయేవారని.. ఇప్పుడు మనం నేరస్థులతో రాజకీయాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. నేరం చేసి మళ్ళీ ప్రభుత్వంపైనే నిందలు వేసే పరిస్థితి నేడు నెలకొందని తెలిపారు. గంజాయ్ బ్యాచ్ నేరాలు చేసిందని.. తప్పులు చేసి.. తిరిగి ప్రభుత్వంపైనే నెడుతున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయిన సందర్భంగా సీఎంకు మంత్రులు అభినందలు తెలిపారు. కూటమిలోని పక్షాల మధ్య సమన్వయం బాగా ఉందని సీఎం అన్నారు. పీ4కు సంబంధించి ప్రతి జిల్లాలో ఒక కార్యాలయం ఏర్పాటు- చేయాలన్నారు. నియోజకవర్గం వరకు వెళ్ళాలని మంత్రులకు సూచించారు. విజయ మాల్య లాంటి వాళ్ళు డబ్బులు తిని వెళ్ళిపోయారని.. రాజకీయ ముసుగులో ఉండి జగన్ నేరాలు చేస్తున్నారని విమర్శించారు. నేరస్థులను కూడా ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. జగన్, మిథున్ రెడ్డి ఇద్దరిలో ఎవరు ముందు జైలుకు వెళ్తారనే అంశంపై వైసీపీలో చర్చ జరుగుతోందని అన్నారు. తప్పులు చేసిన వారు ఎవరు కూడా తప్పించుకోకూడదని స్పష్టం చేశారు. చట్టం, న్యాయ ప్రకారం వెళ్ళాలని సీఎం తెలిపారు. నేరస్థుడు నేరం చేసి బయటకు వెళ్లిన తరువాత అతను ఏం చేస్తున్నాడనేది తెలుసుకోవాలన్నారు. ఆ సిస్టం వెంటనే అమలు చేయాలని చెప్పారు. రాష్ట్రంలో ప్రమాదకర రాజకీయాలు నడుస్తున్నాయని మంత్రులతో సీఎం చంద్రబాబు అన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో తప్పులు చేసిన పెద్దలు ఇంకా బయటే తిరగటం సబబు కాదని పలువురు మంత్రులు అభిప్రాయపడ్డారు. ఏ తప్పు చేయకుండానే తెలుగుదేశం నాయకుల్ని గత ప్రభుత్వంలో జైలుకు పంపారని మంత్రి సంధ్యారాణి గుర్తు చేశారు. మనల్ని అన్యాయంగా వేధించారని మనమూ వేధించటం సరికాదన్న చంద్రబాబు.. గత ప్రభుత్వ అవినీతి, అక్రమాలపై పారదర్శకంగా విచారణ జరుపుతామన్నారు. నేరం రుజువైతే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదన్నారు. రాజకీయ కక్ష సాధింపులు మన ధోరణి కాదని.. ఈ తేడాను ప్రతి ఒక్కరూ గమనించాలని సూచించారు.

## ప్రతిఒక్కరి జీవితంలో యోగా భాగం కావాలని యోగాసనాలను ప్రపంచమంతా అనుసరిస్తోంది

### 15వరోజు యోగాంధ్రలో కలెక్టర్ లక్ష్మీశ

విజయవాడ,జూన్4(సాక్ష్యం): భారతీయ వారసత్వ సంపద అయిన యోగాసనాల సాధనను నేడు ప్రపంచమంతా అనుసరిస్తోందని.. ఇది మన దేశానికి గర్వకారణమని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. యోగాంధ్ర-2025 మాసోత్సవాల్లో భాగంగా 15వ రోజు బుధవారం బీఆర్టీఎస్ యోగా స్ట్రీట్‌లో ఆయుష్‌శాఖ, జిల్లా అధికార యంత్రాంగ, విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో మాజీ సైనికోద్యోగులు, పెన్షనర్లతో కలిసి కలెక్టర్ లక్ష్మీశ యోగాసనాలు వేశారు. అనంతరం కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రతిఒక్కరి జీవితంలో యోగా సాధన భాగం కావాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత ఆధునిక జీవనశైలిలో ఒత్తిడితో పాటు- వివిధ అనారోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని.. ఇలాంటి వాటి నుంచి రక్షణ పొందేందుకు ఆరోగ్యకర జీవితాన్ని సొంతం చేసుకునేందుకు యోగాసనాల అభ్యసన ముఖ్యమన్నారు. భారతదేశ వారసత్వ, సాంస్కృతిక సంపద అయిన యోగాను నేడు ప్రపంచంలోని అనేక దేశాలు అనుసరిస్తున్నాయన్నారు. జూన్ 21 నాటికి ఎన్‌టీ-ఆర్ జిల్లాలో దాదాపు 10 లక్షల మందికి యోగాసనాలు నేర్పించేందుకు జిల్లా యంత్రాంగం వేలాదిమంది శిక్షకులను ఏర్పాటు- చేసిందన్నారు. గ్రామస్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు ప్రతిరోజూ ప్రత్యేక యోగా కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. యోగా సాధనను జీవితాంతం ఆచరించేలా ప్రజలను ప్రోత్సహిస్తున్నట్లు- తెలిపారు. రోజువారి జీవితంలో ఎదురయ్యే ఒత్తిడిని యోగా సాధన ద్వారా అధిగమించవచ్చునని.. ఇది పరిశోధనల్లో రుజువైందని పేర్కొన్నారు. యోగా సాధనతో శరీరంలో నూతన శక్తి వస్తుందన్నారు. రోజువారి జీవితంలో చేసే ప్రతి పనిని మరింత ఉత్తేజంగా చేసేందుకు యోగా సాధన ఒక మంచి అవకాశమన్నారు. జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ప్రతి గ్రామం, మండలం, పట్టణం, నగరాల్లో వైభవంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ఇప్పటికే వేదికలు సిద్ధంచేసినట్లు- వివరించారు.

# ప్రజలు ఆశీర్వదించిన ప్రభుత్వానికి ఏడాది

**రాక్షస పాలనకు చరమగీతంపాడిన రోజు**

**ఏడాది పూర్తయిన సందర్భంగా మంత్రుల వ్యాఖ్య**

అమరావతి,జూన్4(సాక్ష్యం): జగన్ రాష్ట్రాన్నిఅప్పుల ఊబిలో ముంచేశారని. ఏడాది క్రితంరాక్షస పాలనకు ప్రజలు చరమగీతం పాడారని పలువురు మంత్రులు అన్నారు. ప్రజలు ఆశీర్వదించి ఏడాది పూర్తయిన సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ శుభాకాంక్షలు తెలిపారు. విధ్వంసకారుడి కబంధ హస్తాల నుంచి రాష్ట్రం విముక్తి పొందిన రోజు ఇది అని పేర్కొన్నారు. ఐదేళ్ల విధ్వంసం, నరకయాతనను ప్రజలు ఇంకా మర్చిపోలేదని చెప్పారు. అరాచక శక్తులకు ఒక్క ఛాన్స్ ఇస్తే రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కిపోయిందని తెలిపారు. రెట్టింపు సంక్షేమం, అభివృద్ధి చేస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. భవిష్యత్తు తరాల కోసం కృషి చేస్తూ ప్రతి హామీని ప్రభుత్వం నెరవేరుస్తోందని వివరించారు. ఈ సందర్భంగా జగన్ పాలనపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి విమర్శించారు. అప్పుల వల్లే ఎన్నికల్లో ఆయన చతికిలపడ్డారని చెప్పారు. రాజధాని నిర్మాణం ఆపేసి.. 3 రాజధానుల నాటకమాడారని ఎద్దేవా చేశారు. ఒక్కరే డిసైడ్ చేసే సైకో డ్రామాగా జగన్ పాలన సాగిందని మండిపడ్డారు. తల్లి, చెల్లిని దూరం పెట్టిన వ్యక్తి.. రాష్ట్రం పట్ల నిజాయతీగా ఉంటారా అని మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ప్రశ్నించారు. ప్రజలు మెచ్చి.. ప్రజలు తెచ్చుకున్న ప్రభుత్వమిదని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. ఏడాదిలో కూటమి ప్రభుత్వం ఎన్నో విజయాలు సాధించిందని చెప్పారు. ఇవ్వని హామీలూ అమలు చేస్తున్న సంక్షేమ ప్రభుత్వం తమదని పేర్కొన్నారు. దెబ్బతిన్న



ఏపీ బ్రాండ్‌ను ఏడాదిలోనే తిరిగి నిలబెట్టగలిగామని చెప్పారు. సూపర్ సిక్స్ పథకాలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని వివరించారు. సైకో పాలనతో వెనక్కి వెళ్లిన పరిశ్రమలను తిరిగి రప్పిస్తున్నామన్నారు.

ఇప్పటికే 6 లక్షల ఉద్యోగాలను కూటమి ప్రభుత్వం కల్పించిందని గుర్తుచేశారు. అన్న క్యాంటీ-న్లు ఏర్పాటు- చేసి ప్రజల ఆకలి తీరుస్తున్నట్లు- తెలిపారు. వైకాపా చేసిన విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని వికాసం వైపు నడిపించామని మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి అన్నారు. ఏడాదిలోనే హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. కూటమి పాలనను నిండు మనసుతో ఆశీర్వదిస్తున్న ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

## రెవెన్యూ సదస్సుల ద్వారానే భూ సమస్యలు పరిష్కారం

తహశీల్దార్ వాజిద్ అలీ



**కోదాడ జూన్ 5 (సాక్ష్యం)** భూ భారతి రెవెన్యూ సదస్సుల ద్వారానే భూ సమస్యలు పరిష్కారం అవుతాయని తాసిల్దార్ వాజిద్ అలీ అన్నారు. బుధవారం కోదాడ మండల పరిధిలోని రెడ్ల కుంట గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన భూభారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రైతులు భూమి సమస్యలకు సంబంధించిన అప్లికేషన్లు ఇవ్వవలసిందిగా కోరారు. ఖచ్చితంగా రిసిప్ట్ తీసుకోవాల్సిందిగా సూచించారు. దేవాలయ కమిటీ చైర్మన్ సాధినేని అప్పారావు, నాయకులు కనగాల నాగేశ్వరరావు, మల్లెల పుల్లయ్య రైతులు పాల్గొన్నారు.

## భీఖ్యా తండ గ్రామ వాసికి సివిల్ ఇంజనీరింగ్‌లో డాక్టరేట్



**కోదాడ జూన్ 5 (సాక్ష్యం)** స్థానిక కోదాడ మండలం భీఖ్యా తండ గ్రామానికి చెందిన బాణోతు సైదులు–రత్ని కుమారుడైన బాణోతు వెంకట్ సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో జేఎన్టీయూ హెచ్ ప్రొఫెసర్ కె. మంజులావాణి ఆధ్వర్యంలో "డ్యూరబిలిటీ ఆఫ్ పర్వియస్ కాంక్రీట్" అనే అంశంపై పరిశోధన చేసినందుకు గాను మంగళవారం జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ, హైద్రాబాద్ లో జరిగిన 13వ స్నాతకోత్సవం లో రాష్ట్ర గవర్నర్, జేఎన్టీయూ హెచ్ వైస్ ఛాన్సర్, ఏఐసిటిఈ చైర్మెన్ చేతుల మీదుగా సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో డాక్టరేట్ అందుకోవడం జరిగిందని తెలిపారు. బాణోతు వెంకట్ మాట్లాడుతూ నేను మధిర ఇంజనీరింగ్ కాలేజీలో బి.టెక్ సివిల్ ఇంజనీరింగ్ లోనే చదివి మధిర ఇంజనీరింగ్ కాలేజీ లోనే 10 సంవత్సరాలుగా సివిల్ ఇంజనీరింగ్ విభాగానికి హెచ్ ఓ డి గా విధులు నిర్వర్తిస్తున్నాను. ఈ సందార్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ శ్రీమతి మధిర ప్రీతి రెడ్డి, వైస్ చైర్మెన్ గౌతమ్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ . కేశవ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఎస్. నర్సిరెడ్డి అభినందించారు.

## ఉద్యోగవిరమణ పొందిన హెూంగార్డు షేక్ అబ్దుల్ సత్తార్

సన్మానించిన ఎస్పీ నరసింహ




**కోదాడ జూన్ 5 (సాక్ష్యం)** కోదాడ రూరల్ పోలీస్ స్టేషనులో హెూంగార్డుగా పని చేస్తున్న అబ్దుల్ సత్తార్ బుధవారం ఉద్యోగవిరమణ పొందినారు. హెూంగార్డు ను జిల్లా పోలీస్ కార్యలయంలో ఎస్పి నరసింహ సన్మానించారు. సుదీర్ఘకాలం సేవలు అందించడం గొప్పవిషయం అని, వారి సేవలను కొనియాడారు. ఏఆర్ అదనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి, ఏఆర్ డీఎస్పీ నరసింహ చారి, ఐటి కోర్ ఆర్ఎస్సై రాజశేఖర్, హెూంగార్డు ఇన్చార్జ్ ఆర్ఎస్సై వెంకన్న పాల్గొన్నారు.

## బక్రీద్ పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలి

పట్టణ సిఐ శివశంకర్



**కోదాడ జూన్ 5బీ (సాక్ష్యం)** బక్రీద్ పర్వదినాన్ని శాంతియుతంగా జరుపుకోవాలని కోదాడ సీఐ శివశంకర్ అన్నారు. బుధవారం కోదాడలో బక్రీద్ సందర్భంగా ఏర్పాటుచేసిన శాంతి సమావేశంలో ఆయన మాట్లాడారు. పండుగలు ఐక్యతకు ప్రతీకలని ఐకమత్యంతో పండుగలు జరుపుకోవాలని వివిధ పార్టీ నాయకులు కు ముస్లింపెద్దలకు సూచించారు. సామాజిక మాధ్యమాల్లో మత కల్లోలాలు సృష్టించే ప్రచారాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ సుధీర్ కుమార్, ముస్లిం మత పెద్దలు మౌలానా, అబ్దుల్ రషాది, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ బషీర్, నూనె సులోచన, కృష్ణయ్య, షేక్ నయం, గంధం పాండు, కనగాల నారాయణ తదితరు ఉన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి భూభారతి కీలకంగా మారుతోంది: జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్



**గద్వాల జూన్ 5 (సాక్ష్యం)** గ్రామస్థాయిలో భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి కీలకంగా మారుతోందని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. మంగళవారం గద్వాల్ మండలం అనంతపురం గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో పాల్గొని భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ, రిజిస్ట్రార్లు, దరఖాస్తుదారులకు ఇస్తున్న రశీదు,ఏ సమస్యలపై దరఖాస్తులు వస్తున్నాయి అని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో వ్యక్తిగతంగా మాట్లాడారు.వారి భూ సంబంధిత సమస్యలు అడిగి తెలుసుకుని, పరిష్కార మార్గాలపై సూచనలు ఇచ్చారు. అధికారులకు తగిన మార్గదర్శకాలు తెలియజేసి, సమస్యలు వేగంగా పరిష్కరించేలా ఆదేశాలు జారీ చేశారు.భూ భారతి కార్యక్రమం ద్వారా గ్రామాలకు రెవెన్యూ అధికారులు వెళ్లి భూమి సంబంధిత సమస్యలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో జూన్ 03 నుండి జూన్ 20 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. భూ సమస్యలు ఉంటే సంబంధిత ఫారం నింపి అధికారులకు అందజేయాలని రైతులకు సూచించారు. ఉదయం



9 గంటల నుంచి సాయంత్రం అన్ని దరఖాస్తులు స్వీకరించేంత వరకు అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. రైతుల భూ సమస్యలు వేగంగా పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని,ఫారాల స్వీకరణ నుండి ఆన్‌లైన్ నమోదు వరకు ప్రతి దశలో బాధ్యతతో వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో జరిగే భూ భారతి సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ,ఆర్డీఓ అలివేలు, గద్వాల తహసీల్దార్ మల్లికార్జున్, రెవిన్యూ సిబ్బంది,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## అడ్డదిడ్డంగా లక్ష్మీపురం రహదారి రోడ్డు






**కోదాడ జూన్ 5 (సాక్ష్యం)** పట్టణ పరిధిలోని లక్ష్మీపురం రహదారి గుంతలు బ్రతుకుల మయంగా మారిందని సామాజిక ఉద్యమకారుడు సయ్యద్ బషీరుద్దీన్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ లక్ష్మీపురం కాలనీకి వెళ్లాలంటే పాదచారులకు వాహనదారులకు తీవ్రమైన ఇబ్బందికరంగా మారి బండ్లు అదుపుతప్పి క్రిందపడి ప్రమాదాలు జరుగుతున్నాయని వాపోయారు. ప్రధానంగా ముత్యాలమ్మ గుడి వద్ద మురుగునీరు కాలువ గుంతల ద్వారా ప్రవహిస్తూ నడిచి వెళ్లే వారిపై వాహనదారుల తొక్కిడితో అపరిశుభ్రంగా మారుతుందన్నారు. ప్రధాన రహదారి పొడుగునా ఇలా గుంతలు గతుకులతో ఉండటం ఆటోలు సైతం ఎక్కించుకొని పరిస్థితి ఏర్పడిందని, మున్సిపల్ అధికారులు పరిష్కరించాలని కోరారు.

## వేములవాడ శాసనసభ్యుడు ఆది శ్రీనివాసులు కలిసిన శ్రీ రామ్ శివకుమార్



**సికింద్రాబాద్, సాక్ష్యం జూన్ 4....** వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యుడు ఆది శ్రీనివాస్ ను హైదరాబాద్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ శ్రీరామ్ శివకుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయుడు





**అలంపూర్ డివిజన్ జూన్ 5 (సాక్ష్యం)** అలంపూర్ నియోజకవర్గంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను 80 మంది లబ్ధిదారులకు అందజేసిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు చెక్కుల మొత్తం అమౌంటు 21,06,700/–లక్షలు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ సీఎం రిలీఫ్ ఫండ్ అనేది ప్రతి పేదవానికి సహాయపడుతుంది కాబట్టి ప్రతి ఒక్కరు కూడా ఇటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పశువుల అక్రమ రవాణా నియంత్రణకు జిల్లాలో నిరంతర పర్యవేక్షణ

– మెదక్ జిల్లా ఇన్చార్జి ఎస్పీ రాజేష్ చంద్ర ఐపీఎస్





**సాక్ష్యం(మెదక్ ప్రతినిధి జూన్ 4 )** పశువుల రవాణా విషయంలో నెటర్నరీ డాక్టర్ నిబంధనలు పాటించాలి. నిబంధనలను ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మెదక్ జిల్లా ఇంచార్జ్ ఎస్పీ. రాజేష్ చంద్ర ఐపీఎస్ ఈ సందర్భంగా మెదక్ జిల్లా ఇంచార్జ్ ఎస్పీ,రాజేష్ చంద్ర ఐపీఎస్ మాట్లాడుతూ మెదక్ జిల్లా పరిధిలో పశువుల అక్రమ రవాణాను అరికట్టడానికి జిల్లా, సరిహద్దులో చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నాడు. చెక్ పోస్టులో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, ప్రత్యేక చెక్ పోస్టులలో పోలీసు, పశుసంవర్ధక శాఖ సిబ్బందితో షిఫ్ట్ ల వారిగా సమన్వయంతో విధులు నిర్వహించడం జరుగుతుందన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం ముందస్తు చర్యలలో భాగంగా పశువుల రవాణా విషయంలో వివాదాలు తలెత్తకుండా ప్రత్యేక చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా జంతువుల అక్రమ రవాణా, గోవధ విషయంలో నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పదని అన్నారు. ప్రధానంగా బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల రవాణా విషయంలో అవసరమైన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని, చట్టవిరుద్ధంగా ఆవులు, దూడలను రవాణా చేసేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. పశువులను రవాణాచేసి ప్రతి వాహనానికి తగు నిర్ధారిత ప్రమాణిక పత్రాలు (వాలిడ్ డాక్యుమెంట్స్) ఉండాలని స్పష్టం చేశారు. సరిహద్దు రాష్ట్రాల నుండి రవాణా అయ్యే పశువుల విషయంలోనూ నియమ, నిబంధనలను కుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించాడు. సరైన పత్రాలు వారి వెంట ఉన్నాయనే విషయాన్ని పరిశీలించి అనుమతించాలని, అక్రమ రవాణా చేస్తే చర్యలు తీసుకోవాలని చెప్పాడు. ఏ వ్యక్తి లేదా సంస్థ స్వయంగా వాహనాలను ఆపకూడదనీ, ఈ విషయంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎవరైనా అనుమానాస్పద అక్రమ రవాణా గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలనీ సూచించారు. అదేవిధంగా సోషల్ మీడియాలో ద్వేషపూరిత, రెచ్చగొట్టే మరియు అసభ్యకరమైన పోస్టులు పెడితే, వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా, మత సామరస్యంతో జరుపుకునేలా అవసరమైన చోట్ల ముందస్తుగా పటిష్టమైన పోలీసు బందోబస్తు, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపాడు. అదేవిధంగా అక్రమ రవాణా నియంత్రించేందుకు నిఘా విభాగం అప్రమత్తంగా వుంటుందని, చెక్ పోస్టుల తనిఖీలే కాకుండా జిల్లా కేంద్రంలో సైతం ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారని అన్నారు. ఎవరైనా అక్రమ రవాణా చేస్తూ పట్టుబడితే వారి వాహనాలు సీజ్ చేస్తామన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు, సీఎం రిలీఫ్ చెక్కులు పంపిణీ

– మరిపెడ మున్సిపాలిటీ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్





**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 4 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీలో సీతారాంపురం దస్తగిరి బజార్లో 3 వ,4 వార్డులా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు, సీఎం రిలీఫ్ చెక్కులు పంపిణీ చేసిన మరిపెడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ తాజుద్దీన్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రామ్ లాల్, నాగరాజు, ఎండి అప్సర్, కారంపూ డి ఉపేందర్ ,గుండ గాని వెంకన్న గౌడ్ ,బయ్య లింగయ్య, గంగులు, సయ్యద్ సర్వర్ ,షేక్ యాకుబ్ పాషా, బొల్లం రవి ,రామగిరి సత్యనారాయణ అనంతగిరి రవి, ఎండి భాషి ద్ ఖాన్ ,గుంటి రవి ,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. 4 వార్డ్ ఆఫీసర్ రాములు, 3 వార్డ్ ఆఫీసర్ వెంకట్ నారాయణ పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యను అందించాలి

– డీఈఓ రమేష్ కుమార్‌కు టియుడబ్ల్యూ (హెచ్143)వినతి

**నాగర్ కర్నూల్ జూన్ 5 (సాక్ష్యం)** నాగర్ కర్నూల్ జిల్లా లోని జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఇద్దరికి ఉచిత విద్యను అందించాలని కోరుతూ మంగళవారం డీఈఓ రమేష్ కుమార్ కు వినతి పత్రం అందించారు. ప్రతి ఏడాది అందించే విధంగా ఈ ఏడాది కూడా ఇద్దరు పిల్లలకు ఉచిత విద్యను అందించే విధంగా ప్రైవేట్ పాఠశాలలకు సర్క్యులర్ జారీ చేయాలని కోరగా స్పందించిన జిల్లా విద్యాధికారి ఏ.రమేష్ కుమార్ సర్కులర్ జారీ చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం నాగర్ కర్నూల్ జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటరమణకు జిల్లాలోని జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో ఉచిత విద్యతోపాటు రాయితీతో కూడిన విద్యను అందించే విధంగా సర్క్యులర్ జారీ చేయాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (హెచ్ 143) ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రం అందించారు.ఈ కార్యక్రమాలలో టీయూడబ్ల్యూజే (హెచ్ 143) రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్లా ఖాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్,తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు సంఘం జిల్లా అధ్యక్షుడు ఖానాపురం ప్రదీప్, టీయూడబ్ల్యూజే హెచ్ 143 అనుబంధ సంఘం ఐజేయు జాతీయ నాయకులు జెమిని సురేష్, హౌదేకార్ ఉమా శంకర్,ఫోటో జర్నలిస్ట్ జిల్లా యూనియన్ అధ్యక్షుడు కపిలవాయి రాజు లతోపాటు టియుడబ్ల్యూజే హెచ్143 తాలూకా మండల కమిటీల బాధ్యులు,సభ్యులు,ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ఫోటో,వీడియో జర్నలిస్టులు పాల్గొన్నారు.



## రెవెన్యూ సదస్సుల నిర్వహణపై ముందుగానే ప్రచారం చేయాలి

- చౌకధర దుకాణాల్లో బియ్యం రికార్డులు సక్రమంగా నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి






**వనపర్తి ప్రతినిధి, జూన్ 5 (సాక్ష్యం)** గ్రామాల్లో భూ భారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణ పై ముందుగానే ప్రచారం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం వనపర్తి మండలం అంకూర్, బలిజపల్లి గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను జిల్లా కలెక్టర్ సందర్శించారు. రెవెన్యూ సదస్సులో పెట్టిన భూ రికార్డులు, ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించారు. గ్రామ ప్రజలకు దరఖాస్తు ఫారాలు ఒక రోజు ముందుగానే చేరవేశార లేదా, గ్రామంలో రెవెన్యు సదస్సును సద్వినియోగం చేసుకోవాలని టామ్ టామ్ చేశారా అని పంచాయతీ కార్యదర్శిని ప్రశ్నించారు. షెడ్యూల్ ప్రకారం నిర్వహించనున్న రెవిన్యూ సదస్సులపై ప్రజలకు ముందుగానే ప్రచారం చేయాలని ఆదేశించారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అక్కడే పరిష్కరించదగిన వాటిని రెవెన్యూ సదస్సులోనే పరిష్కరించాలని తహసిల్దార్ ను ఆదేశించారు. నోటీస్ ఇవ్వాల్సిన వాటికి వెంటనే నోటీసులు జారీ చేసి గడువులోగా పరిష్కరించాలని సూచించారు. ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చౌక ధర దుకాణాల్లో రికార్డులు సక్రమంగా నిర్వర్తించాలి. జిల్లాలోని అన్ని చౌకధర దుకాణాల్లో బియ్యం రికార్డులు సక్రమంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బుధవారం వనపర్తి మండలంలోని అంకూర్, పెద్దమందడి మండలంలోని జంగమయ్యపల్లి గ్రామపంచాయతీల్లోని చౌక ధర దుకాణాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. చౌక ధర దుకాణాల్లో స్టాక్ రిజిస్టర్ నిర్వహించకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి చోట ఆన్లైన్ రికార్డుతో పాటు స్టాక్ రిజిస్టర్, ఇతర రికార్డులు తప్పనిసరిగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్డీవోను ఆదేశించారు. బియ్యం ఇచ్చిన రసీదులను లబ్ధిదారులకు ఇవ్వాలని సూచించారు. సన్న బియ్యం లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. సన్న బియ్యం బాగుందా? ఇదే బియ్యం తింటున్నారా అని అడిగి తెలుసుకున్నారు. చౌక ధర దుకాణాల్లో ఇస్తున్న సన్న బియ్యం బాగుందని దీనినే తింటున్నామని లబ్ధిదారులు కలెక్టర్ కు వివరించారు. ఆర్డిఓ సుబ్రహ్మణ్యం, వనపర్తి తహసిల్దార్ రమేష్ రెడ్డి, పంచాయత్ సెక్రటరీ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## జూనియర్ కళాశాలను సందర్శించి పరిశీలించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

- పట్టింపు లేని అధికారులపై ఆగ్రహం - సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచన
- నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరిక





**వనపర్తి ప్రతినిధి, జూన్ 5 (సాక్ష్యం)** వనపర్తి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను బుధవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కళాశాల అధ్యాపకులతో మాట్లాడి అక్కడ ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కళాశాల పూర్తిగా శిథిలావస్థకు చేరిందనీ, తరగతి గదులు, మరుగుదొడ్లు, ల్యాబ్ గదులు, కంప్యూటర్ ల్యాబ్ గదులు, పూర్తిగా శిథిలమైపోయాయని, నీటి వసతి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మౌలిక వసతులు కల్పిస్తే నూతన భవనాలు నిర్మించే వరకు విద్యాభ్యాసాన్ని ఇక్కడే కొనసాగిస్తామని అధ్యాపకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే వారం రోజుల్లో కళాశాలలోని ప్రతి సమస్యను పరిష్కరించాలని కావలసిన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. మార్చి 2వ తేదీన ఇక్కడ అధునాతన హంగులతో నూతన విద్యాలయాల నిర్మాణానికి రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారని అతి త్వరలోనే ఇందుకు సంబంధించిన పనులు చేపట్టబోతున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వినోద్ కుమార్ రెడ్డి, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చీర్ల చందర్, మున్సిపల్ శాఖ డిఈ, ఎ ఈ, కళాశాల అధ్యాపకులు, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకుమద్దత్తుగా వెళ్తారన్నముందస్తు సమాచారంతో అఖిలపక్ష నాయకుల ముందస్తు అరెస్టులు

**(గద్వాల డివిజన్) జూన్ 5 (సాక్ష్యం)** జోగులంబా గద్వాల జిల్లా రాజోలి మండల పరిధిలోని పెద్ద ధన్వాడ గ్రామంలో అక్రమంగా నిర్మిస్తున్న విషపూరితమైన ఇథ నాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా గత సంవత్సర కాలంగా ప్రజలుపోరాడుతున్న సంగతి తెలిసిందే. అన్ని పార్టీల నాయకులు ప్రజా సంఘాలు అఖిలపక్ష కమిటీ తీవ్రంగా ఈ ఫ్యాక్టరీ నిర్మానాన్ని వ్యతిరేకిస్తూపోరాటాలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇదిలా ఉండగా సోమవారం రాత్రి పెద్ద సంఖ్యలో జనం తో పాటు భారీ యంత్రాలను ఇతనాలు కంపెనీ యాజమాన్యం నిర్మాణ స్థలానికి పంపి ఫ్యాక్టరీ నిర్మించడానికిపూనుకున్నది. దీన్ని వ్యతిరేకిస్తూ నిన్న మంగళవారం ఆయా గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున నిరసన తెలియజేశారు. ఈరోజు బుధవారం కూడా గ్రామాలన్నీ కదిలి నిరసనతెలియజేస్తున్నాయని,వాటికి మద్దతుగా ప్రజా సంఘాల నాయకులు అఖిల పక్ష నాయకులు వెళ్లనున్నారన్న సమాచారంతోపోలీసు యంత్రాంగం బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేశారు. గద్వాలలో బిఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కురవ పల్లెయ్యను రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డివెంకటరాములను అరెస్టు చేయటం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో ప్రజల ఉద్యమాన్ని ఆపలేరని ,గతంలో ప్రభుత్వము ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఈ ప్రాంతంలో పెద్ద ధన్వాడలోనిర్మిస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీని 12 గ్రామాల ప్రజలు తీవ్రంగావ్యతిరేకిస్తున్న విషయాన్ని ప్రభుత్వము పరిగణనలోకి తీసుకొని మొత్తంజిల్లాయంత్రాంగము కలగజేసుకొని ఈ ప్రాంతంలోవిషపూరితమైన ఫ్యాక్టరీనినిర్మించకుండగా చూడాలని కోరారు. ప్రజల తీవ్రనిరసననుతెలియజేస్తూ ఉన్న ఫ్యాక్టరీయాజమాన్యం వైపు అధికార యంత్రాంగంఉండటం బాధాకరమని ఇప్పటికైనా మందిమార్బలంతోనిర్మిస్తున్న ఫ్యాక్టరీ నీ వెంటనే విరమించుకోనేటట్టు ప్రభుత్వము చొరవ తీసుకొని ఫ్యాక్టరీఅనుమతిని రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు

## రాజోలి మండల రైతులపైరౌడీయిజం దారుణం

- రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ ఆంజనేయ గౌడ్

**(గద్వాల డివిజన్) జూన్ 5 (సాక్ష్యం)** అధికార పార్టీ ముఖ్య నేతల అండతోనేఇథనాల్ ఫ్యాక్టరీ యాజమాన్యముఅరాచకం చేస్తున్నదనిపోలీసులు అదుపులోకితీసుకున్నరైతులను వెంటనే విడుదల చేయాలని,రైతులపోరాటానికి అన్ని వర్గాలు అండగా నిలవాలనిరాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మాజీ ఛైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఆయన ప్రెస్ నోట్ విడుదల చేశారు. గద్వాల జిల్లా రాజోలి మండల పరిధిలోని పెద్ద ధన్వాడలో ఇథనాల్ ఫ్యాక్టరీఏర్పాటుకు వ్యతిరేకంగా మండలంలోని రైతాంగం మొత్తం పోరాడుతున్నా, యాజమాన్యం యధేచ్ఛగా పనులను మొదలుపెట్టడం వెనక అధికార పార్టీ పెద్దల అండదండలే కారణమని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మాజీ ఛైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ ఆరోపించారు. రైతుల ఆవేదనను ఇప్పటికైనాప్రభుత్వం పరిగణనలోకి తీసుకొని, తక్షణమే ఇథనాల్ ఫ్యాక్టరీ రద్దు పై స్పష్టమైన అధికారికఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. రైతులతోచెలగాటమాడి లగచర్లలో చేతులుకాల్చుకున్నా రేవంత్ సర్కార్ లో మార్పు రాకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా రైతుల పట్ల కాంగ్రెస్ సర్కార్ తన వైఖరి మార్చుకోవాలని, నేడు పోలీసులు అదుపులోకి తీసుకున్న రైతులను వెంటనేవిడుదలచేయాలని," ైతులమనోభావాలను గాయపరిచిన ఇథనాల్ ఫ్యాక్టరీ యాజమాన్యం పై కేసులు నమోదు చేయాలనిడిమాండ్ చేశారు. రాజోలి మండల రైతులకు నడిగడ్డలోని అన్ని వర్గాలు అండగా నిలవాలని ఆంజనేయ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

## కొండేరు గ్రాములో భూభారతి సదస్సు కార్యక్రమం

భూభారతి కార్యక్రమాన్నికి సహకరించిన సోమనాద్రి



**అలంపూర్ డివిజన్ జూన్ 5 (సాక్ష్యం)** అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం కొండేరు గ్రామములో భూభారతి సదస్సు నిర్వహణలో పాల్గొన్నవారు అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప,రెవెన్యూ ఇన్చార్జ్ నందిని బుధవారం పాల్గొనడంతో ఎర్రవల్లి మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సోమనాద్రి భూభారతి సదస్సు కార్యక్రమానికి అన్ని విధాలుగా ఉండి సహకరించడం జరిగింది. భూభారతి సదస్సులో రెవెన్యూ ఇంచార్జి నందిని మాట్లాడుతూ.. గ్రామలో ఉన్న రైతుల భూసమస్యలు ఏవి అయితేఉన్నాయో త్వరలోనే అన్ని పరిష్కరం అవుతాయి అని ప్రజలకు, రైతులకు హామీ ఇచ్చారు ప్రభుత్వం ద్వారా నిర్వహించిన ఈ భూభారతి సదస్సును కచ్చితంగా ప్రతి రైతు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## పోలీసులు ప్రైవేట్ సైన్యం నిర్బంధంలో పెద్దధన్వాడ తదితర గ్రామాలు

- జీవ మనుగడకు ముప్పు వాటిల్లే ఇథనాల్ కంపెనీని వెంటనే రద్దు చేయాలని గ్రామ ప్రజలు డిమాండ్



**గద్వాల జూన్ 5 (సాక్ష్యం)** తెలంగాణ ప్రజా ఫ్రంట్ కో కన్వీనర్ శంకర ప్రభాకర్ మాట్లాడుతూ.. జీవమనగడకు ముప్పు కలుగజేసే పెద్ద ధన్వాడలో నిర్మించబోయే ఇథనాల్ కంపెనీని గత కొంతకాలంగా ప్రజలు వ్యతిరేకిస్తుపోరాటాలు చేస్తున్నారు. కంపెనీ నిర్మాణాన్ని విరమించుకోవాలని గతంలో ప్రజలు రిలే నిరహార దీక్షలు పోరాటం చేస్తు పైఅధికారుల ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ కంపెనీని రద్దు కై పార్టీ పెద్దలతో మాట్లాడతానని హామీ ఇచ్చి దీక్షలు విరమింప చేశారు. కానీ నమ్మించి మోసం చేసి మళ్లీ రాత్రికి రాత్రే టిప్పర్లు కంటైనర్లు వచ్చి నిర్మాణం పును కోవడం వెనుక పెద్దల హస్తం ఉందని ప్రజలు వ్యాపోతున్నారు. ఇక్కడ పోలీసులు ప్రైవేట్ సైన్యాన్ని తీసుకొచ్చి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తు కంపెనీ పనులు కొనసాగిస్తున్నారు. కంపెనీ వస్తే పంటలు భూసారం జీవ మనుగడ మొత్తానికి ముప్పు వాటిల్లే కంపెనీని రద్దు చేయాలని పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు స్థలానికి చేరుకొని నిరసన వ్యక్తం చేశారు. వారిని పోలీసులు ప్రైవేట్ సైన్యం వారిపై విచక్షణారహితంగాలాఠీ చార్జి చేయడం సిగ్గుచేటు. గ్రామాల్లోకి కొత్తవారిని గ్రామ ప్రజలను వారి యొక్క పనులకు కూడా పోనీయకుండా ఆటంకాన్ని కలిగిస్తూ ఇబ్బందికి గురి చేస్తావున్నారు ప్రజల కావలసినటువంటి కనీస అవసరతలు తీర్చకుండా కార్పొరేట్ శక్తులకు వత్తాస్ పలకడం సిగ్గుచేటు ప్రజలకు మాత్రం వారి ముందు కంపెనీరద్దు చేసే దిశగా ప్రభుత్వంతో మాట్లాడతా రద్దు చేద్దామని చెప్పి మరి అంతర్గతంగా వాళ్లతో కుమ్మక్కవడం సిగ్గుచేటు అక్కడజరుగుతున్నటువంటి పోరాటానికి మద్దతుగా ప్రజాసంఘాల నాయకులు రాజకీయ పార్టీలు మద్దతు తెలియజేయగా వారిని తెల్లవారుజామున అరెస్టు చేయడం అనేది సిగ్గుచేటు వారిని వెంటనే విడుదల చేయాలి గ్రామాల్లో ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడంపై స్థానిక ప్రతిపక్ష పాలకపక్ష ఎమ్మెల్యేల బాధ్యత పోయించాల్సి ఉంటుందని తెలియజేస్తూ పహారాగా ఉన్న పోలీస్ సైన్యం వెంటనే వెనక్కి రావాలి అక్కడ కంపెనీ నిర్మాణం కొరకు ఉపయోగిస్తున్న సామాగ్రిని వెంటనే తొలగించి కంపెనీని రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటాలు చవిచూడాల్సి వస్తుందని తెలియజేస్తు. కార్యక్రమం లో తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నాగన్న,తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఉమ్మడి జిల్లా సహాయ కార్యదర్శి రత్నం,రాజు తదితరులు పాల్గొన్నారు.

## భూసమస్యలను పరిష్కరించేందుకే రెవెన్యూ సదస్సులు






**మహబూబ్ నగర్ జూన్ 5 (సాక్ష్యం)** భూభారతి ద్వారా అన్ని మండలాల, గ్రామాల్లో ఈ నెల 20 వరకు భూసమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. బుధవారం కోయిల్ కొండ మండలం చంద్రాస్ పల్లి గ్రామం లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో జిల్లా కలెక్టర్ పాల్గొని భూ సమస్యలపై దరఖాస్తులను పరిశీలించారు. రైతులు భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో పాల్గొనేలా అవగాహన కలిగించాలని అన్నారు. గ్రామ రెవెన్యూ సదస్సులు షెడ్యూల్ గురించి విస్తృతంగా గ్రామాల్లో తెలియ చేయాలని కలెక్టర్ సూచించారు. రైతులు, ప్రజలు భూ సమస్యలను పరిష్కారం చేసేందుకు గ్రామాల్లో నిర్వహించే భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో పాల్గొని దరఖాస్తులు అంద చేయాలని సూచించారు. రెవెన్యూ సదస్సులో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి దరఖాస్తు దారులకు ఏ విధంగా దరఖాస్తు పూరించాలి సూచనలు,సలహాలు అంద చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో స్వీకరించిన దరఖాస్తులు నిర్దేశిత గడువు లోగా పరిష్కారం చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అనంతరం చంద్రాస్ పల్లి గ్రామంలో పల్లె దవాఖాన ను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. పల్లె దవాఖాన లో పరిధిలో ఎన్ని గ్రామాలు ఉన్నవి అని డాక్టర్, సిబ్బందిని అడిగారు. వారు ఐదు గ్రామాలు ఉన్నాయని తెలిపారు. గర్భిణీ లు ఎంత మంది నమోదు అయ్యారు, ఎంత మంది డెలివరీ కి ఉన్నారు అని కలెక్టర్ వైద్య సిబ్బందిని అడిగారు 33 మంది డెలివరీ ఉన్నారు. హై రిస్క్ కేసులు ఎన్ని ఉన్నాయి అని అడగగా 8 హై రిస్క్ కేసులు ఉన్నాయని కలెక్టర్ కు తెలిపారు. అన్ని డెలివరీలు పక్కాగా డేటా సిద్ధంగా ఉంచాలని అన్నారు మే నెలలో ఎన్ని డెలివరీలో అయ్యాయి మే నెలలో 7 డెలివరీలు జరిగాయని తెలిపారు. గర్భిణీ మహిళలు, మాతా శిశు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మాతా,శిశు సంరక్షణ,గర్భిణీ స్త్రీల చెకప్, హై రిస్క్ కేసుల చికిత్స తదితర అంశాలపై వారికి అవగాహన కలిగించాలి అన్నారు అదే విధంగా రక్త హీనత ఉన్న మహిళలకు కూడా ప్రత్యేక శ్రద్ధ కనపరచి చికిత్స అందించాలని అన్నారు. చిన్నపిల్లలకు టీకా లు వేసే కార్యక్రమం సక్రమంగా నిర్వహించాలి. డయాబెటిస్ పేషెంట్స్ ఎంతమంది ఉన్నారని అడిగింది డయాబెటి పేషెంట్స్ 78 మంది ఉన్నారు బీపీ పేషెంట్స్ 101 ఉన్నారు అని ఇంకా ఏమైనా ఇబ్బంది ఉందా మందుల కొరత ఏమైనా ఉందా అని తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ తో పాటు తహశీల్దార్, రెవెన్యూ, వైద్య సిబ్బంది ఉన్నారు.

## ముద్దచర్మ వ్యాధి టీకాను సద్వినియోగం చేసుకోవాలి







**(గద్వాల డివిజన్) జూన్ 5 (సాక్ష్యం)** పశువుల లో వచ్చే ముద్దచర్మ వ్యాది నివారణకు ప్రభుత్వం ఉచితంగా టీకాలను అందిస్తునందున ఈ అవకాశాన్ని పశువులు గల రైతులు ఉపసయోగించుకోవాలని పశువైద్యాధికారిని ఉష తెలిపారు. ఇందులో భాగంగా బుధవారం పెద్దపల్లి పాలవాయి గ్రామాలలో పశువులకు టీకాలు వేసినట్టు ఆమె తెలిపారు. ఆ కార్యక్రమం ఈ నెల 25వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాలలో కొనసాగుతుందని పశువులు గల రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. పాల్వాయి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది గోవర్ధన్ రాముడు మధు మరియు రైతులు పాల్గొన్నారు.

## ఇథనాల్ ఫ్యాక్టరీ యాజమాన్యంపై రైతుల ఆగ్రహం

- ఫ్యాక్టరీ సామాగ్రి ధ్వంసం, కూలీల షెడ్లకు నిప్పు
- పలు జేసిబిలపై రాళ్ళతో దాడి - పెద్దసంఖ్యలో మోహరించి పోలీసులు





**(గద్వాల డివిజన్) జూన్ 5 (సాక్ష్యం)** తమ గ్రామ పరిసరాలలో ప్రాణాంతకమైన ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణంపై ఆగ్రహంతో ఊగిపోయిన ప్రజలు రైతులు విద్వాంసం సృష్టించిన సంఘటన జోగులంబా గద్వాల జిల్లా రాజోలి మండల పరిధిలోని పెద్ద ధన్వాడ గ్రామం వేదికైంది. వివరాలు ఇలా ఉన్నాయి. గత సంవత్సరంలో రాజోలి మండల పరిధిలోని పెద్ద ధన్వాడ గ్రామ పరిధిలో ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. యాజమాన్యం పనులు మొదలుపెట్టగా ఆ గ్రామానికి చుట్టూ ఉన్న గ్రామాల ప్రజలు ఫ్యాక్టరీ వల్ల కలిగే దుష్పరిణామాలు తెలుసుకొని ఫ్యాక్టరీ ఏర్పాటు చేయవద్దని ప్రభుత్వానికి అధికారులకు విన్నవించారు. అనంతరం నిరసనలు ధర్నాలు చేస్తూ తమ నిరసన వ్యక్తం చేయడంతో పనులను ఫ్యాక్టరీ యాజమాన్యం ఆపివేశారు. కొంతకాలం నిశ్శబ్దంగా ఉన్న యాజమాన్యం గత సోమవారం రాత్రి భారి వాహనాలు పెద్ద సంఖ్యలో కూలీలతో తిరిగి ఫ్యాక్టరీ ఏర్పాటుకు సన్నాహాలు మొదలుపెట్టారు. ఈవిషయం ప్రజలకు తెలియడంతో బుధవారం పెద్ద సంఖ్యలో జనం తరలి వచ్చారు. ఫ్యాక్టరీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ ధర్నా నిర్వహించారు. పోలీసులు పెద్దసంఖ్యలో ఉన్నప్పటికీ ప్రజలను నిలువరించలేక పోయారు. ఈ సందర్భంగా ప్రజలకు పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. ఆగ్రహాc చెందిన రైతులు యాజమాన్యం పంపిన సిబ్బందిని కూలీలను తరిమి వేశారు. కూలీలా షెడ్లకు నిప్పంటించారు. పలు జేసిబి లను రాళ్ళతో దాడిచేసి పాక్షికంగా ద్వంసం చేశారు. దీంతో పెద్ద ధన్వాడ పరిసరప్రాంతాలలో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. పలువురు ఆందోళనా కారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నాట్టు సమాచారం. ఫ్యాక్టరీ నిర్మాణ ప్రాంతంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నారు.



## విరాట్ కోహ్లీ భావోద్వేగంతో పోస్ట్..!!

ఐపీఎల్ కప్ కొట్టాలన్న %=జదీ% కల ఎట్టకేలకు నెరవేరింది. మ్యాచ్ చివరి ఓవర్ సమయంలోనే భావోద్వేగానికి లోనైన విరాట్ కోహ్లీ కన్నీళ్లు పెట్టుకోవడాన్ని ఎవరూ మరిచిపోరు. ఆర్సీబీ తొలి ఐపీఎల్ ట్రోఫీ నెగ్గిన తర్వాత, విరాట్ కోహ్లీ తన భావోద్వేగాలను సోషల్ మీడియా ద్వారా షేర్ చేసుకున్నాడు. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో %=జదీ% ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న విజయాన్ని సాధించగా, అందరి దృష్టి విరాట్ కోహ్లీ మీదే పడింది. ఆ సమయంలో కోహ్లీ కళ్ళలో నీళ్లు వచ్చేశాయి. ఎన్నో ఏళ్ల పోరాటం, కప్ సాధించాలన్న తాపత్రయంతో జెర్సీ నెంబర్ 18 వీరుడు 18వ సీజన్ విజేతగా నిలిచాడు. విరాట్ కోహ్లీ తన జట్టుతో కలిసి ఐపీఎల్ ట్రోఫీని అందుకున్న ఫోటోలను షేర్ చేసుకున్నాడు. "ఈ జట్టు నా కలను సాకారం చేసింది. నా జీవితంలో ఎప్పటికీ మరచిపోలేని సీజన్ ఇది. గత రెండున్నర నెలలు మేం చాలా ఆనందంగా గడిపాం. కష్టకాలంలో అభిమానులు ఆర్సీబీ టీం వెంటే ఉన్నారు. ఈ ఐపీఎల్ సీజన్ అన్ని సంవత్సరాల నిరాశ, బాధకు చెక్ పెట్టింది. జట్టు కోసం చేయాల్సిందంతా చేశాం. ప్రతి ఒక్కరూ ఎంతగానో కష్టపడి తమ వంతు ప్రయత్నం చేశారు. %ఖాూ% ట్రోఫీ విషయానికొస్తే 18 సంవత్సరాలు వేచి ఉన్నాం. ఇంతకాలం తరువాత సాధించిన విజయం గొప్పది, ఎంతో విలువైనదే. ఈ క్షణం కోసం వేచి ఉన్నందుకు అమూల్యమైన ఫలితం వచ్చింది' ఫైనల్ మ్యాచ్‌లోనూ ఆర్సీబీ నుంచి టాప్ స్కోరర్ కోహ్లీనే. కప్పు కోసం ఫైనల్లోనూ బ్యాటింగ్ బారాన్ని మోశాడు కింగ్ కోహ్లీ.టీమిండియా కోసం ఎలాగైతే పరుగుల వరద పారించాడో, ఆర్సీబీ కోసం సైతం కోహ్లీ అదే రేంజ్‌లో చెమటోడ్చాడు. తనను నమ్ముకున్న జట్టు కోసం ఎన్నో ఏళ్లుగా పోరాటం చేశాడు. చివరగా 18వ సీజన్లో ఆర్సీబీకి కప్పు సాధించాడు అనడంలో ఏ సందేహం లేదు. జెర్సీ నెంబర్ 18 కాగా, యాధృచ్చికంగా ఐపీల్ 18వ సీజన్లో ఆర్సీబీ తొలి కప్ నెగ్గింది. తేదీ పరంగా చూసినా నెంబర్లు కలిపితే 18 రావడం కోహ్లీకి కలిసొస్తుందన్నారు.

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు చివరకు %ఖాూ% ట్రోఫీని అందుకుంది. తన భర్త విరాట్ కోహ్లీ 18 ఏళ్లపాటు ఈ కప్ కోసం ఎదురుచూశాడు. దాంతో అనుష్క శర్మ సైతం ఆర్సీబీ విజయాన్ని సెలబ్రేట్ చేసుకుంది. %=జదీ% పంజాబ్ కింగ్స్‌ను ఓడించి %ఖాూ% ట్రోఫీని గెలుచుకోగా అనుష్క శర్మ సైతం భావోద్వేగాలకు లోనయ్యారు. భర్త కోహ్లీని హగ్ చేసుకుని నువ్వు సాధించావ్, నీ కల నెరవేరింది అన్నట్లుగా ట్రీట్ చేసింది.ఆర్సీబీ ఐపీఎల్ ట్రోఫీ సంబరాలను బెంగళూరులో నేడు ఘనంగా నిర్వహిస్తున్నారు. మధ్యాహ్నం 3.30 గంటలకు ఆర్సీబీ జట్టు విజయయాత్ర ప్రారంభం కానుంది. అసెంబ్లీ నుంచి నగరంలోని చిన్నస్వామి స్టేడియం వరకు ఆర్సీబీ విక్టరీ పరేడ్ కు ప్లాన్ చేశారు.



## ప్రజలంతా క్షమించండి


### బెంగళూరు తొక్కిసలాట ఘటనపై స్పందించిన కర్ణాటక డీసీఎం

బెంగళరూలులో జరగబోయే ఆర్సీబీ విజయోత్సవ కార్యక్రమంలో జరిగిన తొక్కిసలాట తీవ్ర విషాదం నింపింది. దాదాపు పది మంది ప్రజలు ఈ దుర్ఘటనలో మృతి చెందారు. 50 మందికిపైగా గాయపడినట్టు సమాచారం అందుతోంది. చిన్నస్వామి స్టేడియం పరిసర ప్రాంతాలు పూర్తిగా ప్యాక్ అయిపోయాయి. గాయపడిన వాళ్లను ఆసుపత్రికి తరలించేందుకు కూడా కష్టమైపోయింది. ఇసుకవేస్తే రాలనంతగా జనం అక్కడ గుమిగూడారు. వారిని కంట్రోల్ చేయడంలో పోలీసులు పూర్తిగా విఫలమయ్యారు. దుర్ఘటన చాలా దురదృష్టకరమని కర్ణాటక డీసీఎం డికె శివకుమార్ అన్నారు. సరైన ఏర్పాట్లు చేసినప్పటికీ భారీ సంఖ్యలో వచ్చిన అభిమానులను కంట్రోల్ చేయలేకపోయినట్టు పేర్కొన్నారు. ఆయన ఇంకా ఏమన్నారంటే "ఆర్‌సిబి విజయం పట్ల చాలా గర్వంగా ఉంది. ఇది 18 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం. తొక్కిసలాట దురదృష్టకరం. జనం భారీగా తరలి వచ్చారు. వారిని కంట్రోల్ చేయడంలో కష్టం. బెంగళూరు, కర్ణాటక ప్రజలందరికీ నేను క్షమాపణలు కోరుతున్నాను, మేము ఊరేగింపు నిర్వహించాలనుకున్నాం. కానీ జనం సందోహం కంట్రోల్ తప్పింది. " అని అన్నారు. చిన్నస్వామి స్టేడియం వెలుపల జరిగిన తొక్కిసలాటపై కాంగ్రెస్‌ను లక్ష్యంగా చేసుకుంది బిజెపి . అమిత్ మాల్వియ మాట్లాడుతూ, "ఈ హృదయ విదారక ఘటనను నివారించవచ్చు. రాష్ట్ర ప్రభుత్వానికి పరిపాలనా దృష్టి లేకపోవడం, జనాన్ని నియంత్రించడంలో వైఫల్యం కోలుకోలేని నష్టాన్ని కలిగించాయి. ఈ ఘటనకు బాధ్యత వహించాలి. ప్రమాదవశాత్తు కాదు, నిర్లక్ష్యం వల్లే ప్రాణాలు కోల్పోయారు." అని మండిపడ్డారు.



## పటిదార్‌కు అదిరిపోయే గిఫ్ట్ ఇచ్చిన విరాట్ కోహ్లీ!

17 ఏళ్ల నిరీక్షణ తర్వాత.. ఫైనల్‌గా 18వ సీజన్‌లో ఆర్సీబీ తొలి ఐపీఎల్ ట్రోఫీని గెలిచింది. ఐపీఎల్ 2025లో భాగంగా మంగళవారం పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆర్సీబీ 6 పరుగుల తేడాతో విజయం సాధించింది. మ్యాచ్ తర్వాత ఆర్సీబీ ఆటగాళ్లు ముఖ్యంగా విరాట్ కోహ్లీ తీవ్ర భావోద్వేగాలకు గురయ్యారు. కోహ్లీ అయితే చివరి ఓవర్‌లో కన్నీళ్లు పెట్టుకున్నాడు. 18 ఏళ్లుకే అదే టీమ్‌కు ఆడుతూ.. 17 ఏళ్లుగా ట్రోఫీ లేదనే విమర్శలు ఎదుర్కొంటూ కూడా ఆర్సీబీలోనే కొనసాగి.. ఇప్పుడు 18వ ఎడిషన్‌లో ట్రోఫీ గెలవడంతో కోహ్లీ చాలా ఎమోషనల్ అయ్యాడు.ఆర్సీబీకి కోహ్లీనే చాలా కాలం కెప్టెన్‌గా ఉన్నాడు, అతనితో పాటు చాలా మంది ఆర్సీబీకి కెప్టెన్సీ చేశారు. కానీ, ఏ ఒక్కరు కూడా ఆర్సీబీకి కప్పు అందించలేకపోయారు. కానీ, ఒక్కడు ఒకే ఒక్కడు.. యంగ్ కెప్టెనగా వచ్చి, కెప్టెన్సీ చేసిన తొలి సీజన్‌లోనే జట్టును అద్భుతంగా నడిపించి.. ఆర్సీబీకి తొలి ఐపీఎల్ ట్రోఫీని అందించాడు. ఆర్సీబీ సాధించిన ఈ విజయంలో కెప్టెన్ రజత్ పటిదార్ కీలక పాత్ర పోషించాడు. అందుకే ఆ జట్టుకు పెద్ద దిక్కైన విరాట్ కోహ్లీ.. తన కలను నిజం చేసిన తన కెప్టెన్‌కు ఒక అరుదైన బహుమతిని ఇచ్చాడు. తన బ్యాట్‌ను తానే స్వయంగా రజత్‌కు ఇచ్చాడు.ఇప్పటి వరకు



ఎవరైనా అడిగితేనే తన బ్యాట్‌ను ఇచ్చిన కోహ్లీ.. తొలిసారి తానే స్వయంగా పటిదార్‌కు తన బ్యాట్‌ను గిఫ్ట్‌గా ఇచ్చాడు. కోహ్లీ ఇచ్చిన సర్‌ప్రైజ్ గిఫ్ట్‌కు రజత్ ఫిదా అయిపోయాడు. కోహ్లీ బ్యాట్‌ను ముద్దాడుతూ.. తన సంతోషాన్ని వ్యక్తం చేశాడు. ప్రస్తుతం సోషల్ మీడియా మొత్తం ఆర్సీబీ సెలబ్రేషన్స్‌తో నిండిపోయింది. ఇప్పుడు అందులో కోహ్లీ రజత్‌కు బ్యా గిఫ్ట్‌కు ఇచ్చిన వీడియో కూడా చేరిపోయింది.

## జితేశ్ శర్మ మైండ్ బ్లోయింగ్ షాట్

8 ఏళ్ల తరువాత రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కల నెరవేరింది. ఫైనల్ పోరులో పంజాబ్ కింగ్స్‌పై ఆరు పరుగులతో విజయం సాధించి.. తొలిసారి ఐపీఎల్ ట్రోఫీని ముద్దాడింది. ఈ మ్యాచ్ టాస్ గెలిచి పంజాబ్ బౌలింగ్ ఎంచుకుంది. ముందుగా బ్యాటింగ్ చేసిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు.. 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 190 పరుగులు చేసింది. విరాట్ కోహ్లీ 43 పరుగులు చేయగా.. రజత్ పటీదార్ 26, లివింగ్‌స్టోన్ 25, జితేష్ శర్మ 24 పరుగులు చేశారు. జితేష్ శర్మ ఆడిన షాట్స్ మ్యాచ్‌కే హైలెట్‌గా నిలిచాయి. ఆడిన పది బంతుల్లో రెండు సిక్సర్లు, రెండు ఫోర్ల సాయంతో 24 రన్స్ చేసి.. కీ రోల్ ప్లే చేశాడు. జేమీసన్ బౌలింగ్‌లో కీపర్ వెనుక షాట్ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. చప్పగా సాగుతున్న ఆర్సీబీ ఇన్నింగ్స్‌లో 17వ ఓవర్ స్వరూపాన్ని మార్చేసింది. కైల్ జేమీసన్ 17వ ఓవర్ వేయడానికి వచ్చాడు. ఆ సమయంలో జితేష్ శర్మ స్ట్రైక్‌లో ఉన్నాడు. జేమీసన్ మొదటి బంతిని మంచి లెంగ్త్‌లో బౌలింగ్ చేశాడు. అయితే ఈ బంతిలో జితేష్ శర్మ డిఫరెంట్ షాట్ కొట్టాడు. లగాన్ స్టైల్ వికెట్ కీపర్ తలపై సిక్స్ కొట్టాడు. ఈ షాట్ చూసి కామెంట్రీ బాక్స్‌లో ఉన్న ఏబీ డివిలియర్స్ కూడా షాక్ అయ్యాడు. ఈ సిక్స్ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆ తరువాతి బంతిని కూడా జితేష్ శర్మ సిక్సర్‌గా మలిచాడు. ఇదే ఓవర్‌లో లివింగ్‌స్టోన్ కూడా ఓ సిక్సర్ బాదడంతో మొత్తం 23 పరుగులు వచ్చాయి. అయితే 18వ ఓవర్‌లో వైషాక్ కేవలం 5 పరుగులే ఇవ్వగా.. 19వ ఓవర్‌లో అజ్మతుల్లా 14 రన్స్ ఇచ్చాడు. ఇక చివరి ఓవర్ అర్షదీప్ సింగ్ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. మూడు వికెట్లు తీసి.. కేవలం మూడు పరుగులు ఇచ్చాడు. దీంతో కచ్చితంగా 200 పరుగులు దాటుతుందని అనుకున్న పంజాబ్ స్కోరు.. 190 రన్స్ వద్దే ఆగిపోయింది. ఇదే పిచ్‌లో ముంబైపై 200 పైగా లక్ష్యాన్ని ఛేదించిన పంజాబ్ ముందు ఈ టార్గెట్ సరిపోతుందా అని ఆర్‌సీబీ ఫ్యాన్స్ కంగారు పడ్డారు. అందుకే తగ్గట్లే పంజాబ్ ఇన్నింగ్స్ కూడా ఆరంభంలోనే దూకుడుగా సాగింది. అయితే వరుస విరామల్లో వికెట్లు కోల్పోవడం.. సాధించాల్సిన రన్‌రేట్ పెరిగిపోవడం.. ఆర్‌సీబీ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో పంజాబ్ ఓటమి వైపు పయనించింది. చివర్లో సుశాంక్ సింగ్ 30 బంతుల్లో 61 పరుగులతో దూకుడుగా ఆడినా ప్రయోజనం లేకపోయింది. చివరికి ఆరు పరుగులతో ఓటమిపాలైంది. ఆర్‌సీబీ విజయంతో 18 ఏళ్లుగా ట్రోఫీ కోసం ఎదురుచూస్తున్న ఫ్యాన్స్ సంబరాలు ఒక్కసారిగా అంబరాన్ని అంటాయి.



## నిశ్చితార్థం చేసుకున్న కుల్దీప్ యాదవ్

టీమ్‌ఇండియా స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ త్వరలో ఓ ఇంటివాడు కానున్నాడు. బుధవారం తన చిన్ననాటి మిత్రురాలు వన్షికతో కుల్దీప్ ఎంగేజ్మెంట్ జరిగింది. లఖ్‌నవూలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో ఈ ఈవెంట్ జరిగింది. కుటుంబ సభ్యులు, అతికొద్ది మంది సన్నిహితుల సమక్షంలో ఉంగరాలు మార్చుకున్నారు.కాగా, ఈ వేడుకకు ఆల్‌రౌండర్ రింకూ సింగ్ కూడా హాజరయ్యాడు. దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అతడికి క్రికెటర్లు, సెలబ్రిటీలు, ఫ్యాన్స్ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. కాన్పూర్‌కు చెందిన వన్షిక, కుల్దీప్‌కు చిన్నానాటి మిత్రురాలు అని తెలిసింది. ఈమె గురించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉన్నాయి.

## చరిత్ర సృష్టించిన కృనాల్ పాండ్యా!


రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) స్టార్ ఆల్‌రౌండర్ కృనాల్ పాండ్యా చరిత్ర సృష్టించాడు. 18 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో ఫైనల్స్‌లో రెండు సార్లు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్న ఏకైక ప్లేయర్‌గా నిలిచాడు. మరే ఆటగాడు ఈ ఫీట్ సాధించలేదు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా పంజాబ్ కింగ్స్‌తో మంగళవారం జరిగిన ఫైనల్లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ విజయంతో 18 ఏళ్ల టైటిల్ నిరీక్షణకు తెరదించింది. ఈ కీలక ఫైనల్లో కృనాల్ పాండ్యా (2/17) అసాధారణ బౌలింగ్ ప్రదర్శనతో ఆర్‌సీబీ విజయంలో కీలక పాత్ర పోషించాడు. దాంతో అతనికి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. కృనాల్ పాండ్యాకు ఇది నాలుగో ఐపీఎల్ టైటిల్. గతంలో అతను ముంబై ఇండియన్స్ తరఫున మూడు టైటిల్స్ అందుకున్నాడు. 2017, 2019 సీజన్లతో పాటు 2020 సీజన్లలో ముంబై తరఫున కృనాల్ పాండ్యా టైటిల్ అందుకున్నాడు. ఐపీఎల్ 2017 ఫైనల్లో కృనాల్ పాండ్యా(38 బంతుల్లో 47) అసాధారణ బ్యాటింగ్‌తో ముంబై ఇండియన్స్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. 18 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలోనే మరే ఆటగాడు కూడా రెండు ఫైనల్స్‌లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అందుకోలేదు. ఐపీఎల్ 2016లో ముంబై తరఫున అరంగేట్రం చేసిన కృనాల్ పాండ్యా



2021 వరకు ఆ జట్టులో కొనసాగాడు. ఐపీఎల్ 2022 మెగా వేలంలో లక్నో సూపర్ జెయింట్స్‌కు మారిన అతను గతేడాది వరకు ఆ జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. ఐపీఎల్ 2025 మెగా వేలంలో కృనాల్ పాండ్యాను ఆర్‌సీబీ రూ. 5.75 కోట్లకు కొనుగోలు చేసింది. ఈ సీజన్‌లో కృనాల్ పాండ్యా అసాధారణ ప్రదర్శన కనబర్చాడు. బ్యాటింగ్‌లో విఫలమైనా.. బౌలింగ్‌లో దుమ్మురేపాడు. 15 మ్యాచ్‌ల్లో 8.24 ఎకానమీతో 17 వికెట్లు తీసాడు.ఫైనల్లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆర్‌సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 190 పరుగులు చేసింది. విరాట్ కోహ్లీ(35 బంతుల్లో 3 ఫోర్లతో 43) టాప్ స్కోరర్‌గా నిలవగా.. మయాంక్ అగర్వాల్(24), రజత్ పటీదార్(26), లివింగ్ స్టోన్(25), జితేష్ శర్మ(24) పర్వాలేదనిపించారు. పంజాబ్ బౌలర్లలో అర్షదీప్ సింగ్(3/40), కైల్ జెమీసన్(3/48) మూడేసి వికెట్లు తీయగా.. అజ్మతుల్లా ఒమర్జాయ్, విజయ్ కుమార్ వైశాఖ్, యుజ్వేంద్ర చాహల్ తలో వికెట్ తీసారు.అనంతరం 20 ఓవర్లలో పంజాబ్ కింగ్స్ 7 వికెట్లకు 184 పరుగులే చేసి ఓటమిపాలైంది. శశాంక్ సింగ్(29 బంతుల్లో 3 ఫోర్లు, 5 సిక్స్‌లతో 61 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో రాణించినా ఫలితం లేకపోయింది. ఆర్‌సీబీ బౌలర్లలో భువనేశ్వర్ కుమార్(2/38), కృనాల్ పాండ్యా(2/17) రెండేసి వికెట్లు తీయగా.. జోష్ హాజెల్ వుడ్, రొమారియో షెపర్డ్ తలో వికెట్ తీసారు. శ్రేయస్ అయ్యర్(1) వైఫల్యం ఆర్‌సీబీకి కలిసొచ్చింది.

## బౌండరీ లైన్‌లో కళ్లు చెదిరే క్యాచ్..

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 సీజన్‌లో మరోసారి అద్భుతమైన ఫీల్డింగ్ విన్యాసాలు అభిమానులను కట్టిపడేశాయి. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఇంగ్లాండ్ వికెట్ కీపర్-బ్యాటర్ ఫిల్ సాల్ట్, ఈ సీజన్‌లోనే అత్యుత్తమ క్యాచ్‌గా నిలిచిపోయే ఓ అసాధారణమైన క్యాచ్‌ను అందుకుని క్రికెట్ ప్రపంచాన్ని నివ్వెరపరిచాడు. ఈ క్యాచ్ చూసిన అభిమానులకు టీమిండియా స్టార్ ఫీల్డర్ సూర్యకుమార్ యాదవ్ ఫీల్డింగ్ విన్యాసాలు గుర్తుకొచ్చాయి. సహచరుడు సాల్ట్ అద్భుత ప్రతిభకు ఆర్‌సీబీ మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ మైదానంలోనే ఉప్పొంగిపోయి, తనదైన శైలిలో అభినందనలు తెలిపాడు. ఈ కీలక మ్యాచ్‌లో, పంజాబ్ బ్యాటర్ ప్రియాంష్ ఆర్య కొట్టిన బంతి సిక్సర్‌గా వెళుతుందనుకున్న తరుణంలో, డీప్ మిడ్ వికెట్ బౌండరీ లైన్ వద్ద ఫీల్డింగ్ చేస్తున్న ఫిల్ సాల్ట్ చిరుతలా పరిగెత్తుకుంటూ వచ్చాడు. బంతి గమనాన్ని అంచనా వేస్తూ, సరైన సమయంలో గాల్లోకి పక్షిలా ఎగిరి, ఒంటిచేత్తో బంతిని అద్భుతంగా



అందుకున్నాడు. కింద పడే క్రమంలో బౌండరీ లైన్‌ను తాకకుండా తన శరీరాన్ని నియంత్రించుకున్న తీరు వర్ణనాతీతం. మైదానంలోని ఆటగాళ్లు, అంపైర్లు, వ్యాఖ్యాతలతో పాటు స్టేడియంలోని ప్రేక్షకులు కూడా ఈ క్యాచ్ చూసి ఆశ్చర్యపోయారు. కొద్ది క్షణాల పాటు ఏం జరిగిందో తెలియని నిశ్శబ్దం, ఆపై చప్పట్ల హోరుతో స్టేడియం దద్దరిల్లింది.ఫిల్ సాల్ట్ పట్టిన ఈ క్యాచ్, భారత జట్టు మిస్టర్ 360 సూర్యకుమార్ యాదవ్ అద్భుత ఫీల్డింగ్ విన్యాసాలను గుర్తుకు తెచ్చింది. సూర్యకుమార్ యాదవ్ తరచుగా ఇలాంటి అసాధ్యమైన క్యాచ్‌లను అందుకుంటూ, తన అథ్లెటిసిజం, చురుకుదనంతో అభిమానులను మంత్రముగ్ధుల్ని చేస్తుంటాడు. సాల్ట్ కూడా అదే రీతిలో అద్భుతమైన ప్రతిభ కనబరచడంతో, సోషల్ మీడియాలో అభిమానులు "సాల్ట్ రూపంలో మరో సూర్యకుమార్" అంటూ ప్రశంసల వర్షం కురిపించారు. ఈ క్యాచ్‌ను ఐపీఎల్ 2025 సీజన్‌కే అత్యుత్తమ క్యాచ్‌గా చాలా మంది అభివర్ణించారు.సహచరుడు ఫిల్ సాల్ట్ అద్భుత ఫీల్డింగ్‌కు విరాట్ కోహ్లీ తీవ్రంగా ఉత్తేజితుడయ్యాడు. బంతి సాల్ట్ చేతిలో పడిన వెంటనే, కోహ్లీ మైదానంలోనే గట్టిగా అరుస్తూ, పిడికిలి బిగించి తన సంతోషాన్ని వ్యక్తం చేశాడు. సాల్ట్ వద్దకు పరుగెత్తుకెళ్లి, అతడిని అభినందించి, భుజం తట్టాడు. కోహ్లీ ముఖంలో ఉత్సాహం, ఆనందం స్పష్టంగా కనిపించాయి. ఒక మంచి ఫీల్డింగ్ ఎప్పుడూ జట్టులో నూతనోత్తేజాన్ని నింపుతుందని, కోహ్లీ రియాక్షన్ దానికి నిదర్శనమని క్రీడా విశ్లేషకులు పేర్కొన్నారు.

ఈ అద్భుతమైన క్యాచ్ మ్యాచ్ గమనాన్ని మార్చేయడంలో కీలక పాత్ర పోషించడమే కాకుండా, ఐపీఎల్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే ఓ మధురమైన జ్ఞాపకంగా మారింది. ఫిల్ సాల్ట్ ఫీల్డింగ్ నైపుణ్యం, విరాట్ కోహ్లీ సహజమైన ఉత్సాహం ఈ సీజన్‌కు మరింత వన్నె తెచ్చాయి.



## జూన్ 13న వస్తున్న "కట్టప్ప జడ్జిమెంట్"

అపోలో ప్రొడక్షన్స్ పతాకంపై రావూరి వెంకట స్వామి నిర్మాతగా బాహుబలి కట్టప్ప సత్యరాజ్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం "కట్టప్ప జడ్జిమెంట్". తీర్పుగల్ విర్కపడుమ్ తమిళ చిత్రాన్ని తెలుగులో కట్టప్ప జడ్జిమెంట్ పేరుతో తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నారు నిర్మాత వెంకట స్వామి. బాహుబలి కట్టప్ప అంటే తెలుగులో తెలియని ప్రేక్షకులు వుండరు. అంతలాఎడతెగని అనుబంధం ఉంది తెలుగులో సత్యరాజ్ గారికి. సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం యు/ఏ సర్టిఫికెట్ అందుకుంది. జూన్ 13న తెలుగులో విడుదల చేయడానికి నిర్మాత ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రత్యర్థి పాత్రలో మధుసూదనరావు అద్భుతంగా నటించారు. పూర్తి మాస్ ఎలిమెంట్స్ తో రూపొందిన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది అనడంలో సందేహం లేదు. కట్టప్ప ఏ విషయంలో ఎలాంటి జడ్జిమెంట్ ఇచ్చాడో వెండితెరపై చూసి తెలుసుకోండి. ఈ చిత్రానికి ధరన్ దర్శకత్వం వహించారు. మరియు స్మృతి వెంకట్, సత్యరాజ్, హరీష్ ఉత్తమన్ మరియు మధుసూధన్ రావు, రవిప్రసాద్ ప్రధాన పాత్రలు పోషించారు.

# మ్యాడ్ నెస్ మొదలైంది!

### కట్టిపడేస్తున్న ప్రీ-లుక్.. జూన్ 6న ఫస్ట్ లుక్

బన్నీ వాస్ వర్క్స్ తో కలిసి నవతరం నిర్మాణ సంస్థలు సప్త అశ్వ క్రియేటివ్స్



మరియు వైరా ఎంటర్టైన్మెంట్స్ ఒక ఆసక్తికర చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. తాజాగా ఈ చిత్రం నుంచి కట్టిపడేసే ప్రీ-లుక్ పోస్టర్ విడుదలైంది. ఈ పోస్టర్ సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారి, ట్రేడ్ తో పాటు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.

బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్ పై బన్నీ వాస్ తొలిసారిగా సినిమాను సమర్పిస్తుండటం.. ఈ ప్రాజెక్ట్ పై నమ్మకాన్ని మరింత బలపరుస్తోంది. ఈ చిత్ర నిర్మాతలలో ఒకరైన భాను ప్రతాప గతంలో బన్నీ వాస్ తో కలిసి తండేల్ కి పని చేసి, బ్లాక్ బస్టర్ ను అందించారు. ఈ ద్వయం 'ఆయ్', 'సింగిల్' వంటి సినిమాలతో తమ విజయ పరంపరను కొనసాగిస్తూ, ఈ ప్రాజెక్ట్ పై అంచనాలను పెంచుతున్నారు.

'హాయ్ నాన్న' వంటి బ్లాక్ బస్టర్ చిత్రాన్ని అందించిన వైరా ఎంటర్టైన్మెంట్స్ సంస్థ చేతులు కలపడం ఈ ప్రాజెక్ట్ కి అదనపు బలాన్ని చేకూరుస్తుంది.

తాజాగా ఆవిష్కరించబడిన ఆసక్తికరమైన ప్రీ-లుక్ పోస్టర్.. ఉత్సుకతను రేకెత్తించడంతో పాటు, నవ్వులను చిందించేలా ఉంది. ఎరుపు రంగు టోపీలు, నీలిరంగు ముసుగులు ధరించి వరుసగా నిల్చొని ఉన్న కొందరు వ్యక్తులతో కూడిన ఈ పోస్టర్.. ఫన్, మిస్టరీ, మ్యాడ్ నెస్ తో రోలర్‌కోస్టర్‌ను సూచిస్తుంది. జూన్ 6న ఫస్ట్ లుక్ ని విడుదల చేయనున్నట్లు పోస్టర్ లో ప్రకటించిన నిర్మాతలు.. సరికొత్త వినోదాత్మక చిత్రాన్ని అందించనున్నట్లు హామీ ఇచ్చారు.

ఈ చిత్రంతో విజయేంద్ర ఎస్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. కళ్యాణ్ మంతిన, భాను ప్రతాప, డా. విజయేందర్ రెడ్డి తీగల నిర్మిస్తున్న ఈ సినిమాకి సోమరాజు పెన్మెత్స సహ నిర్మాత. ఆర్.ఆర్. ధృవన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్‌గా సిద్ధార్థ్ ఎస్.జె, ఎడిటర్‌గా పీకే, ఆర్ట్ డైరెక్టర్‌గా గాంధీ నడికుడికర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా రాజీవ్ కుమార్ రామా, కాస్ట్యూమ్ డిజైనర్‌గా శిల్పా టంగుటూరు వ్యవహరిస్తున్నారు.
ఈ చిత్రం ఒక ప్రత్యేకమైన కథన శైలితో వినోదం యొక్క సరికొత్త రుచిని అందించడానికి సిద్ధమవుతోంది. ఆసక్తికరంగా రూపొందించిన ప్రీ-లుక్ పోస్టర్ ఇదే విషయాన్ని స్పష్టం చేస్తోంది. ఫస్ట్ లుక్ విడుదలైన తర్వాత ఈ చిత్రంపై అంచనాలు మరో స్థాయికి వెళ్ళడం ఖాయమని చెప్పవచ్చు.
జూన్ 6న ఫస్ట్ లుక్ విడుదల కానుంది. ప్రేక్షకుల ఎదురు చూపులకు తగిన ఫలితం అన్నట్టుగా నటీనటులను ఆవిష్కరిస్తూ ఉండే ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ అసలుసిసలైన మ్యాడ్ నెస్ ను అందించనుంది.



## ధనుష్, నాగార్జున, శేఖర్ కమ్ముల 'కుబేర' నుంచి సెకండ్ సింగిల్ అనగనగ కథ రిలీజ్

ధనుష్-నాగార్జున హైలీ యాంటిసిపేటెడ్ యాక్షన్-ప్యాక్డ్ డ్రామా 'కుబేర' టీం దూకుడుగా ప్రమోషన్స్ చేస్తోంది. తాజాగా రిలీజ్ చేసిన సెకండ్ సింగిల్ అనగనగ కథ సినిమా పవర్ ఫుల్ మోరల్ కోర్ కి పర్ఫెక్ట్ మ్యూజిక్ ప్రజెంటేషన్ ని అందిస్తోంది. శేఖర్ కమ్ముల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంపై అంచనాలని పెంచుతూ కొత్త సాంగ్ సినిమా సారాంశాన్ని తెలియజేస్తోంది. ఇది దురాశ, అవినీతి మధ్యలో చిక్కుకున్న దుర్బలమైన మానవత్వం ఇతివృత్తాలతో డీప్ గా కనెక్ట్ అయ్యే సాంగ్.

చార్ట్‌బస్టర్ మాస్ నంబర్‌లకు పేరుగాంచిన రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ ఈ అనగనగ కథ ని మనసుని కదిలించే ట్రాక్ గా కంపోజ్ చేశారు. గేయ రచయిత చంద్రబోస్ ఆర్థిక అసమతుల్యత, డబ్బు అవినీతి ప్రభావం వంటి సమస్యలను పరిష్కరించడానికి లోతైన పదాలతో అందించిన సాహిత్యం అద్భుతంగా వుంది. ఈ పాట నైతిక దిక్సూచిగా, ప్రేక్షకులకు ఎమోషనల్ గా కనెక్ట్ అవుతోంది. హైదే కార్తీ, కరీముల్లా వోకల్స్ ట్రాక్ కు మరింత ఎనర్జీ నింపాయి. ధనుష్, నాగార్జున డిఫరెంట్ అవతార్స్ లో కనిపించడం ఆకట్టుకుంది. వారి ఎక్స్ ప్రెషన్స్ డిఫరెంట్ ఐడియాలజీని ప్రజెంట్ చేస్తున్నాయి. సంపద, హోదాపై వ్యామోహంతో ఉన్న సమాజం ఒత్తిళ్ల ద్వారా రూపొందించబడిన కాంప్లెక్స్ క్యారెక్టర్స్ ని సూచించే స్నిప్పెట్‌లలో వారి పెర్ఫార్మెన్స్ ఎమోషనల్ గా వుంది.రష్మిక మందన్న హీరోయిన్ గా నటిస్తుండగా, జిమ్ సర్భ్ కీలక పాత్రలో కనిపించనున్నారు. శ్రీ వెంకటేశ్వర సినిమాస్ LLP,అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్ పై సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్ మోహన్ రావు నిర్మించిన ఈ చిత్రం జూన్ 20న థియేటర్లలోకి వస్తోంది.



## అడివి శేష్ పాన్-ఇండియన్ థ్రిల్లర్ 'డకాయిట్' ఫైర్ థీమ్ రిలీజ్

అడివి శేష్ హైలీ యాంటిసిపేటెడ్ పాన్-ఇండియన్ థ్రిల్లర్ 'డకాయిట్. ఇటీవలే విడుదలైన ఫైర్ గ్లింప్స్ ఇంటెన్స్ యాక్షన్, స్టైలిష్ విజువల్స్ తో అదిరిపోయింది. నేషనల్ వైడ్ గా సెన్సేషన్ క్రియేట్ చేసింది. విజువల్ గా ఫైర్ గ్లింప్స్ కొత్త బెంచ్‌మార్క్‌ను సెట్ చేసింది.
తాజాగా ఫైర్ థీమ్ రిలీజ్ చేశారు మేకర్స్. భీమ్స్ సిసిరోలియో ఫైర్ థీమ్ ని పవర్ ఫుల్ గా కంపోజ్ చేశారు. ఇది ఆడియన్స్ కి ఒక మ్యూజికల్ ఫీస్ట్ ఎక్స్ పీరియన్స్ ఇస్తోంది. అన్ని మ్యూజిక్ చార్ట్స్ లో టాప్ ట్రెండింగ్ లో వుంది.
ఈ చిత్రంలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్. షానియల్ డియో దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని సుప్రియా యార్లగడ్డ నిర్మాతగా, అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సునీల్ నారంగ్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రం ఈ క్రిస్మస్, డిసెంబర్ 25న గ్రాండ్ థియేట్రికల్ విడుదల కానుంది. ఈ హాలిడే బాక్సాఫీస్ ను షేక్ చేస్తాందని చెప్పడం ఎలాంటి సందేహం లేదు. శేష్‌కు ఇది తొలి హాలిడే రిలీజ్ కావడం విశేషం.

## నాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్న అల్లు అర్జున్

అల్లు అర్జున్ కెరీర్ ను మలుపుతిప్పిన చిత్రాలలో 'వేదం' ఒక్కటి. క్రిష్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం 2010 జూన్ 4న ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని నమోదు చేసుకుంది. అల్లు అర్జున్ తో పాటుగా మంచు మనోజ్, అనుష్క, లేఖా వాషింగ్టన్ ప్రధాన పాత్రలు పోషించగా ప్రతి ఒక్కరి నటనకు మంచి మార్కులు పడ్డాయి. ముఖ్యంగా అప్పటికే స్టార్ హీరోయిన్ గా కొనసాగుతున్న అనుష్క ఈ మూవీ వేశ్య పాత్రలో



కనిపించడం కోసం పెద్ద రిస్క్ చేసింది. తమిళంలోను రీమేక్ చేశారు. అయితే తాజాగా ఈ సినిమా వచ్చి నేటికి 15 ఏండ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా సినిమాను గుర్తు చేసుకుంటూ అల్లు అర్జున్ ఎమోషనల్ పోస్ట్ పెట్టాడు. వేదం' మూవీ నా కెరీర్‌లో ఒక విభిన్నమైన చిత్రం. ఈ సినిమాను ఎంతో నిజాయితీగా తీసినందుకు దర్శకుడు క్రిష్ జాగర్లమూడికి నా కృతజ్ఞతలు. అలాగే నాతో పాటు- నటించిన అనుష్క శెట్టి, మంచు మనోజ్, మనోజ్ బాజ్‌పాయ్‌తో పాటు- ఇతర నటీనటులతో కలిసి పని చేయడం ఎంతో ప్రత్యేకం. ఈ సినిమాను నిర్మించిన శోబు యార్లగడ్డ, ప్రసాద్ దేవినేనికి, సంగీతం అందించిన ఎం.ఎం. కీరవాణికి, ఇంకా చిత్రబృందం మొత్తానికి నా హృదయపూర్వక ధన్యవాదాలు . చివరగా, ఈ సినిమాను ఆదరించి, ఎప్పటికీ నిలిచిపోయే చిత్రంగా మార్చిన అభిమానులందరికీ కృతజ్ఞతలు' అని తెలిపారు అల్లు అర్జున్. అలాగే ఈ మూవీ టైం ఫోటోలు కూడా పంచుకున్నాడు.

## జూన్ 6న విష్ణు మంచు ఆల్ టైం బ్లాక్ బస్టర్ 'ఢీ' రీ రిలీజ్

డైనమిక్ స్టార్ విష్ణు మంచు హీరోగా, జెనీలియా హీరోయిన్‌గా శ్రీనువైట్ల తెరకెక్కించిన చిత్రం 'ఢీ'. 2007లో విడుదలైన ఈ మూవీ బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది. ఈ సినిమాలో శ్రీహరి పాత్ర, బ్రహ్మానందం కామెడీ, సునీల్ ట్రాక్ ఆడియెన్స్‌ను ఎంతగా మెప్పించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ చిత్రంలో విష్ణు కామెడీ టైమింగ్‌కు కాసుల వర్షం కురిసింది. విష్ణు మంచు కెరీర్‌లోనే బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచిన 'ఢీ' మూవీని జూన్ 6వ తేదీన రీ రిలీజ్ చేస్తున్నారు.ప్రస్తుతం టాలీవుడ్‌లో రీ రిలీజ్‌ల ట్రెండ్ నడుస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో విష్ణు నుంచి వచ్చిన ఈ కామెడీ బ్లాక్ బస్టర్ సినిమాను మళ్లీ ఆడియెన్స్ ముందుకు తీసుకురావాలని మేకర్లు ఫిక్స్ అయ్యారు. ఈ క్రమంలోనే ఈ వారంలో థియేటర్లోకి ఢీ మూవీని మళ్లీ అందించబోతోన్నారు. అసలే ఇప్పుడు విష్ణు తన డ్రీమ్ ప్రాజెక్ట్ అయిన 'కన్నప్ప' ప్రమోషన్స్‌లో ఉన్నారు. విష్ణు ఈ కన్నప్ప చిత్రంతో సందడి చేసే కంటే ముందే మళ్లీ 'ఢీ'తో మరోసారి అందరినీ మెప్పించనున్నారు. 'కన్నప్ప' చిత్రాన్ని జూన్ 27న భారీ ఎత్తున రిలీజ్ చేయబోతోన్న సంగతి తెలిసిందే.



## గుడ్ వైఫ్ వెబ్ సీరిసితో వస్తోన్న ప్రియమణి

ఒక్కప్పుడు టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా చక్రం తిప్పిన ప్రియమణి.. ప్రజెంట్ రీ ఎంట్రీ ఇచ్చి సిల్వర్ స్క్రీన్, స్మాల్ స్క్రీన్, డిజిటల్ స్క్రీన్ అని తేడాలు చూడడం లేదు. తనకు నచ్చిన కథలు ఎక్కడ లభిస్తే అక్కడ యాక్ట్ చేస్తుపోతుంది. రీసెంట్ గా 'ది ఫ్యామిలీ మ్యాన్' సీజన్ ఆమెకు మంచి గుర్తింపు తెచ్చి పెట్టగా.. తాజాగా 'గుడ్ వైఫ్' అనే వెబ్ సిరిస్ తో రాబోతుంది ప్రియమణి. అమెరికన్ వెబ్ సిరీస్ 'ది గుడ్ వైఫ్' ఆధారంగా ఈ వెబ్ సిరీస్ రూపొందినట్లు- సమాచారం. సెక్స్ కుంభకోణంలో చిక్కుకున్న తన భర్తను రక్షించేందుకు ఓ మాజీ లాయర్ చేసిన పోరాటం నేపథ్యంలో అదిరిపోయే థ్రిల్లింగ్, ఎమోషనల్ డ్రామాగా ఉండనుంది. త్వరలో ఈ సిరీస్ స్ట్రీమింగ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. తాజాగా ఈ సిరీస్ కు సంబంధించిన పోస్టర్ విడుదల చేశారు. కాగా ఈ మూవీలో ప్రియమణి లుక్ చాలా డిఫరెంట్ గా ఉంది. సాధారణంగా పాన్ ఇండియా రిలీజ్ అంటే హిందీతో పాటు- దక్షిణాది భాషలైన తెలుగు, తమిళ, కన్నడ, మలయాళంలో ఇలా విడుదల చేస్తూ వస్తున్నారు. కానీ ఇప్పుడు ఈ సిరీస్ రిలీజ్ అంతకు మించి అని చెప్పాలి. హిందీ, తెలుగు, కన్నడ, తమిళ, మలయాళ భాషలతో పాటు- మరాఠీ, బెంగాలీలో కూడా సిరీస్ స్ట్రీమింగ్ చేయనున్నట్లు- జియో హాట్ స్టార్ ఓటీటీ పేర్కొంది.



## సిద్ధూ జొన్నలగడ్డ పెద్ద మనసు.. పారితోషికంలో సగం రిటర్న్

సిద్ధు జొన్నలగడ్డ పెద్ద మనసు చాటుకున్నాడు. ఇచ్చిన పారితోషికంలో సగం తిరిగి ఇచ్చేసి నిర్మాతను ఆదుకున్నాడు. 'బొమ్మరిల్లు' భాస్కర్ దర్శకత్వంలో, సిద్ధు జొన్నలగడ్డ హీరోగా వచ్చిన చిత్రం 'జాక్'. 'డీజే టిల్లు', 'టిల్లు స్క్వేర్' వంటి వరుస హిట్స్ తర్వాత సిద్ధూ నటించిన ఈ మూవీ, ప్రేక్షకుల అంచనాలను తలకిందులు చేస్తూ అనూహ్యంగా ఊహించని విధ్ధంగా ఫ్లాప్ అయ్యింది. నైజాం తో పాటు- కొన్ని ఏరియాల్లో డిస్ట్రిబ్యూటర్లు చాలా లాస్ అయ్యారు. ఈ నేపథ్యంలో నిర్మాతను ఆదుకోవడానికి హీరో ముందుకు వచ్చారు. జాక్' సినిమాకు గాను సిద్ధు జొన్నలగడ్డ ఎనిమిది కోట్ల రూపాయల పారితోషికం అందుకోగా, తాజా సమాచారం ప్రకారం తన పారితోషికం నుంచి సగం, అంటే 4 కోట్ల రూపాయలు నిర్మాతకు తిరిగి ఇచ్చి, తన పెద్ద మనసును చాటు-కున్నాడు. ఈ చర్య సినీ పరిశ్రమలో అరుదైన, ఆదర్శనీయమైన ఉదాహరణగా నిలిచింది. సిద్ధు ఈ విధమైన బాధ్యతాయుతమైన, నీతిగల నిర్ణయంపై.. నెటిజన్లు, సినీ ప్రముఖులు, అభిమానులు అందరూ ఆశ్చర్యపోయి, అతని మంచితనాన్ని ఆకాశాని కెత్తేస్తున్నారు. సోషల్ మీడియాలో సిద్ధు గురించి ప్రశంసలు కురుస్తున్నాయి. 'సిద్ధు లాంటి నటు-లు నిర్మాతలకు అండగా నిలిస్తే, సినీ పరిశ్రమ మరింత విజయవంతమవుతుంది' అని అభిమానులు, విశ్లేషకులు కామెంట్స్ చేస్తున్నారు. ఈ చర్య సిద్ధు జొన్నలగడ్డను కేవలం ఒక నటు-డిగా కాక, ఒక బాధ్యతాయుతమైన వ్యక్తిగా, సినీ పరిశ్రమకు ఆదర్శంగా నిలిపింది.





Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756